1-3Pg1fB.qxd:1-3Pg1fB.qxd 01/01/01 7:25 AM Page 1

'జగనన్న విద్యా దీవెన'
పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..
క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ..
అక్టోబర్ - డిసెంబర్, 2023 త్రైమాసికానికి 9,44,666 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.708.68 కోట్లను నేడే కృష్ణా జిల్లా, పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

'జగనన్న విద్యా దీవెన'
పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..
ఈ 57 నెలల కాలంలో కేవలం విద్యా రంగ సంస్కరణలపై ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం అక్షరాలా రూ.72,919కోట్లు..
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 30 పేజీలు: 12 వెల: 6.50




# జగనన్న విద్యా దీవెన

## పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..

క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ..

అక్టోబర్ - డిసెంబర్, 2023 త్రైమాసికానికి 9,44,666 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.708.68 కోట్లను నేడే కృష్ణా జిల్లా, పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



జగనన్న విద్యా దీవెన క్రింద నేడు అందిస్తున్న రూ.708.68 కోట్లతో కలిపి ఇప్పటి వరకు విద్యా దీవెన, వసతి దీవెనల క్రింద మన ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం మొత్తంగా రూ.18,002 కోట్లు..

## 'జగనన్న విద్యా దీవెన'

పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో.. ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంత మంది పిల్లలకు ఇస్తూ, తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్లో నేరుగా జమ ..

రాష్ట్రంలో ఐటీఐ, పాలిటెక్నిక్ , డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థుల్లో 93 శాతం మంది విద్యార్థులు "జగనన్న విద్యా దీవెన" ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకుంటూ చదువుకుంటున్నారు. దీన్ని బట్టి ప్రభుత్వం చదువులను ఏ స్థాయిలో ప్రోత్సహిస్తుందో ఇట్టే గమనించవచ్చు..

## 'జగనన్న వసతి దీవెన'

ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ప్రతి విద్యా సంవత్సరం (జులై-జూన్) మొదట్లో మరియు చివర్లో ప్రతి ఏప్రిల్‌లోనూ ఒక ఇన్‌స్టాల్‌మెంట్ ఇస్తూ రెండు వాయిదాల్లో ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ. 20 వేల చొప్పున రెండు విడతల్లో ప్రతి ఏప్రిల్ లో ఆర్థిక సాయం.. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంత మందికీ.. తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ..




## ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే ఈ 57 నెలల్లో చేసిన, చేస్తున్న వ్యయం

| పథకం పేరు | | లబ్ధిదారుల సంఖ్య | అందించిన మొత్తం రూ. కోట్లలో |
|---|---|---|---|
| జగనన్న అమ్మ ఒడి | | 44,48,865 | 26,067 |
| జగనన్న విద్యా కానుక | | 47,40,421 | 3,366 |
| జగనన్న గోరు ముద్ద | | 43,26,782 | 4,417 |
| పాఠశాలల్లో "నాడు-నేడు" | మొదటి దశ | 15,715 (స్కూల్స్) | 3,669 |
| | రెండో దశ | 22,344 (స్కూల్స్) | 8,000 |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | | 35,70,675 | 6,688 |
| స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్) | | 10,01,860 | 32 |
| 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా బైజూస్ కంటెంట్ తో ట్యాబ్‌లు.. | | 9,52,904 | 1,306 |
| 6వ తరగతి ఆపైన ప్రతి తరగతి గదిలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్.. (తరగతి గదులు) ఇతర పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు.. (స్కూళ్ళు) | | 62,000 } 45,000 } | 838 |
| జగనన్న విద్యా దీవెన | | 29,65,930 | 12,610 |
| జగనన్న వసతి దీవెన | | 25,17,245 | 5,392 |
| జగనన్న విదేశీ విద్యా దీవెన | | 408 | 107 |
| వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా | | 56,194 | 427 |
| మొత్తం | | | రూ. 72,919 కోట్లు |




## తల్లులకు, విద్యార్థులకు మనవి..

మీ ఖాతాల్లో జమ అయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును వారం, పది రోజుల్లో కళాశాలలకు చెల్లించాలని విజ్ఞప్తి.. ప్రభుత్వం విడుదల చేసిన ఫీజు మీకు అందిన తర్వాత కూడా మీరు కళాశాలకు చెల్లించకపోతే, తదుపరి విడత నేరుగా కాలేజీలకే జమ చేయవలసి వస్తుంది..

ఈ 57 నెలల కాలంలో కేవలం విద్యా రంగ సంస్కరణలపై ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం అక్షరాలా రూ.72,919 కోట్లు..

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి "జగనన్న విద్యా దీవెన" కార్యక్రమంలో భాగంగా 01 మార్చి, 2024 ఉదయం 10 గంటలకు కృష్ణా జిల్లా పామర్రులో బటన్ నొక్కి ఫీజు రీయింబర్స్‌మెంట్ ను తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

1-3pg2 gnt fff:1-3pg2exHMNWJQEPR.qxd 01/01/01 8:27 AM Page 1





మహారాష్ట్ర యావత్‌మల్‌లో గురువారం ప్రధాని మోదీ వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తున్న దృశ్యం

# సౌర విద్యుత్

>> ద్వారా ఇంధన వ్యయం తగ్గించడంతోపాటు ప్రజలపై విద్యుత్ భారం తగ్గుతుందని కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ సీనియర్ ప్రోగ్రామ్ లీడ్ నీరజ్ కుల్దీప్ చెప్పారు. అలాగే రైతుల ఎరువుల రాయితీకి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024 ఖరీఫ్ సీజన్‌లో ఎరువు రాయితీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయిదు రకాల ఎరువులపై రూ.24,420 కోట్ల రాయితీకి ఆమోదం తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఎరువు రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీ తర్వాత కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాతో మాట్లాడారు. 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో ఆయా కుటుంబాలకు సహాయంగా ఉంటుందని తెలిపారు.



అమృతసర్‌లో గురువారం హర్యానా సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్‌కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న రైతుసంఘ నాయకులు

# వారం - వర్జ్యం

తేది: 01-03-2024,శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
షష్ఠి పూర్తి , స్వాతి మ 12:48
వ.సా 06:50 -8:34,
దు:ఉ 08:56 - 09:43,2) మ 12:52-1:39
శుభసమయం ఉ.6:00-07:00,
రాహుకాలం - ఉ . 10:30-12:00 వరకు

# బాలల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

>> లైబ్రేషన్‌ను అమలు చేస్తున్నామన్నారు.8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు అందిస్తున్నామన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామన్నారు.టోఫెల్ పరీక్షలు ప్రాథమిక విద్యాస్థాయి నుంచి తీసుకుని వచ్చామన్నారు.ఐబితో ఒప్పందం,ఎడెక్స్‌తో ఒప్పందం జరిపిన మన ప్రభుత్వ విజయాలన్నారు. మన పాఠశాలల నిర్వహణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఇవి సత్ఫలితాలు సాధించే దిశలో ఉపాధ్యాయులను సేవలను ఉపయోగించుకోవాలన్నారు. మనప్రభుత్వ పాఠశాలల్లో గమనిస్తే ఉపాధ్యాయుల్లో ఉన్నత విద్యావంతులున్నారన్నారు.వారి సేవలనుసరిగ్గా వినియోగించుకుంటే నాణ్యమై విద్యను సాధించగలమన్నారు. నూతన విద్యావిధానానికి అనుగుణంగా పాఠశాలల మ్యాపింగ్ పూర్తి కావాలన్నారు.ఎస్‌ఇఆర్‌టీ నిబంధనల అనుసరించి ప్రధానోపాధ్యాయులు తరచు సమావేశాలు నిర్వహించుకోవాలని నెలకు ఒక్కటి మాత్రమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విద్యార్థుల సంఖ్యను అనుసరించి ఉపాధ్యాయ నిష్పత్తిఉండాలన్నారు. పాఠ్యాంశాల వారిగా ఉపాధ్యాయుల బోధన ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూతన విద్యా విధానం అమలులోకి రావాలన్నారు. నాడు,నేడు కార్యక్రమం ద్వారా ఖర్చుపెట్టిన తరువాత నిర్వహణ బాగుండాలన్నారు.అలా లేకుంటే మళ్లీ పరిస్థితి మొదటికి వస్తోందన్నారు.పాఠశాలల నిర్వాహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీలు శ్రద్ధ చూపించాలన్నారు. పాఠశాలల నిర్వాహణ కీలక బాధ్యత కావాలన్నారు. పాఠశాలల్లో ఎటువంటి మరమ్మత్తులు వచ్చినా, ఏవైనా సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించుకోవడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు.దీనిపై ఎస్‌ఎంసీలను తయారు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య,ప్రాథమిక విద్యాస్థాయి నుండే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్యప్రణాళికను రూపొందించి విద్యను అందించేందుకు కార్యచరణ చేపట్టిందన్నారు.వైఎస్‌ఆర్ ప్రిప్రైమరి(పూర్వప్రాథమిక), ప్రైమరీ (ప్రాథమిక) స్కూల్స్‌ద్వారా చిన్నతనంనుండే విద్యార్థుల్లో తెలుగుతో పాటు ఆంగ్లపరిజ్ఞానం వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సిఎం జగన్ అన్నారు.

# అక్రమకేసులు పెడుతున్న సిఎం జగన్ : 'ప్రత్తిపాటి'

**చిలకలూరిపేట,ఫిబ్రవరి29,ప్రభాతవార్త:** ఓటమి భయం నిలువెల్లా కమ్మేసిన ముఖ్యమంత్రి జగన్ రోజు రోజుకు మరింత దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. గురువారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ క్షేత్రంలో నేరుగా ఎదుర్కోలేక తనకు అలవాటైన తప్పుడు కేసులతో ప్రత్యర్థులపై వేధింపులకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసు పెట్టిన కంపెనీలో డైరెక్టర్‌గా కానీ కనీసం షేర్ హోల్డర్‌గా లేని తన కుమారుడు శరత్‌పై కక్షతో జిఎస్‌టి ఎగవేతల ఉల్లంఘన కేసులు పెట్టడమే అందుకు తార్కాణమని ప్రత్తిపాటి నిప్పులు చెరిగారు. కంపెనీలో లేని, కంపెనీలతో సంబంధంలేనివ్యక్తికి, జిఎస్టీ ఎగవేతలకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. గతంలోనూ ఇలాగే బురదచల్లాలని చూశారని, ఇప్పుడు మరోసారి అదే వ్యూహం పన్నినట్లు కనిపిస్తుందని ప్రత్తిపాటి మండిపడ్డారు. తమకు సంబంధంలేని కంపెనీ పేరుతో దుష్ప్రచారానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపిఎస్‌డిఆర్‌ఐ ద్వారా తప్పుడు కేసులు బనాయించారని, వాటికి భయపడేదిలేదని ప్రత్తిపాటి తెలిపారు. ఈరోజున స్టేట్‌మెంట్‌కోసమని తన కుమారుడిని పిలిపించి అదుపులోకి తీసుకున్నారని, వెంటనే అధికార పక్షం అనుకూలమీడియా ద్వారా తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. తన కుటుంబానికి ఉన్న విశ్వసనీయతను దెబ్బతీయటానికి ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారన్నారు. అయితే అక్రమ కేసులకు భయపడేదిలేదని, చట్టపరంగానే ధీటుగా ఎదుర్కొంటామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా తమకు బురద అంటించలేరని, అధికార పక్షం, వారికి తొత్తులుగా మారిన అధికారగణం మరోసారి న్యాయస్థానాలలో నవ్వులపాలుకాక తప్పదని ప్రత్తిపాటి తెలిపారు. మాకు బురద అంటించాలని చూస్తూ అది మీకే అంటుకుంటుంది జాగ్రత్త అని ప్రత్తిపాటి హెచ్చరించారు. నిజానికి చిలకలూరిపేటలో వైఎస్సార్సీపీ మంత్రి రజని వైఫల్యాల్తే వారి ఓటమికి దారులు ఏర్పడ్డాయని అన్నారు. అదే సమయంలో నిరంతరం ప్రజలమధ్య ఉంటూ పార్టీని బలోపేతం చేసుకొని ఎన్నికలకు ముందే గెలుపు ఖాయమే బలమైన స్థాయికి చేరుకున్నామని, ఆ ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఈ కేసుల రాజకీయానికి ముఖ్యమంత్రి తెగబడ్డారని అన్నారు. చిలకలూరిపేటలో తనకు పోటీగా నిలపటానికి కూడా అభ్యర్థులు దొరకక వెతుక్కుంటున్న వైఎస్సార్సీపీ నుంచి ఇంతకంటే ఏమి ఆశించలేమని చురకలు వేశారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎంతో మందిని,అనేక సవాళ్లను ఎదుర్కొన్నానని తెలిపారు. జగన్‌లాంటి సిఎంను, ఇలాంటి దివాళాకోరుతనాన్ని మాత్రం ఎప్పుడూ చూడలేదని ప్రత్తిపాటి తెలిపారు. ఇలాంటి కుట్రపూరిత, కక్షపూరిత రాజకీయాలు, దాడులు, అరెస్టులను మాత్రం ఎక్కడా చూడలేదన్నారు. తమ కుమారుడు శరత్‌కు కనీసం ముందస్తు నోటీసులు కూడా ఇవ్వకుండా అదుపులోకి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ తరుపున చిలకలూరిపేట నియోజకవర్గం సీటును పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ఖరారుచేసిన కొద్ది గంటల సమయంలోనే ఎపిఎస్‌డిఆర్‌ఐ ఈ కేసు నమోదు చేసిందని తెలిపారు.

# వార్తాఫలం

**మేషం**:గృహ సమస్యల నుండి బయటపడతారు. స్నేహ ఒప్పందాలు బలపడతాయి

**వృషభ**:అకారణముగా ఒక మిత్రుడితో విరోధం రాకుండా జాగ్రత్త వహించండి

**మిథునం**: ఆర్థిక సంబంధ వ్యవహారాలలో లోటుపాట్లు తప్పక పోవచ్చు.శుభవార్త వింటారు.

**కర్కాటకం** : విపరీతమైన పని ఒత్తిడి మీ ఆరోగ్యాన్ని చెడగొట్టవచ్చు.వాస్తు లాభం.

**సింహం**: : ధైర్యంతో తీసుకున్న ఒక నిర్ణయం సరికొత్త మలుపుకు దారి తీస్తుంది. వస్త్ర లాభం.

**కన్య**: మీ పరిజ్ఞానానికి ప్రశంసలు లభిస్తాయి.కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**తుల** :వాహన, ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం తగదు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి .

**వృశ్చికం**: నూతన వ్యాపారాలు కలిసి వస్తాయి.సంబంధాలు కుదురుతాయి. వస్త్ర లాభం.

**ధనుస్సు**: .శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. వాహనాలు కొనుగోలు. వస్త్ర లాభం.

**మకరం** :నూతన వస్తువులు,ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఉద్యోగంలో బదిలీ.

**కుంభం**:శుభకార్యాలు ఘనంగా చేస్తారు. పాత వ్యాపారాలు బాగుంటాయి.

**మీనం** :ముఖ్య వ్యవహారాలలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఉద్యోగంలో బదిలీ.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జగన్ ఫోకస్

>> పీటి అమలుపై సాధ్యాసాధ్యాలను ఆయన ఆర్థిక నిపుణులను అడిగి తెలుసుకుంటున్నారు. ఇప్పటికే నెలకు రూ.70వేల కోట్లు సంక్షేమ పథకాల అమలు చేస్తున్న క్రమంలో ఇతర సంక్షేమ పథకాలు అమలుతో వచ్చే ఆర్థిక భారం గురించి ఆలోచనచేస్తున్నారు. మాట ఇస్తే అమలు చేయాలనే తన లక్ష్యానికి అనుగుణంగా మేనిఫెస్టో రూపకల్పనలో సిఎం జగన్ ఉన్నట్లు సమాచారం. మ్యానిపెస్టోపై ఆయన ప్రస్తుత కసరత్తు చేస్తు న్నారు. ఈ క్రమంలో వైకాంగ్రెస్ పార్టీ తాజాగా అభ్యర్థుల ఎనిమిదవ జాబితాను గత రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత విడుదల చేసారు. పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసిన ప్రకటనను అనుసరించి ముగ్గురు అసెంబ్లీ స్థానాలకు,రెండు పార్లమెంటు నియోజకవర్గాల అభ్యర్థులను ఈ జాబితాలో ప్రకటించారు. దీంతో రెండు,మూడు దఫాల్లో వెల్లడించిన అభ్యర్థులజాబితా ఖరారైనట్లు వైకాంగ్రెస్ పార్టీఅధిష్ఠానం స్పష్టం చేసింది.తాజా జాబితాను అనుసరించి గుంటూరు లోక్‌సభ నియోజకవర్గానికి కిలారు రోశయ్యను, ఒంగోలు లోక్‌సభ స్థానానికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, పొన్నూరు అసెంబ్లీకి అంబటి మురళి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి బుర్రా మధుసూధన్ యాదవ్‌ను, జీడి నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గానికి కల్లత్తూర్ కృపాలక్ష్మిలను అభ్యర్ధులుగా ప్రకటించారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎండీ ఇంతియాజ్‌ను పోటీలోకి దింపనున్నట్లు పార్టీ వెల్లడించినా, అధికారికంగా ప్రకటన వెల్లడి కాలేదు.

# జగన్ ప్రభుత్వంలో నాలుగేళ్లలో రాష్ట్రానికి లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు

## కేంద్ర వాణిజ్య శాఖ గణాంకాల్లో బట్టబయలైన బాబు గ్రాఫిక్స్ గారడీ1: ఎంపీ విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2019 నుంచి 2023 వరకు 1 లక్ష 3వేల కోట్ల వాస్తవ పెట్టుబడులు వచ్చినట్లు రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు. గత చంద్రబాబు హయాంలో 2014 నుంచి 2018 వరకు రాష్ట్రానికి కేవలం రూ.32800 కోట్లు మాత్రమే వచ్చాయని అన్నారు. అయితే చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టేందుకు పెట్టుబడుల విషయంలో గ్రాఫిక్స్ మాయాజాలం చేశారని అన్నారు. కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించిన గణాంకాలతో చంద్రబాబు బురిడీ మాటలు బట్టబయలయ్యాయని అన్నారు. రెండేళ్ల కరోనా కష్టకాలాన్ని సైతం అధిగమించి జగన్ సర్కార్ భారీ పెట్టుబడులు ఆకర్షించిందని అన్నారు. జగన్ ప్రభుత్వం 2022లో రూ.45217 కోట్లు పెట్టుబడులు తెచ్చి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు.

**ఆరోగ్య బీమాపై జిఎస్టీ తగ్గించాలి**

144 కోట్లకు పైగా ఉన్న భారతదేశ జనాభాలో కేవలం 40 శాతం మంది మాత్రమే ఆరోగ్య బీమా కలిగి ఉన్నారని, ఆరోగ్య బీమాపై విధించిన జీఎస్టీ 5 శాతానికి తగ్గిస్తే,. బీమా పొందే వారి సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. అయితే ఆరోగ్య బీమాపై 18శాతం జీఎస్టీ విధించడం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు.

**ఈ దశాబ్దం చివరికి పేదరికం లేని భారత్ లక్ష్యం కావాలి...**

దేశంలో పేదరికం గణనీయంగా తగ్గుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని విజయసాయి అన్నారు. ఈ దశాబ్దం చివరికల్లా పేదరికం లేని భారత్ లక్ష్యం కావాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కట్టుగా పనిచేయాలని అన్నారు. ముఖ్యంగా దేశంలో ప్రతి కుటుంబం సొంత ఇల్లు కలిగి ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఈ దిశగా సత్ఫలితాలు సాధిస్తున్నాయని విజయసాయిరెడ్డి అన్నారు.

# నేడు బిజెపి లోక్‌సభ తొలి జాబితా

**న్యూఢిల్లీ:** వచ్చే లోక్‌సభకు పోటీ చేసే వంద మంది అభ్యర్థుల జాబితాను భారతీయ జనతా పార్టీ గురువారం విడుదల చేయనుంది. సాయంత్రం 6గం.లు సిఇసి సమావేశం జరగనుంది.ఈ సమావేశం తర్వాత అభ్యర్థుల జాబితాను అందజేయనుంది. ఫస్ట్‌లిస్టులో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సహా కీలక నేతల పేర్లు ఉండనున్నాయి. రాజ్యసభలో ఎంఎలుగాన్న కేంద్ర మంత్రులు ఈ సారి లోక్‌సభ నుంచి బరిలోకి దిగుతారని తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తారని విశ్వసనీయ సమాచారం సిట్టింగ్ నాలుగు స్థానాలతోపాటు మరో ఐదుచోట్ల అభ్యర్థులను ప్రకటిస్తారు. ఇప్పటికే లోకసభనుంచి సీనియర్ నేతలను జితేందర్‌రెడ్డి, డీకే అరుణపేర్లు వినిపిస్తున్నాయి. మల్కాజ్‌గిరి,ఖమ్మంస్థానాల్లో సామాజిక వర్గానికి చెందిన వారికి ప్రాధాన్యం ఇస్తారని తెలుస్తోంది. సామాజిక సమీకరాలు, గెలుపు అవకాశాల ఆధారంగా టికెట్ల కొత్తగా కేటాయింపు ఉండనుంది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:29/02/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 285868
2nd Prize Rs.7000/- 03786
3rd Prize Rs.3500/-
18984 23565 24850 28527 31793
38103 51214 53920 81858 86680
4th Prize Rs.200/-
1199 2702 4249 4856 5610 5734 6613
8686 9180 9313
5th Prize Rs.100/-
1177 2742 3678 4013 4149 4474 6570
7393 9079 9364
6th Prize Rs.50/-
0067 1801 3470 5039 7191 7848 9265
0070 1908 3475 5213 7209 7871 9273
0102 1976 3581 5302 7223 8156 9420
0107 2143 3583 5368 7238 8283 9577
0141 2413 3645 5384 7409 8293 9679
0145 2439 3779 5615 7412 8409 9854
0163 2660 3958 5811 7463 8715 9894
0217 2673 4111 6061 7470 8828 9942
0428 2761 4163 6092 7485 8864 9992
0861 2767 4169 6138 7507 8927 9997
1260 2813 4228 6139 7654 9005
1363 2912 4230 6214 7668 9007
1375 3035 4355 6394 7761 9159
1385 3074 4534 6413 7766 9226
1731 3114 4574 7118 7820 9237

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 485725
2nd Prize Rs.7000/- 30381
3rd Prize Rs.3500/-
14430 17946 21999 31715 33590
36169 43379 81396 90021 96756
4th Prize Rs.200/-
1081 1157 2241 3137 3968 4816 5429
6616 8628 9749
5th Prize Rs.100/-
0640 0772 1237 2524 3122 5887 6668
6915 7787 9215
6th Prize Rs.50/-
0237 1181 2744 3900 5624 7076 8484
0328 1245 2831 3932 5629 7095 8508
0443 1355 2970 3956 5698 7185 8575
0563 1570 3063 3990 5778 7248 8799
0685 1643 3085 3997 5897 7276 8939
0710 1680 3094 4497 6124 7296 9016
0838 1789 3128 4597 6231 7398 9358
0874 1812 3254 4655 6564 7470 9869
0917 2375 3319 4898 6613 7490 9883
0924 2380 3487 4960 6729 7754 9999
0927 2483 3504 5052 6734 7974
0987 2519 3706 5079 6764 8020
0998 2645 3837 5197 6813 8231
1002 2653 3857 5322 6841 8286
1082 2741 3888 5509 6993 8308

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:29/02/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 172999
2nd Prize Rs.7000/- 75937
3rd Prize Rs.3500/-
01082 01384 27678 32713 44710
63693 71027 82655 83950 91739
4th Prize Rs.200/-
3607 4213 4618 5345 6289 6366 7703
8100 8584 8839
5th Prize Rs.100/-
0195 1476 3746 4554 5518 6144 8099
8712 8819 9453
6th Prize Rs.50/-
0117 1359 2912 4357 5617 7034 8802
0124 1467 2927 4362 5922 7103 8964
0193 1531 3193 4482 5955 7189 9126
0209 1594 3232 4525 6077 7259 9217
0523 1704 3562 4553 6123 7359 9292
0606 1729 3668 4709 6174 7501 9324
0663 1842 3720 4720 6217 7564 9597
0801 1879 3839 4738 6239 7603 9612
0860 1913 4008 4772 6247 7623 9676
1006 2000 4094 4874 6300 7667 9831
1063 2269 4096 4899 6411 7777
1064 2522 4233 5015 6436 7891
1160 2661 4239 5074 6592 7991
1195 2815 4278 5207 6810 8479
1236 2910 4330 5585 6993 8561

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 678607
2nd Prize Rs.7000/- 87112
3rd Prize Rs.3500/-
04597 12622 50496 58903 66035
66343 76973 78974 93676 96970
4th Prize Rs.200/-
0341 0769 2255 2636 3279 4550 5309
6437 7509 8477
5th Prize Rs.100/-
1099 2942 3070 3080 5708 6578 7494
7795 8202 9239
6th Prize Rs.50/-
0084 0977 2603 4140 5364 6576 9157
0153 1091 2613 4199 5409 7375 9292
0402 1334 2752 4336 5631 7425 9350
0411 1360 2800 4414 5639 7518 9365
0416 1425 3009 4416 5656 7744 9470
0485 1607 3069 4507 5730 7771 9688
0564 1725 3173 4538 5734 7827 9766
0622 1823 3222 4549 5858 7845 9812
0698 1989 3600 4660 5865 7982 9923
0848 2040 3722 4749 5984 8170 9978
0870 2201 3747 4830 6042 8233
0891 2205 3775 5118 6044 8692
0931 2225 3788 5137 6077 8823
0941 2519 3956 5143 6272 8840
0965 2574 3990 5329 6439 8898

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:29/02/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 361133
2nd Prize Rs.7000/- 01487
3rd Prize Rs.3500/-
01647 06118 09887 22414 32956
33075 57677 71726 90037 91833
4th Prize Rs.200/-
1184 1260 2363 2788 3052 5722 5885
6738 9413 9949
5th Prize Rs.100/-
0055 0623 1769 2934 5739 6059 7183
7684 8256 9989
6th Prize Rs.50/-
0356 1835 3909 5267 6834 8173 9039
0484 1837 3953 5504 6868 8174 9043
0745 2007 4007 5784 6903 8316 9122
0803 2284 4035 5807 6944 8344 9252
0878 2455 4101 5858 6965 8373 9286
0882 2813 4124 6230 7217 8461 9434
0887 2843 4186 6361 7293 8475 9558
1086 2881 4295 6430 7549 8490 9613
1101 2936 4489 6468 7624 8565 9958
1215 2937 4774 6507 7754 8637 9967
1234 3122 4877 6612 7845 8667
1495 3380 4985 6619 7846 8774
1538 3506 5076 6661 7869 8802
1715 3524 5243 6763 7893 8852
1789 3809 5257 6807 8134 8957

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 719296
2nd Prize Rs.7000/- 23929
3rd Prize Rs.3500/-
09286 21893 29744 36078 36236
43523 59154 64756 76315 84929
4th Prize Rs.200/-
0535 0778 1004 2146 3631 4648 5134
6526 7021 7291
5th Prize Rs.100/-
0451 2060 3143 4046 5303 5378 5569
6951 7407 7777
6th Prize Rs.50/-
0032 1585 3136 4790 6190 7581 8520
0040 1744 3169 4821 6379 7583 8533
0132 1781 3600 4915 6428 7778 8585
0187 1872 3630 4996 6435 7781 8714
0524 1906 3670 5089 6525 7911 8798
0540 2371 3866 5094 6557 7989 8867
0616 2480 4164 5101 6563 8029 8994
0661 2508 4211 5244 6742 8032 9013
0976 2572 4232 5740 6747 8093 9114
1030 2722 4253 5827 6921 8196 9935
1133 2782 4273 5865 6973 8297
1175 2870 4292 6016 7211 8332
1250 3048 4383 6024 7249 8423
1259 3063 4384 6031 7321 8473
1403 3090 4461 6103 7328 8504

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:29/02/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 541384
2nd Prize Rs.7000/- 45071
3rd Prize Rs.3500/-
08461 18182 32452 36991 38058
52923 63329 69454 96423 98476
4th Prize Rs.200/-
0979 1393 1450 4399 4463 6084 6448
8326 8731 9314
5th Prize Rs.100/-
0293 0942 1060 1245 3015 5350 7007
8290 8858 9306
6th Prize Rs.50/-
0016 0873 1989 3642 5316 6674 8321
0022 1061 2058 3747 5554 6790 8413
0025 1090 2286 3856 5741 6850 8487
0053 1105 2427 3896 5804 7403 8509
0075 1136 2428 3963 5927 7451 8927
0078 1165 2665 4325 5960 7541 9021
0150 1222 2829 4495 5974 7620 9170
0230 1258 2869 4511 6046 7660 9307
0524 1305 2950 4612 6086 7743 9712
0683 1451 3077 4815 6191 7746 9876
0691 1552 3241 4950 6194 7863
0694 1660 3315 5008 6237 7982
0735 1705 3375 5044 6293 8106
0811 1779 3377 5051 6557 8163
0848 1880 3439 5232 6560 8210

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 913642
2nd Prize Rs.7000/- 55812
3rd Prize Rs.3500/-
06962 20800 24507 25244 27636
33081 34819 47064 49378 93934
4th Prize Rs.200/-
0617 2547 4228 4298 4917 7270 8246
8547 8666 9704
5th Prize Rs.100/-
0388 0844 2950 3072 4399 5634 7090
7131 7972 8606
6th Prize Rs.50/-
0184 2109 3240 4783 6201 7986 9415
0513 2257 3241 4881 6392 8227 9501
0518 2338 3253 4965 6803 8267 9688
0698 2503 3308 5079 6987 8428 9735
0811 2528 3327 5189 7217 8503 9804
1053 2529 3465 5216 7337 8669 9824
1137 2563 3499 5264 7353 8819 9858
1210 2588 3638 5353 7399 8826 9945
1239 2648 3732 5440 7499 8955 9957
1358 2696 3848 5548 7586 8974 9996
1420 2841 3946 5762 7773 8992
1586 2867 4028 5905 7820 9017
1591 2925 4052 5920 7851 9095
1715 2957 4148 5939 7961 9147
1989 3216 4352 5963 7967 9205

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:29/02/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 835538
2nd Prize Rs.7000/- 46730
3rd Prize Rs.3500/-
02987 14912 22961 27093 78517
80052 86840 87063 88286 95468
4th Prize Rs.200/-
0702 2296 3089 4492 5481 5523 7599
8784 9320 9410
5th Prize Rs.100/-
0341 0690 2229 3605 4051 4743 4797
4955 9285 9930
6th Prize Rs.50/-
0085 1494 3100 4339 5934 7539 8430
0118 1541 3168 4470 5949 7625 8533
0168 1570 3177 4630 6049 7675 8847
0366 1651 3286 4763 6319 7730 9557
0461 1728 3380 4779 6458 7768 9578
0550 1878 3440 4933 6591 7809 9588
0787 1918 3459 5040 6641 7902 9638
0791 2408 3515 5190 6650 7948 9659
0898 2583 3554 5263 6848 8006 9788
0979 2675 3612 5371 6876 8020 9874
1099 2684 3701 5394 6900 8032
1149 2686 3939 5550 7112 8102
1255 2696 3958 5703 7140 8120
1294 2802 3995 5818 7360 8148
1414 3009 4230 5820 7378 8163

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 835595
2nd Prize Rs.7000/- 63959
3rd Prize Rs.3500/-
20039 37138 39284 63522 70529
72218 78716 79445 94447 94502
4th Prize Rs.200/-
1014 1789 2585 3020 3724 4067 4291
4563 4628 8892
5th Prize Rs.100/-
0490 1808 1995 2135 2654 4646 4665
7377 7607 8028
6th Prize Rs.50/-
0200 1996 2725 4493 6340 7834 9172
0272 2057 2767 4518 6445 7893 9292
0311 2153 3237 4627 6531 8033 9505
0330 2175 3593 4776 6603 8053 9556
0544 2222 3698 5015 6789 8454 9566
0625 2285 3706 5258 6928 8502 9571
0912 2365 3961 5290 6937 8595 9627
1109 2391 4018 5347 7119 8616 9686
1236 2440 4050 5523 7190 8825 9738
1240 2490 4056 5530 7211 8862 9869
1268 2516 4130 5552 7328 8888
1615 2542 4145 5953 7530 8930
1735 2570 4305 5957 7676 9018
1785 2605 4350 6033 7764 9032
1864 2706 4379 6242 7812 9091

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:29/02/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 468652
2nd Prize Rs.7000/- 81736
3rd Prize Rs.3500/-
13613 24332 24760 46441 57544
68234 79578 81336 92313 92834
4th Prize Rs.200/-
1612 2193 3142 3331 3990 4772 4933
6742 7321 9941
5th Prize Rs.100/-
0550 2522 4059 4682 5591 7234 7800
8090 8226 8924
6th Prize Rs.50/-
0096 1788 3520 5278 7060 7823 9246
0118 1829 3551 5622 7101 7892 9312
0191 1900 3563 5841 7114 7924 9334
0464 2132 3659 5847 7120 7944 9395
0495 2139 3828 5885 7127 8017 9419
0508 2345 3867 6180 7169 8137 9489
0519 2396 3870 6311 7171 8284 9574
0668 2449 3992 6467 7203 8461 9586
0802 2486 4087 6489 7225 8660 9845
0851 2729 4319 6609 7360 8746 9963
1076 2755 4400 6631 7391 8848
1153 2759 4664 6790 7396 8960
1446 2813 5009 6970 7498 8964
1729 2861 5136 7032 7759 9005
1775 3279 5181 7048 7786 9062

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 434193
2nd Prize Rs.7000/- 67217
3rd Prize Rs.3500/-
12732 23193 34872 45189 56835
67697 78198 78842 89873 91622
4th Prize Rs.200/-
0654 2173 2349 2365 6423 8273 8489
8962 9586 9776
5th Prize Rs.100/-
1536 2336 2506 2776 3324 6266 6489
8936 9230 9646
6th Prize Rs.50/-
0235 1894 2790 4200 5620 6985 8659
0300 1936 2875 4274 5644 7013 8934
0370 1938 2973 4301 5742 7033 9179
0723 1943 3098 4498 5806 7390 9245
0906 1981 3239 4649 5851 7396 9383
1044 2047 3414 4742 5859 7409 9502
1060 2071 3479 4752 5909 7537 9579
1066 2152 3537 4764 6252 7738 9753
1109 2171 3566 4852 6278 7829 9943
1146 2187 3666 4915 6325 8034 9996
1221 2203 3847 4951 6519 8148
1325 2259 3904 5150 6548 8177
1521 2328 3906 5249 6561 8274
1751 2553 4084 5436 6642 8422
1830 2646 4123 5494 6942 8605

# పులివెందులలో పెరుగుతున్న బలం

**కడప, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త బ్యూరో:** రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు.. అలాగే మిత్రులు కూడా ఉండరన్నది అక్షరసత్యం. ఇందుకు నిదర్శనం పులివెందులలో రాజకీయ ప్రత్యర్థులు ఒక్కటవడమే. రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువైన పులివెందుల నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా వైఎస్ కుటుంబంతో శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌కుమార్‌రెడ్డి కుటుంబాల మధ్య రాజకీయ రగడ జరుగుతూ ఉండేది. ఈ క్రమంలో అనూహ్యంగా సతీష్‌కుమార్‌రెడ్డి వైఎస్ కుటుంబంతో కలవనున్నారు. గత కొంతకాలంగా క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్న ఎస్.వి.సతీష్‌కుమార్‌రెడ్డి ఎట్టకేలకు వైఎస్సార్సీ గూటికి చేరుకున్నారు. గత టిడిపి హయాంలో శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్‌గా పనిచేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల తరువాత సతీష్‌కుమార్‌రెడ్డి టిడిపికి దూరంగా ఉంటూ వచ్చారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలలకే సతీష్ కుమార్‌రెడ్డి వైఎస్సార్సీలోకి చేరతారని జోరుగా ప్రచారం జరిగింది. కొన్ని అనివార్య కారణాల వల్ల అప్పట్లో సతీష్‌కుమార్‌రెడ్డి వెఎస్సార్సీలో చేరికకు తాత్కాలికంగా బ్రేక్‌పడింది. ఈక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆహ్వానం మేరకు సతీష్‌రెడ్డి అధికార పార్టీలో చేరనున్నారు. టిడిపిలోకి మళ్లీ రప్పించుకోవాలని కొంతమంది ఆ పార్టీ నేతలు చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం సమయంలో సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరేందుకు ఏర్పాట్లుసాగుతున్నాయి. దీంతో పులివెందులలో వైఎస్సార్సీకి మరింత బలం పెరగనుంది. సతీష్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇలా.. శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్ ఎస్.వి. సతీష్‌కుమార్‌రెడ్డి తండ్రి మధుసూధన్‌రెడ్డి వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచిగా పనిచేసి ప్రజల్లో మంచిపేరు సంపాదించుకున్నారు. 1993లో ఎస్.వి.సతీష్‌కుమార్‌రెడ్డి రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1995లో సర్పంచిగా ఎన్నికయ్యారు. తండ్రికి తగ్గట్లుగా తనయుడు సతీష్‌రెడ్డి కూడా ప్రజల్లో మంచిపేరు సంపాదించుకున్నారు.2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈయనకు రాష్ట్ర శాసనమండలి డిప్యూటి ఛైర్మన్ పదవి వరించింది. 2019లో వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సతీష్‌రెడ్డి టిడిపికి రాజీనామా చేసి సొంత పనుల్లో బిజీఅయ్యారు. పులివెందుల నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో ఓటుబ్యాంకు కలిగిన సతీష్‌రెడ్డిని తమ పార్టీలోకి చేర్చుకుంటే ఓటుబ్యాంకు పెంచుకోవచ్చన్న ఉద్దేశ్యంతో టిడిపి, వైఎస్సార్సీలు ప్రయత్నించాయి. చివరకు ఆయన వైఎస్సార్సీలో చేరనున్నారు.


**FORM - IV**
**(See Rule 8)**

1. Place of Publication : AGA Publications Limited
Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522 005.
2. Periodicity of its publication : Daily
3. Printer's Name : Dr.Gireesh Sanghi
Nationality : Indian
Address : 396, Lower Tank Bund Hyderabad - 500 080.
4. Publisher's Name : Dr.Gireesh Sanghi
Nationality : Indian
Address : 396,Lower Tank Bund Hyderabad - 500 080.
5. Editor's Name : Sai Baba Damerla
Nationality : Indian
Address : 396,Lower Tank Bund Hyderabad - 500 080.
6. Names & Addresses of individuals, who own the Newspaper & Partners or Shareholders holding more than 1% of the total capital. : AGA PUBLICATIONS LIMITED
396,Lower Tank Bund
Hyderabad - 500 080.
i) Dr. Giresh Kumar Sanghi
1-144, Omar Khan Diara, Sanghinagar, Hayathnagar(M)
R.R.Dist - 501 511, Telangana.
ii) Smt. Alka Sanghi,
1-143, Sanghinagar,
R.R.Dist-501 511, Telangana
iii) Gaurav Sanghi,
Omar Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana
iv) Aashish Sanghi,
Omer Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana

I, Dr. Gireesh Sanghi, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Dr. GIREESH SANGHI
(Signature of Publisher)
Date: 01.03.2024

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
1-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 30 పేజీలు: 12 వెల: 6.50

కెనడాలో పాక్ ఎయిర్‌హోస్టెస్ మిస్సింగ్!
9లో
హిమాచల్‌లో ఆరుగురు ఎమ్మెల్యేలపై వేటు






# బాలల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

## ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఫస్ట్‌ఎయిడ్ కిట్ : సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి29 ప్రభాతవార్తప్రతినిధి:** బాలలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడం,మంచి విద్య,వైద్యం,పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని అందించడం కీలక లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఫస్ట్‌ఎయిడ్ కిట్ అందిస్తున్నామని తెలిపారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గ్రామీణ స్థాయిలో గ్రంథాలయ వ్యవస్థలో అత్యంత ఆధునీకమార్పులు తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.బాలలు వారి సంక్షేమం ఇతర అంశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు గురించి సిఎం జగన్ ప్రజలకు ప్రత్యేకంగా సందేశాన్ని లేఖారూపంగా పంపారు.అంతేకాకుండా బాలల సంక్షేమంపై ఆయన అధికారులకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసారు.

చదువు, విలువలు ఇవే పిల్లలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి, సమాజ వికాసానికి వారే పట్టుకొమ్ములు, ప్రేమ, స్నేహం, సమభావంతో పిల్లలు ఎదగాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించనున్నట్లు సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. బాలల భవితవ్యం దృష్టిలో ఉంచుకుని అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు. బాలలల్లో ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. వారిలో రక్తహీనత,ఇతర సమస్యల పరిష్కరించే దిశలో అంగన్‌వాడీల ద్వారా పోషకాహారం అందిస్తున్నామన్నారు. బాలలలో కంటి సమస్యలను పరిష్కరించడానికి కంటివెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. చిన్నారులకు స్వల్ప ఆరోగ్యం, ఆటల సందరా ్భల్లో చిన్నగాయాలు పడితే వారికి తక్షణ వైద్యసేవలు అందించే విధంగా సమగ్రశిశు అభివృద్ధి సేవాపథకం పరిధిలో రాష్ట్రంలోని 55, 607 అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రాథమిక చికిత్సను అందించే కిట్స్ పంపించామన్నారు.వీటిలో గతంలో అందించిన కిట్స్ లో కంటే అధికంగా మందులుంటాయి. కొద్దిపాటి జలుబు, చిన్నపాటి అనారోగ్యాలు గమనిస్తే కిట్‌ల్లో మందులు అందిస్తారు. ఈ కిట్‌ల్లో పారాసిటమాల్ సిరప్, ఐరన్ ట్యాబెట్లు, అయోడిన్, సిల్వర్ సల్ఫాడైజీన్, క్లోరో ఫినరామిన్, మాలియాట్, పురాజోలిడిన్, హ్యాండ్ శానిటైజరు, రోలర్ బ్యాండేజీ, నియోమైసిన్ అయింటె ్మంట్, కాటన్, సిప్రోఫ్లాక్సిన్ చుక్కల మందు, బెంజయిల్, బెంజోయేట్‌తో పాటు ఇతర సిరప్‌లు కొన్ని ఉంటాయి. వీటన్నింటిని ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్ల పర్యవేక్షణలో పిల్లల ఆరోగ్యస్థితిని బటి ్ట అందిస్తారు. అత్యంత ఖరీదైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తోందన్నారు. ఏ కార్పోరేట్ పాఠశాల ల్లోను లేని సదుపాయాలు ప్రభుత్వ స్కూళ్లలోకి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.




ప్రతి పాఠశాలల్లో అన్ని తరగతుల్లో డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన కోసం టీవీలు ఏర్పాటు చేస్తామన్నారు. దశల వారిగా అన్ని పాఠశాలల తరగతి గదుల్లో డిజిటల్ స్క్రీన్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.నాడు,నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో >>2

### మేనిఫెస్టో రూపకల్పనపై
# సిఎం జగన్ ఫోకస్
### ముఖ్య నేతలతో సమాలోచనలు

**విజయవాడ, ఫిబ్రవరి29, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల సమరంలో వైఎస్సార్సీ మంచిదూకుడుగా ముందుకు సాగుతుంది.ఆ క్రమంలో ఇప్పటికే ఎన్నికలల్లో పోటీచేసే అభ్యర్థులను ఆచితూచి ఆలోచన చేసి అభ్యర్థులను ఎంపిక చేసారు.ఇటీవల మంత్రులు, ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. పార్టీకి కచ్చితంగా వైనాట్ 175 లక్ష్యంలో సఫలీకృతమవుతామని ఆయన ఆ సమావేశంలో సూచించారు. తాజాగా ఆయన ఇటు పార్టీ వ్యవహారాలతో పాటు, ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలపై కీలకంగా దృష్టించారు.ఈ క్రమంలోనే ఇప్పటికే అమలులో ఉన్న నవరత్నాలు సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ప్రయోజనం కలిగించే మరిన్ని కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చే దృష్టిలో ఆయన ఉన్నారు. వచ్చే ఎన్నికల సంబంధించి ఎవ్వరు ఊహించని మేనిఫెస్టోను రూపొందిస్తున్నారు. ఇందుకుగాను ఆయన పార్టీలోని కీలక సహచరులతో పాటు, స్త్రీల ఉచిత బస్సు ప్రయాణం,రాయితీ గ్యాస్ సిలెండర్లు. రైతులకు రుణమాఫీ తదితరంశాలపై ఆయన చర్చిస్తున్నారు. >>2



# కోటి కుటుంబాలకు సౌర విద్యుత్
### అన్నదాతలకు ఎరువుల రాయితీ
### ఎన్నికల వేళ కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29:** కోటి కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించే పథకానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం రూ. 75,021 కోట్లతో కోటి ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసేందుకు సంబంధించిన ప్రధాన మంత్రి -సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనకు మంత్రి వర్గం గురువారం ఆమోదం తెలిపింది. ఫిబ్రవరి 13 ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రారంభించారు. ప్రజలపై కరెంటు బిల్లుల భారం పడకుండా సౌర విద్యుత్తు వాడకాన్ని కేంద్రం ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా తాజా పథకాన్ని ప్రకటించింది. ఈ పథకంలో సౌర విద్యుత్తు ఫలకలు బిగించుకునే వారికి భారీగా రాయితీలు ప్రకటించింది. దానితో పాటు బ్యాంకు రుణాలు కూడా అందిస్తోంది. ఈ పథకం 1కె.డబ్ల్యు.. విద్యుత్తును ఉత్పత్తి చేసే సోలార్ సిస్టమ్‌కు రూ.30,000 సబ్సిడీ, 2కె.డబ్ల్యు సిస్టమ్‌కు సోలార్ వ్యవస్థకు రూ.78, 000 సబ్సిడీని అందిస్తోంది. జాతీయ పోర్టల్ ద్వారా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి. రూఫ్‌టాప్ సోలార్‌ను ఇన్‌స్టాల్ చేయడానికి సంబంధిత రంగంలో నిపుణుడైన ఎవరినైనా సంప్రదించొచ్చు. గృహాల్లో ఇన్‌స్టాలేషన్ కోసం 7శాతం వడ్డీ రహిత రుణాలు పొందవచ్చు. పథకం ప్రాధాన్యతను వివరించడానికి ప్రతి జిల్లాలో మోడల్ సోలార్ విలేజ్‌ను అభివృద్ధి చేస్తారు.

ప్రజల బ్యాంకు ఖాతాలకు నేరుగా అందేజేసే సబ్సిడీవ్ రాయితీల నుండి భారీ రాయితీతో కూడిన బ్యాంకు రుణాల వరకు కేంద్రం ప్రజలపై ఎలాంటి వ్యయ భారం లేకుండా చూస్తుందని ప్రధాని మోడీ గతంలో చెప్పారు. పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులు పథక ప్రాముఖ్యతను తెలిపేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని మోడీ కోరారు. 2030 నాటికి సైర్యుడి ద్వారా 500 గిగా వాట్ల పునరుత్పాతక శక్తిని ఉత్పత్తి చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం >>2

## పులివెందులలో పెరుగుతున్న బలం
### నేడు వైఎస్ఆర్సీలోకి మండలి మాజీ డిప్యూటీ చైర్మన్
2లో




SHOWROOM: ANDHRA PRADESH: GUNTUR: RENAULT Guntur Mob: +91 8860086167.

వార్త

జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివి తేటలు ఉండి అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యసిద్ధి అవసరం.

-సి.డబ్ల్యు వెండైట్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీ

కల్తీ..కల్తీ..కల్తీ ఎటు చూసినా కల్తీ. ఇక్కడా అక్కడా అని కాదు. తాగే నీటిలో కల్తీ, పాలల్లో కల్తీ, తినే పప్పులో కల్తీ, ఉప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, విత్తనాల్లో కల్తీ, ఎరువుల్లో కల్తీ, చివరకు ప్రాణాపాయ స్థితి నుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. ఇది అది అని కాదు. ఎక్కడ చూసినా కల్తీ మయం అయిపోతున్నది.తాజాగా బ్రాండెడ్ కంపెనీ పేరుతో ఈ కల్తీ చేసిన నాసిరకం సరుకులను అందమైన ప్యాకెట్లుగా తయారు చేసి మార్కెట్లో విడుదల చేస్తున్నారు. ఇలాంటి ముఠాను సైబరాబాద్ పోలీసులు మొన్న అదుపులోకి తీసుకొని వారి స్థావరాలపై దాడులు చేయడంతో భారీ ఎత్తున నకిలీ సరుకులు పట్టుబడ్డాయి. హైదరాబాద్ శివారు ప్రాంతంలో ఈ ముఠా పేరుమోసిన బ్రాండెడ్ కంపెనీల పేరుతో నాసిరకం సరుకులతో తయారు చేసిన టీపొడి, కొబ్బరి నూనెలు లాంటి వాటిని పోలీసులు సీజ్ చేశారు. దాదాపు రెండు కోట్ల రూపాయలకు పైగా విలువైన నాసిరకం సరుకులను స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.బుధవారం తాజాగా కల్తీ అయిన దాదాపు ఏడువందల కిలోలకుపైగా అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను అధికారులు పట్టుకున్నారు. ఇప్పుడే కాదు గతంలో కూడా ఇలాంటి పేస్ట్ పట్టుకొని కేసులు పెట్టిన సందర్భాలెన్నో ఉన్నాయి. కల్తీకి అవినీతికి అవినాభావ సంబంధం ఉంది. ఒకటిని విడిచి ఒకటి ఉండలేవు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ పెరిగిపోతున్నది. ఫలితంగా లక్షలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతుండగా అందులో కొందరు శాశ్వత రోగ పీడితులవుతున్నారు. ఇంకొందరి ప్రాణాలను ఈ కల్తీ బలి తీసుకొంటున్నది. ఈ సమస్య ఇంత తీవ్రరూపం దాల్చి విలయతాండవం చేస్తున్నా పాలకులు ఆవైపు అవసరంమేరకు శ్రద్ధపెట్టి చర్యలు తీసుకోవడం లేదు. అప్పుడప్పుడు పోలీసుల దృష్టికి వచ్చిన సందర్భాల్లో దాడులు జరుగుతున్నాయి. కల్తీవల్ల ఆర్థికంగా నష్టపోతేపోయారు కానీ ఆరోగ్యం కోల్పోతున్నారు. కేన్సర్ లాంటి భయంకర రోగాలకు కూడా గురై కోలుకోలేక ఏళ్లతరబడి మంచానికి అంకితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇది రానురాను పెరగడం ఆందోళన కలిగించే అంశం. పాలను కొందరు వ్యాపారులు పశువుల్లో కృత్రిమంగా పాలఉత్పత్తిని పెంచేందుకు అత్యంత ప్రమాదకరమైన ఆక్సోటోసిన్ ఇంజక్షన్ విచ్చలవిడిగా వాడుతున్న వైనం అప్పుడప్పుడు బయటపడుతూనే ఉంది. గతంలో ఒకటి రెండు సార్లు పెద్దఎత్తున పట్టుబడినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ మళ్లీ జరుగుతూనే ఉన్నది. ఈ ఇంజక్షన్ చేయడంవల్ల గేదెలు సహజంగా ఇచ్చే పాలకంటే రెట్టింపు స్థాయిలో పాలు ఇస్తాయని అంటున్నారు.ఈ ఇంజక్షన్ ఇచ్చిన గేదెల పాలు తాగితే హార్మోన్ల సమతుల్యం దెబ్బతింటుందని చిన్నతనంలోనే మోకాళ్లసమస్యలు తదితర శారీరక రుగ్మతలు సంభవించే అవకాశాలున్నట్లు డాక్టర్లుచెబుతున్నారు. ఇక నూనెల్లో కల్తీ గూర్చి ఎంతతక్కువ మాట్లాడితే అంత మంచిదేమో. పశు కళేబరాల నుంచి తీసిననూనె నిరాటంకంగా సరఫరా అవుతున్నట్లు అనేకసార్లు బయటపడింది. రంగారెడ్డి జిల్లాశంషాబాద్‌మండల పరిధిలో ఏకంగా కర్మాగారాన్నే నిర్మించి పశుకళేబరాలనుంచి నూనెతీసి హైదరాబాద్‌కు సరఫరాచేస్తున్నముఠాను గ్రామస్తులే పట్టించారు. నిరుపేదలు దగ్గరనుంచి కోటీశ్వరుల వరకు నిత్యంవాడే కాఫీ,టీపొడుల్లో కూడా భారీఎత్తున కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా యాభైనుంచి అరవైకోట్ల కిలోలకు పైగా టీపొడులు వాడుతున్నట్లు అంచనా.అందులో తెలుగు రాష్ట్రాల్లోదాదాపు నాలుగైదు కోట్లకిలోలు వినియోగిస్తున్నట్లు సమాచారం.ఇందులో కూడా భారీఎత్తున కల్తీ జరుగుతున్నట్లు సమాచారం.జీడిమామిడి కాయల పైపొరతోపాటు ఆకులను ఎండబెట్టి పొడిచేసి కలుపుతున్నారు. జీడిమామిడి తోటలు విస్తారంగా ఉండే ఉత్తర కోస్తాప్రాంతంలో ఈకల్తీ కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నది. దీనికితోడు కొన్నిప్రాంతాల్లో ఇనుపరజను కూడా కలుపుతున్నట్లు చెప్తున్నారు. అందువల్ల తూకం బాగాపెరిగే అవకాశం ఉంది.అసోమ్ తదితర ప్రాంతాలనుంచివచ్చేటీపొడుల్లో కూడా క్యాష్‌హస్క్ కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇంకొన్నిప్రాంతాల్లో హోటళ్లలో వాడేసిన పొడులను సేకరించి అందులో కొత్తపొడిని కలిపి మరింతఇనుపరజన్ లాంటివి జోడించి అమ్ముకుంటున్న సంఘటనలుకూడా అప్పుడప్పుడు బయ టపడుతున్నాయి.ఇలాంటి టీ పొడులు వాడితే దానివల్ల తొలిదశలో అజీర్ణ సమస్యలతో ప్రారంభమై క్రమంగా అల్సర్‌గామారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. నిత్యావసర వస్తువుల్లో కూడా ఈకల్తీ అదుపులేకుండాపోతున్నది.కారంపొడిలో రంపపుపొట్టు,కందిపొట్టును కలుపుతున్నారు. బియ్యంలో బరువుఎక్కువ అయ్యేందుకు ఏకంగా తెల్లరాళ్లనే కలుపుతున్నారంటే పరిస్థితి ఏస్థాయికిచేరిందో ఊహించుకోవచ్చు. ప్రధానంగా వసతి గృహాలకు సరఫరా అవుతున్నసరుకులను ఒకసారి పరిశీలిస్తే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి.ఇకమందుల విషయంలో వేరే చెప్పక్కర్లేదు.భారీఎత్తున కల్తీ, నాసిరకం మందులు సరఫరా అవుతున్నాయి. రోగులకు తెలిసే అవకాశంలేక ఇష్టానుసారంగా చేస్తున్నారు. ప్రాణాపాయం నుండి కాపాడేమందులుకాస్త అటూఇటూ అయినా ప్రాణాలను కబళిస్తాయి. వీటి విషయంలో కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేక పోతున్నారు. కల్తీని నిరోధించేందుకు పాలకులు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలుచేయాలి. పాలకులతోపాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు ఈ కల్తీని నిరోధించేందుకు నడుంకట్టాలి. సమష్టిగా కల్తీపై పోరాటం చేస్తే తప్ప అరికట్టడం సాధ్యంకాదు.

మీరు గౌరవాన్ని కోరుకుంటే, ముందు మిమ్మల్ని మీరు గౌరవించుకోవాలి. మీ అనుమతి లేనిదే మిమ్మల్నెవరూ చిన్నచూపు చూడరు.



శామ్యూల్ జాన్సన్

ఎంత గొప్ప చదువు అయినా ప్రావీణ్యత అలవాటు అవ్వాలంటే అది చెప్పే వారిపై ఆధారపడి ఉంటుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### ఎన్నికలు ప్రశాంతంగా జరిపించాలి

ఆంధ్రప్రదేశ్ ఓటర్‌జాబితాలో తవ్వేకొద్దీ అక్రమాలు బయట పడుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ నేతలు చేస్తున్న అరాచకాలను ఎన్నికల సంఘం పసికట్టలేకపోవడం,ఫిర్యాదుచేసినా పట్టించుకోకపోవడం, నకిలీలనుచేర్చడం,అర్హుల తొలగింపు వంటివి అక్రమార్కులకుబలం చేకూరుస్తుంది. జాబితాలోఫోటో, చిరునామా, పోలింగ్‌బూత్‌లు,నియోజకవర్గాలనే మార్చిఅర్హులను ఓటేయకుండా అయోమయానికి గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం సమగ్ర దృష్టిసారించి అక్రమార్కులు, అధికారులపై కఠినచర్యలు చేపట్టాలి. రాబోవు సాధారణ ఎన్నికల్లో కేంద్రబలగాలు నేతృత్వంలోఎన్నికలు జరపాలి. అలాగే సక్రమమైన ఓటర్‌జాబితా తయారయ్యే వరకు అవసరమైతే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు వాయిదా వేసైనా ప్రశాంతంగా జరిపించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### జర్నలిస్టులకు రక్షణ ఏది?

గతంలో ఎన్నడూ లేనివిధంగా జర్నలిస్టులపైదాడులు జరుగుతున్నాయి. ప్రజలపైనే కాదు ప్రజల పక్షాన సమస్యలను వినిపిస్తూ వాస్తవాలను ప్రజలకు చేరవేస్తూ సమాజహితం కోసం అహర్నిశలు పనిచేసే విలేకరులపై, పత్రికా కార్యాలయాలపై కొందరు నాయకులు దాడులు చేయడం ఎంతో అమానుషం. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండే జర్నలిస్టులపై దాడులుచేసే అల్లరిమూకలను కఠినంగా శిక్షించకపోగా నిందితులను ప్రోత్సహించేలా వ్యవహరించడం దురదృష్టకరం. గత చరిత్రను పరిశీలిస్తే పాత్రికేయులపై భౌతిక దాడులకుపాల్పడి పత్రికాస్వేచ్ఛనుహరించాలనే ఆలోచనతో ఉన్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదు.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళం

### విద్యార్థుల విహారయాత్రలు

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వివిధప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులను వివిధప్రాంతాల్లోని చారిత్రాత్మకమైన ప్రదేశాలను, కట్టడాలను, నిర్మాణాలను, తవ్వకాలను వివిధ ప్రాంతాలకు వెళ్లి వీక్షించడానికిగాను ప్రతి విద్యా సంస్థ మండల జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విహార యాత్రలు ఏర్పాటు చేయాలి. విద్యార్థులు పాఠాలు విన్నదానికంటేవెళ్లి చూస్తే ఆ అనుభూతి ఉంటుంది.

-రాపాక రవీందర్, జనగామ

### వడ్డీ రేట్లు పెంచాలి

బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న నాలుగు లక్షల మంది కార్మికుల కోల్‌మైన్స్ ప్రావిడెంట్ సంస్థ ట్రస్ట్ బోర్డు 180వ బోర్డు సమావేశం జరిపింది. ఈసమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సిఎంపిఎఫ్ సభ్యులకు 7.6 శాతం వడ్డీ రేటు ఇవ్వాలని ప్రతిపాదనపై అంగీకరించబడింది. దీని ఆమోదం కోసం ఆర్థిక మంత్రిత్వశాఖకుపంపబడుతుంది.అంటే గతసంవత్సరం బొగ్గు కార్మికుల కోసం సిఎంపిఎఫ్ బోర్డు ఆఫ్ ట్రస్టీ 2022-23 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన 7.6 శాతం వడ్డీ రేటును కొనసాగిస్తూ ఈసారి కూడా అంతే రేటు 7.6 శాతంగా నిర్ణయించారు. దీనివల్ల బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న లక్షలాది కార్మికులకు పెద్దదెబ్బ. ఎందుకంటే ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఇపిఎఫ్‌కు 35వసమావేశంలో 2023 ఆర్థిక సంవత్సరానికి ఆరు కోట్ల మంది సభ్యులకు 8.25 శాతం వడ్డీరేటును సిఫార్సుచేసింది. కేంద్రప్రభుత్వం కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ బలోపేతం చేస్తూ ఫండ్‌పై వడ్డీరేట్, పెన్షన్ పెంచాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### జాతి రత్నాలు

భారత అంతరిక్ష పరిశోధన సంస్థఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కు ఎంపికైన నలుగురు వ్యోమగాములు భారత జాతి రత్నాలు. గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజిత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్, వింగ్ కమాండర్ శుభాన్షు శుక్లా నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థులు, భారత వాయుసేన యుద్ధ పైలట్లు కావడం గమనార్హం. అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి భారతీయుడుగా రాకేష్‌శర్మ గుర్తింపు పొంది ఉన్నారు. కల్పనాచావ్లా, సునీత విలియమ్స్ కూడా అంతరిక్ష యానం చేసిన భారత సంతతి మహిళలు.గగన్‌యాన్ ద్వారా యావత్ భారత జాతి ప్రతినిధులుగా అంతరిక్ష యానం చేయనున్న ఈ నలుగురు వ్యోమగాములు కూడా చరిత్రలో నిలిచిపోతారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రాణాలకే ప్రమాదం

ప్రస్తుతకాలంలో ఏదైనా ఆరోగ్యసమస్యలు వచ్చినప్పుడు వైద్యుడి దగ్గరికి వెళ్లి సంప్రదించకుండా సొంతంగా యూ ట్యూబ్, గూగుల్ వంటి సోషల్ మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్ దుకాణాల్లో తెచ్చుకుని వేసుకుంటున్నారు. అలాగే యాంటి బయటిక్స్ పరిమితికి మించి వినియోగిస్తున్నారు.

-ఇట్టబోయిన రాజు, కొండాపూర్, జనగామజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రైతులకు చేయూతనిస్తున్న ఎరువుల సబ్సిడీ

**రైతులకు లభించే సబ్సిడీల్లో ఎరువుల సబ్సిడీనే ప్రధానమైంది. మిగతా వాటిల్లో విద్యుత్ సబ్సిడీ తప్ప మిగతావి ప్రాధాన్యత లేని సబ్సిడీలే. రైతుల సేద్యంలో ఎరువుల వినియోగం కీలకంగా ఉంది. నేటి సేద్యంలో ఎరువుల వాడకం దిగుబడులను నిర్ణయిస్తున్నది. ఆశించిన దిగుబడులు, వాటికి న్యాయమైన ధరలు లభిస్తేనే రైతాంగ సేద్యం ముందుకుపోతుంది. సేద్యపు ఖర్చుల్లో ఎరువులదే అధికంగా ఉంది. వాటి ధరలు వంట ఖర్చులపై ప్రభావం చూపుతున్నాయి.ఇప్పటిరకు ఏప్రభుత్వం ఎరువుల ధరలను నియంత్రించడం కాని, పంటలకు న్యాయమైన ధరలు ప్రక టించడం గాని చేయలేకపోయాయి. ఎరువుల ధరల పెరు గుదల వలన సేద్యపు ఖర్చులు ప్రతిసంవత్సరం పెరుగు తూనే ఉన్నాయి.దేశంలో ఎరువుల సగటు వాడకం ఎకరాకు 75 కిలోలుగా ఉంది.ఇతర దేశాల్లో 200 కిలోలుగా ఉంది.**

**బొల్లిముంత సాంబశివరావు**

గ్రామీణ ఉపాధికి, దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే నేటికీ ఆయువుపట్టుగా ఉంది. సేద్యంలో నూటికి 90 శాతం మంది చిన్నకారు రైతులేఉన్నారు. దేశప్రజల ఆకలిని తీర్చేది ఈ రైతాంగమే. ఇంతటి ప్రాధాన్యతగల వ్యవసాయం ముందుకు సాగాలంటే అందుకు పాలక ప్రభుత్వాల చేయూత ఎంతో అవసరం. ఆ చేయూత దేశ రైతాంగానికి అందటం లేదు. ఫలితంగా రైతాంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నది. సేద్యపు ఖర్చులు నేడు ఎకరానికి 40వేల నుంచి 55వేలకు చేరింది. రైతాంగాన్ని ఆదుకొనేందుకు ఎరువులు, విత్తనాలు, విద్యుత్, వ్యవసాయ పరికరాలు,ఎగుమతులు తదితరాలపై సబ్సిడీలు ఇస్తున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రధాన సబ్సిడీ ఎరువులపైన, మిగతా వాటిల్లో విద్యుత్, నీరు మొదలైన వాటిని రాష్ట్ర ప్రభుత్వాలే ఇస్తున్నాయి. విద్యుత్ సబ్సిడీ మోటార్లు ఉపయోగించే రైతులకు మాత్రమే వర్తిస్తుంది. నీరు, విత్తనాలపై లభించే సబ్సిడీ నామమాత్రమే. రైతులకు లభించే సబ్సిడీల్లో ఎరువుల సబ్సిడీనే ప్రధానమైంది. మిగతా వాటిల్లో విద్యుత్ సబ్సిడీ తప్ప మిగతావి ప్రాధాన్యత లేని సబ్సిడీలే. రైతుల సేద్యంలో ఎరువుల వినియోగం కీలకంగా ఉంది. నేటి సేద్యంలో ఎరువుల వాడకం దిగుబడులను నిర్ణయిస్తున్నది. ఆశించిన దిగుబడులు, వాటికి న్యాయమైన ధరలు లభిస్తేనే రైతాంగ సేద్యం ముందుకుపోతుంది. సేద్యపు ఖర్చుల్లో ఎరువులదే అధికంగా ఉంది. వాటి ధరలు పంట ఖర్చులపై ప్రభావం చూపుతున్నాయి.ఇప్పటిరకు ఏప్రభుత్వం ఎరువుల ధరలను నియంత్రించడం కాని, పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించడం గాని చేయలేకపోయాయి. ఎరువుల ధరల పెరుగుదల వలన సేద్యపు ఖర్చులు ప్రతిసంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి.దేశంలో ఎరువుల సగటు వాడకం ఎకరాకు 75 కిలోలుగా ఉంది.ఇతర దేశాల్లో 200 కిలోలుగా ఉంది. దేశవ్యాప్తంగా నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువుల వాడకం 272.28 లక్షల టన్నులుగా ఉంది. ఎరువుల మార్కెట్ విలువ దేశంలో 73 లక్షల కోట్లు. ఇందులో దేశీయ ఉత్పత్తి సగానికి తక్కువగా ఉంది. ఎరువుల ఉత్పత్తి పెరిగే విధంగా దేశంలో పరిశ్రమల ఏర్పాటు లేకపోవటమే అందుకు కారణం. దేశీయ ఉత్పత్తిలో 30శాతంపైగా గుజరాత్‌లో ఉన్న కంపెనీలే ఉత్పత్తి చేస్తున్నాయి. ఎరువుల కొరత వల్ల విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసి వస్తున్నది. కోటి 30 లక్షల టన్నుల వరకు డిఎపి, యూరియా విదేశాల నుంచి దిగుమతి అవుతున్నది. దేశ రైతులు కోటి 19 లక్షల డిఎపిని వినియోగిస్తే 60లక్షల టన్నులు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. భారతదేశం ప్రధానంగా చైనా, ఒమన్, యుఎఈ, ఈజిప్టు, ఉక్రెయిన్ నుంచి 10.16 మిలియన్ టన్నుల యూరియాను దిగుమతి చేసుకున్నాం. దీని విలువ 6.32 బిలియన్ యుఎస్ డాలర్లు. భారత దేశానికి చెందిన రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్, నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్, మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్, ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కోర్, ఇండియా పొటాష్ లిమిటెడ్‌లు రష్యా కంపెనీలతో డిఎపి, పొటాష్ కాంప్లెక్స్ ఎరువుల కోసం మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇప్పటికే నాలుగు లక్షల టన్నుల డిఎపి కోసం దిగుమతి ఒప్పందం కలిగి ఉన్నాయి. 2020 వరకు



ఎరువుల ధరలను కేంద్ర ప్రభుత్వమే ప్రకటించేది. కంపెనీల ప్రయోజనాల కోసం 2011లో ధరల నిర్ణయం నుంచి కేంద్రం వైదొలిగి ఎరువుల కంపెనీలకే అధికారం ఇచ్చింది. 2010కి ముందు అన్ని ఎరువులకు, వాటి ధరలను బట్టి సబ్సిడీలు వర్తించేవి.సబ్సిడీలను తగ్గించుకునేందుకు 2010 నుంచి పోషక విలువలను బట్టి సబ్సిడీ విధానాన్ని యూపిఏ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ విధానం వల్ల అనేక ఎరువులకు ఇచ్చే సబ్సిడీ తగ్గిపోయింది. ధరల నిర్ణయం కంపెనీలకు అప్పగించడం, పోషక విలువల సబ్సిడీలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతూ ఉన్నాయి. 2011లో డిఎపి లాంటి ఎరువుల బస్తా 350 రూపాయలుగా ఉంటే నేడు 1750 రూపాయలకు పెరిగింది. హరిత విప్లవ కాలంలో సేద్యంలో ఎరువులు ఎక్కువగా వినియోగించేందుకు వాటిపై సబ్సిడీ ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఉచిత రుణసహాయం అందించింది. ఆ విధంగా ఎరువులపై సబ్సిడీ ప్రారంభమై నేటికీ కొనసాగుతున్నది. మొదట ఎరువులపై సబ్సిడీని ప్రోత్సహించిన ప్రపంచ బ్యాంకు సేద్యంలో ఎరువుల వినియోగం పెరిగిన తర్వాత సబ్సిడీలను తగ్గించమని భారత ప్రభుత్వాలపై ఒత్తిడి ప్రారంభించింది. భారత పాలకులు దాని ఒత్తిడికి లొంగి క్రమంగా సబ్సిడీలను తగ్గించే విధానాలు అమలు జరుపుతున్నారు. 2014లో ఎరువులపై సబ్సిడీ 72,076కోట్లు కాగా, 2015-16లో 72,415 కోట్లు, 2016-17లో 66,313 కోట్లుకాగా, 2017-18లో 70,605 కోట్లు, 2018-19లో 81,124 కోట్లు, 2020-21లో 1,33,947 కోట్లు, 2021-22లో 79,530 కోట్లు, 2022-23లో 2,25,220 కోట్లు, 2023-24లో రూ.1,75,099కోట్లు కేంద్రం ప్రకటించింది. ఇంతకుముందు కంపెనీలకు చెల్లించాల్సిన పెండింగ్ సబ్సిడీ 43,483 కోట్లు క్లియర్ చేయాలని ఎరువుల మంత్రిత్వశాఖకు స్టాండింగ్ కమిటీ 2020లో సిఫార్సు చేసింది. అన్ని రకాల ఎరువుల ధరలు 80 నుంచి 100 శాతం వరకు పెరిగాయి. ధరల పెరుగుదల వల్ల సబ్సిడీ పెరిగినా, దాని ప్రయోజనం రైతులకు కాకుండా ఎరువుల కంపెనీలకే చేకూరింది. దిగుమతి చేసుకున్న యూరియాపై 2019-20 ఆర్థిక సంవత్సరంలో 53,619 కోట్ల సబ్సిడీని విదేశీ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం చెల్లించింది.ఇదికాకుండా భాస్వరం, పొటాష్‌లకు 26,335 కోట్లు చెల్లించింది. వ్యవసాయాన్ని సమూలంగా మార్చేందుకు అసలు నిధులు లేని పథకాన్ని కేంద్రం తీసుకురానున్నది. ఈ పథకానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించరు. ఎరువులపై ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలో కొంత మొత్తాన్ని ఈ స్కీమ్ కోసం మినహాయిస్తారు. ఇలా చేయడం అంటే ఎరువుల సబ్సిడీలో పరోక్షంగా కోత విధించడమే. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించే పేరుతో అంతకుముందు విడుదల చేసిన ఎరువుల సబ్సిడీలో డబ్బులు మిగులు చూపిన రాష్ట్రాలకు నిధుల్లో 50శాతం గ్రాంట్‌గా విడుదల చేస్తారు. అలా ప్రతి సంవత్సరం సబ్సిడీని తగ్గిస్తూపోతారు. ప్రపంచ మార్కెట్లో ఎరువుల ముడి సరుకుల ధరలు గణనీయంగా తగ్గాయి. 2022లో 900 ఉన్న టన్ను అమ్మోనియా ధర 2023 మార్చి 460 డాలర్లకు, అదే సంవత్సరాల్లో ఫాస్పరిక్ యాసిడ్ ధర 1300 నుంచి 1020 డాలర్లు, యూరియా 680 నుంచి 340 డాలర్లకు తగ్గటం జరిగింది. ఆ మేరకు ప్రభుత్వం చెల్లించే సబ్సిడీ కూడా తగ్గటంవలన ఎరువుల విక్రయధరలు కూడా తగ్గాలి. దేశంలో ఎరువుల ధరలు యధాతథంగా ఉన్నాయి. తగ్గిన ఎరువుల సబ్సిడీని వాటి ధరలు తగ్గేవిధంగా వినియోగించకుండా కేంద్రం తన ఖాతాలో వేసుకుంది. ఫలితంగా రైతులకు ప్రయోజనం లేకుండాపోయింది. రైతులకు ఇచ్చే ఎరువుల సబ్సిడీని కేంద్ర భారంగా భావిస్తూ బడా పారిశ్రామికవేత్తలకు ప్రతి సంవత్సరం లక్షలకోట్ల రాయితీలు,పారు బాకీల పేరుతో బ్యాంకుల రుణాలు రద్దు చేయడం చూస్తే ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలకు, బడా పారిశ్రామికవేత్తల అనుకూల విధానాలకు అద్దంపడుతున్నది. ●

# సామాజిక శాస్త్రానికి ప్రాధాన్యతనివ్వాలి


**డా.పోలం సైదులు**

సమాజంలో మానవ మనుగడ గూర్చి క్లుప్తంగా వివరించేది సామాజిక శాస్త్రం. మానవుల మధ్యగల సంబంధాలు, ఆచార సాంప్రదాయాలు, సంస్కృతీ కట్టుబాట్లను తెలుపుతూ పరిణామక్రమంలో భాగంగా సామాజిక పరిణితి ఎలా చెందుతుంది? ఎన్ని కొత్త విషయాలు పుట్టుకొచ్చి సమస్యలను తలపెడుతున్నాయి? వాటినెలా పరిష్కరించుకోవాలి? బంధాలు, అనుబంధాల వల్ల కలిగే లాభాలేంటి? పరిస్థితులను బట్టి మనిషి ఆలోచనారీతిలో మార్పులెలా వస్తాయి? వాటినెలా నియంత్రించుకోవాలి? అసలు మనిషి మనిషిలా జీవించడానికి ఏం చేయాలి? ఎలా చేయాలి? అని తెలియచేసేదే సామాజిక శాస్త్రం. ఈ శాస్త్రం అవసరం సమాజంలో ప్రతి ఒక్కరికి ఉంటుందనడంలో నిజంలేకపోలేదు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచం ఒక కుగ్రామంగా తయారయింది. పారిశ్రామికీకరణ, ప్రైవేటీకరణ, పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెంది, ప్రపంచమంతటా వ్యాప్తి చెందడంతో నగరీకరణ గావించి, పల్లెలు సైతం నగరాలుగా మారిపోతున్నాయి. పరిణామక్రమంలో భాగంగా క్రమంగా ఒకప్పటి పల్లె వాతావరణం కనుమరుగవుతున్నది. దానితోపాటు ఉమ్మడి కుటుంబాల స్థానంలో కుటుంబాలు వెలసి, పెరుగుతున్న సాంకేతికాభివృద్ధి వలన శ్రమ విభజన పెరిగి, మానవులు క్షణం తీరికలేకుండా యాంత్రిక జీవనం గడుపుతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఒకప్పుడు భారతదేశం అంటేనే కట్టుబాట్లు, సంస్కృతి, ఆచార సాంప్రదాయాలను, ఒత్తిడిలను జయించడం లాంటి వాటిని పెద్దల నుండి నేర్చుకోవడానికి దోహదపడేవి. కానీ నేడు అలాంటి పరిస్థితులు కనుచూపు మేరలో కూడా కనిపించడం లేదు. యాంత్రిక జీవన విధానంలో చిన్న కుటుంబాలు వెలసి, పుట్టిన పసిపాపలను వివిధ కేర్ సెంటర్లలో ఉంచి భార్యాభర్తలిద్దరూ పొద్దునపోయి రాత్రికొచ్చే ఉద్యోగాలు చేస్తేగానీ నాలుగు డబ్బులు వెనుకేసుకోలేని పరిస్థితులు దాపురిస్తున్నాయనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కరలేదు. అంతా పోటీ ప్రపంచంలా తయారై పిల్లలను సైతం పుస్తకాలను బట్టీపట్టే మిషన్‌లా తయారు చేస్తూ ర్యాంకులు, మార్కులంటూ వారిపై ఒత్తిడి తెచ్చే తల్లిదండ్రులెందరో ఉన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికాభివృద్ధి వల్ల మనిషి ఒంటరి జీవితాలకు అలవాటు పడటం, ఒత్తిడిలను జయించలేక పలు సమస్యలను కొని తెచ్చుకోవడం, మానవ సంబంధాలను మంటగలిపే కార్యక్రమాలకు పూనుకోవడం, స్వార్థపూరితంగా ఆలోచించడం లాంటి కార్యకలాపాలకు పూనుకుంటున్నారంటే చదువుకున్న చదువులో ఆ విషయాలకు సంబంధించిన సమాచారం లేకపోవడమే ప్రధాన కారణమేనని చెప్పడంలో ఎలాంటి ఆశ్చర్యమక్కరలేదు. ప్రపంచంలో భారతదేశానికి ఒక విశిష్ట స్థానం ఉండటానికి గలకారణం మనదేశంలోని సంస్కృతీ, ఆచార సాంప్రదాయాలు, కట్టుబాట్లు, విలువలు, జానపద రీతులు, భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉండటమే. వీటి గురించి తెలిపేదే సామాజికశాస్త్రం. సమాజ పరిణామ దశలను, సమాజంలోని మానవ సంబంధాలను, సమాజ మనుగడను, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక అంశాల గూర్చి వివరిస్తుంది. సమాజమనుగడ సక్రమంగా సరైన రీతిలో కొనసాగాలంటే సమాజంలోని అంతర్గత సంబంధాలు, సంస్కృతీకరణ, సామాజీకరణ, స్థిరీకరణ ఏవిధంగా జరుగుతుందో తెలుపుతుంది. ●

# విప్లవాత్మక సంస్కరణలతో 'సిద్ధం'

**రత్నకుమారి**

సిద్ధం సభలు వినూత్నంగా ఉన్నాయి. నిజాయితీగాను ఉన్నాయి. వైసిపి శ్రేణులను ఆత్మవిశ్వాసాన్ని ఉప్పొంగించేలా ఉన్నాయి. అంతేకాదు ప్రత్యర్థి నేతల గుండెలను దడదడ లాడించేలా ఉన్నాయి కూడా. ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నద్ధతకు శ్రీకారం చుట్టి సిద్ధం సభలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇంత వరకు సిద్ధం సభలను మూడింటిని నిర్వహించడం జరిగింది. మొదటిది భీమిలిలోనూ రెండవది దెందులూరు లోను మూడవ సిద్ధం సభ రాప్తాడులో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ మూడు సిద్ధం సభలు ఒకటిని మించి మరొకటి నభూతో నభవిష్యత్తుగా వైసిపి శ్రేణుల కేరింతల మధ్య అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. రాప్తాడు సిద్ధం సభతో దానిని పోల్చి విశ్లేషణ చేయాల్సిన తప్పని పరిస్థితిని రాప్తాడు సృష్టించింది. సిద్ధం సభలు నిజాయితీగా ఉన్నాయి అని ఎందుకు విశ్లేషణ చేయాల్సి వచ్చిందంటే ఐదు సంవత్సరాల తన పరిపాలన కాలంలో ముఖ్యమంత్రిగా జగన్ తాను ఎపి ప్రజలకు ఏమిచేశారో, ఏయే సంక్షేమ పథకాలు అందించారో, ఏ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అమలుచేశారో వివరించి తన ప్రభుత్వం వల్ల మీ ఇంటిలో మంచి జరిగి ఉంటేనే తనకు ఓటు వేయమని అడగడంలో నిజాయితీ ఉంది. తన ప్రభుత్వ విధాన నిర్ణయాల వల్ల మీ ఊరిలో మార్పు కనిపించితేనే తనకు ఓటు వేయండి అని అడగడంలోనే నిజాయితీ ఉంది.జగన్ ప్రభుత్వం వల్ల మేలు పొందని ఇండ్లు లేదు, మార్పు చెందని ఊరులేదు అన్న నానుడి సృష్టించబడింది అనడంలో అతిశయోక్తి లేదు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో జగన్ ప్రభుత్వం కొత్త పుంతలు తొక్కింది. ప్రతిపక్ష నేతలు సైతం ఔరా అనిపించేలా, మరో నేత అధికారంలోకి వస్తే ఈ సంక్షేమ పథకాలను అమలు చేయగలడా అన్న శంక, సంశయం,సందేహం ప్రజలలో రేకెత్తేల సంక్షేమ రారాజుగా జగన్ ఎపి రాజకీయ రంగంలో బలమైన ముద్ర నెలకొల్ప గలిగాడు. అంతేకాకుండా తన 60 నెలల పాలన కాలాన్ని అవధిగా తీసుకొని తన ప్రభుత్వం సాధించిన విజయాలను, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించడంలోనే ఎక్కడలేని నిజాయితీ ఉంది. ఇలా కాకుండా తనను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే 2047కు ఎపి ఇలా మారిపోతుందని,2070కి అలా మారిపోతుందని గ్రాఫిక్స్ వీడియోలు సృష్టించి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నించకపోవడంలోనే ఎక్కడలేని నిజాయితీ దాగి ఉంది. అన్నింటికంటే ముఖ్యం తాను ప్రకటించిన మేనిఫెస్టోను గీత, ఖురాన్, బైబిల్ లాగా పవిత్రంగా భావించి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారని బహిరంగ సభలో గుండెల మీద చెయ్యి వేసి చెప్పడం నిజాయితీగా ఉంది. ఇక్కడ ఒక పోలిక చెబితే సముచితంగా ఉంటుంది. సోదర తెలుగు రాష్ట్రంలో ఇటీవల అధికారం కోల్పోయిన రాజకీయ పార్టీ తన ఎన్నికల ప్రచారంలో తమ పార్టీ మేనిఫెస్టోలోని హామీలను 99శాతం అమలు చేశామని ఒక్కసారి కూడా చెప్పకపోవడం ప్రజలు గమనించే ఉంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిర్వహణలో విప్లవాత్మకమైన సంస్కరణలను





ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్‌గా ఎపిని ఆవిష్కరించడంలో విజయవంతం అయ్యాడు అనడంలో సందేహం లేదు. అది కూడా 60 నెలల కాలంలో 20 నెలల విలువైన కాలం కొవిడ్ 19 కబళించినప్పటికీ ఎపిని పురోగామి రాష్ట్రంగా నిలపడంలో జగన్ ప్రభుత్వం కృతకృత్యం అయింది. మరోపక్క అభివృద్ధి పరంగాను జగన్ ప్రభుత్వం మంచి మార్కులనే సంపాదించుకుంది. వైద్యరంగంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు, భారీ మధ్యతరహా ఓడరేవుల నిర్మాణం, ఐటి పరిశ్రమలలో పురోగతి, పారిశ్రామిక రంగంలోనూ పేరు ఎన్నికగన్న పారిశ్రామికవేత్తలు ఎపిలోకి తమ పెట్టుబడులను మళ్లించడంలోనూ జగన్ ప్రభుత్వం విజయవంతం అయింది. అంతేకాకుండా పరిపాలనాపరంగా ఒక విప్లవాత్మకమైన సంస్కరణను కూడా జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టడానికి సిద్ధపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న ఆశయంతోను, ఏ ప్రాంతం నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురి కాకూడదన్న సంకల్పంతో మూడు రాజధానుల పేరుతో అధికార వికేంద్రీకరణకు పూనుకున్నారు. అత్యంత వెనుకబడిన ఉత్తరాంధ్రలో విశాఖపట్నం కేంద్రంగా కార్యనిర్వాహక రాజధాని, అమరావతిలో శాసన రాజధాని, సీమ ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తూ కర్నూల్‌లో న్యాయ రాజధాని ఏర్పాటుకు సన్నాహాలు చేశారు. అంతే కాకుండా పరిపాలన ప్రజలకు చేరువ కావాలన్న ఆశయంతో ఎపి జిల్లాల పునర్విభజన చట్టం చేసి 13 జిల్లాల స్థానంలో 27 జిల్లాలను ఎటువంటి అవాంతరం లేకుండా విజయ వంతంగా ఏర్పాటు చేసి వైయస్ జగన్ పరిపాలనాదక్షుడుగా ప్రశంసించబడడం జరిగింది. అంతే కాకుండా ఐదు సంవత్సరాల పాలన కాలంలో డిబిటి విధానం ద్వారా దాదాపు రెండున్నర లక్షల కోట్లను అర్హులైన ప్రజల బ్యాంకు ఖాతా లకు నేరుగా అందించడం జరిగింది. దాదాపు రెండు లక్షల 35వేలశాశ్వత ఉద్యోగాలను నియమించడం,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం, మనబడి నాడు,నేడుద్వారా ప్రభుత్వపాఠశాల రూపురేఖలు మారిపోవడం, ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ కొరకు ప్రభుత్వపాఠశాలలో ఆయాలను నియమించడం,మహిళల భద్రత కొరకు దిశచట్టం రూపొందించడం ఇలా జగన్ ప్రభుత్వ పరిపాలన సంస్కరణలను చెప్పుకుంటూ వెళితే కొండవీటి చేంతాడు కూడా చిన్నది అయిపోతుంది. భారతదేశంలోని ఒక రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాల తనపాలన కాలాన్ని సద్వినియోగం చేసుకొని ఇటువంటి వినూత్నమైన పరిపాలన సంస్కరణలను ఎలా అమలుచేయగలిగింది అనేది భవిష్యత్తు పిహెచ్‌డి విద్యార్థులకు ఒక పరిశోధన అంశం అవుతుందేమో. సరే ఎపి అంతర్గత వ్యవహారాల నుంచి కొంచెం బయటకు వచ్చి ఆ రాష్ట్ర గవర్నర్లతోనూ, కేంద్ర ప్రభుత్వంతోనూ ఐదుసంవత్సరాల పాలనా కాలంలో జగన్ ప్రభుత్వ వైఖరిని క్లుప్తంగా చర్చిస్తే ఎపిసరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలకు నాటిగవర్నర్ల మధ్య జరుగుతున్న నిత్యఘర్షణలను గమనించినట్లయితే జగన్ ప్రభుత్వంఎంతో పరిణితితో ఆంధ్రప్రదేశ్ గవర్నర్లతో పరస్పర ఆరోగ్యకరమైన సత్సంబంధాలను నెలకొల్పుకుందనే భావించవచ్చు. జగన్ ప్రభుత్వం తొలి గవర్నర్ పిఎస్ నరసింహన్ మొదలుకొని విశ్వభూషన్ హరిచందన్, ప్రస్తుత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వరకు రాజ్‌భవన్ సహకారాన్ని జగన్ ప్రభుత్వం నిస్సందేహంగా పొందగలిగింది. అటు కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు వనరుల లభ్యతను, విభజన హామీలు అమలును సాధించలేమన్న రాజకీయ పరిణితి ప్రదర్శించి కేంద్రంలోని సూర్యచంద్రు లతో స్నేహపూర్వక సంబంధాలను నెలకొల్పగలగడం జగన్ ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయం. ఇలా సాధించిన విజయాల పరంపరతో ప్రజల అండదండలు పుష్కలంగా లభిస్తాయి అన్న ఆత్మవిశ్వాసంతో జగన్ ప్రభుత్వం ఎన్నికలకు అవుతోంది సిద్ధం. ●

## ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచి ఎకనామిక్స్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : ప్రభుత్వ,ప్రైవేటు రంగాలతోపాటు పరిశోధన విభాగంలో సింహభాగంలో ఉపాధిఉద్యోగ అవకాశాలున్నాయని, ముఖ్యంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఎకనామిక్స్ దిక్సూచిగా ఉందని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్,వర్సిటీ పాలకమండలి సభ్యులు ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి అన్నారు.గురువారం




ఎకనామిక్స్ విభాగ సెమినార్‌హాల్లో నూతన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.కార్యక్రమానికి ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కడిమి మధుబాబు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా హాజరైన ఆచార్య స్వరూపరాణి మాట్లాడుతూ చదువుతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలన్నారు. స్నేహభావంతో మెలిగి,వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవాలని సూచించారు. ఆచార్య మధుబాబు మాట్లాడుతూ వర్సిటీ ప్రాంగణంలో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్య పరిశోధన అంశాల్లో పట్టుసాధించాలని సూచించారు.అంతర్జాతీయ సంస్థలైన ప్రపంచబ్యాంక్,అంతర్జాతీయ కార్మిక సంస్థ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఇండియన్ ఎకనామిక్స్ గ్రోత్ వంటి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు.విభాగం సీనియర్ అధ్యాపకులు ఆచార్య సిఎస్ఎన్ రాజు,అధ్యాపకులు డాక్టర్ కె.మహేంద్రకుమార్,డాక్టర్ నంబూరు బాబు,డాక్టరో పి.శ్యాంసన్ తదితరుల ఉపన్యాసించారు.అనంతరంవిద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్లు అందజేశారు.

## టిడిపి నేతల ఆత్మీయ సమావేశం

గుంటూరు, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : ఒక్క ఓటు మిస్ కానివ్వొద్దు,గుంటూరు పశ్చిమ టిడిపి నాయకుల ఆత్మీయ పరిచయ కార్యక్రమంలో డాక్టర్ పెమ్మసాని,పశ్చిమ అభ్యర్థులకు మెజార్టీ ఇచ్చేదె కోవెలమూడి రవీంద్ర(నాని) రాబోయే ఎన్నికల్లో ఏ ఒక్క ఓటును మిస్ కానివ్వద్దు,ఒక్క ఓటు కూడా ప్రత్యర్థికి పడకుండా కాపాడుకుందాం అని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని అన్నారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నేతలతో డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆత్మీయ పరిచయ కార్యక్రమం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో గురువారం జరిగింది.ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గానికి నాయకులు ఎంతమంది మారినా,పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కార్యకర్తలకు,నాయకులకు,పశ్చిమ నియోజకవర్గ కలియుగ కర్ణుడైన నానికి ఆయన మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.అదేవిధంగా గుంటూరు వెస్ట్ నియోజకవర్గానికి దాదాపు రెండు దశాబ్దాలకు పైగా నాని ఎన్నో సేవలు చేశారన్నారు.ఆయనతోపాటు కార్యకర్తలు ఉమ్మడిగా పనిచేసి గెలిపించినా సరే ఓ నాయకుడు పార్టీని మోసం చేసి వెళ్ళారని,అయినా




సరే నేటికి ఈ నియోజకవర్గ బాధ్యతలను వదిలిపెట్టకుండా నాని పనిచేస్తున్నారన్నారు.ఒక వ్యక్తి తన జీవితంలో 30-35ఏళ్ళ సమయంలోనే ఎదగడం,విజయాలు సాధించడం వంటివి చేయగలరని,అంతటి విలువైన సమయాన్ని కూడా పార్టీకి వెచ్చించి కష్టపడ్డ వ్యక్తి నాని అని కొనియాడారు. వెస్ట్ టిడిపి ఇన్‌చార్జ్ కోవెలమూడి రవీంద్ర(నాని) మాట్లాడుతూ మానవత్వం,సేవ విలువ తెలిసిన పెమ్మసాని లాంటి వ్యక్తులు రాజకీయాల్లోనికి రావడం చాలా అరుదుగా చూస్తుంటామని అన్నారు.మరో 48రోజులు ఎన్నికలకు సమయం ఉందని,వాడ వాడల్లో,వీధి వీధినా కార్యకర్తలు తిరిగి పనిచేసి తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి దోహదపడాలని కోరారు.అనాదిగా గుంటూరు వెస్ట్ లో టిడిపికి మెజార్టీ ఇసు _ వస్తున్నామని,ఈసారి కూడా చంద్రశేఖర్‌కు మెజార్టీ అందించి విజయతీరాలకు నడిపించాలని కార్యకర్తలకు సూచించారు.అనంతరం తాడికొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్, టిడిపి టౌన్ ఆధ్యక్షులు దేగల ప్రభాకర్, తెలుగు యువత అధ్యక్షుడు రాయపాటి సాయికృష్ణ,మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి,క్రిస్టియన్,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని తదితరులు పాల్గొన్నారు.

## 'అంబేడ్కర్ విగ్రహ సాధనలో గోళ్ళమూడి కృషి'

గుంటూరు విద్య, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : 125అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహ స్థాపన కార్యరూపం దాల్చడంలో డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు కృషి ఎనలేనిదని మాజీ మంత్రి,ఎమ్మెల్సీ డొక్కామాణిక్యవరప్రసాద్ అన్నారు.స్థానిక రెవెన్యూ కళ్యాణమండపంలో డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ అంశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని



అభినందిస్తూ కృతజ్ఞతాంజలి సభ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డొక్కామాణిక్య వరప్రసాద్ హాజరైమాట్లాడారు.డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ రాజసుందం బాబు విద్యార్థి దశనుండే ఉద్యమ స్ఫూర్తిని కలిగి ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకున్నారని ఆయన దళిత వర్గాల ఎస్సీ,ఎస్టీ అత్యాచార బాధితులకు నష్టపరిహారం ఇప్పించడం లోనూ ప్రభుత్వంతో ఉద్యమించడం లోనూ ఆయన ఎనలేని ఉద్యమస్ఫూర్తిని అందిపుచ్చుకున్నారన్నారు.డాక్టర్ రాజసుందర్‌బాబు మాట్లాడుతూ త్వరలోనే మేధో మదన రౌండ్ టేబుల్ సమావేశాలను జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో నిర్వహించడానికి ఆలోచన చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డొక్కా చేతుల మీదుగా వివిధప్రజాసంఘాల నేతృత్వంలో రాజసుందరబాబుకు ఘన రీతిలో సత్కారం గావించారు.కార్యక్రమంలో అన్నవరపు కిషోర్,వేముల భారతి,మద్దు ప్రేమజ్యోతి బాబు,డొక్కా జారి _,తిపా _బత్తిన గోవింద్,భీమ్‌సేన్ సేవాదళ్ అధ్యక్షులు నల్లపు నీలాంబరం,భారత్ సమాజ్‌పార్టీ అధ్యక్షులు మంచాల జోసెఫ్,సామాజిక సేవకుడు గుంటూరు పరిశుద్ధరావు పాల్గొన్నారు.

## 'కరెన్సీపై అంబేడ్కర్ చిత్రాన్ని ముద్రించాలి'

గుంటూరు విద్య, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : కరెన్సీలోని ఏదో ఒకనోటుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని ఆంధ్ర ఎమ్మార్పిఎస్ జాతీయ



వ్యవస్థాపక అధ్యక్షులు,అంబేడ్కర్ ఆశయ సాధన సమితి జాతీయ అధ్యక్షులు కాల్వరవి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇదే అంశంపై నగరంలోని అంబేడ్కర్ భవన్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్రఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్,ఇండియా ప్రజాబంద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రంజిత్,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్, పలువురు దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట కాల్వ రవి కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని కోరుతూ దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా మీడియాతో కాల్వరవి మాట్లాడుతూ,ఇండియన్ కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ చిత్రపటాన్ని ముద్రించేవరకు తమ పోరాటం ఆగదని స్పష్టంచేశారు.రానున్న ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు కూడా వారి మేనిఫెస్టోలో భారత కరెన్సీపై చిత్రపటం ముద్రించే అంశాన్ని చేర్చాలని అలాంటి పార్టీలనే బలపరచాలని కాల్వ రవి ఈ సందర్భంగా దీక్షా శిబిరానికి విచ్చేసిన ప్రజలు ఉద్దేశించి మాట్లాడారు.

## నేడు మిర్చియార్డులో ఉచిత మెగా ఆయుష్ వైద్యశిబిరం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : ఆయుష్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయుర్వేదం,హోమియోపతి,యూనాని వైద్య విధానాలతో కూడిన మెగా ఉచిత వైద్య శిబిరం



శుక్రవారం మిర్చియార్డులోని రైతు వైద్యశాల్లో ఉదయం 7నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వమించనున్నట్లు జిల్లా వైసీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు, నేషనల్ లివర్ అండ్ గ్యాస్ట్రో హాస్పటల్ డైరెక్టర్,గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ వై.షేక్,ఆయుర్వేద డాక్టర్ చక్రధర్ తెలిపారు.మిర్చియార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ సహకారంతో నిర్వహించే ఈ క్యాంపులో సుమారు 500మందికి పరీక్షల చేసి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# గుంటూరు వార్త

## 'ప్రత్తిపాటి' తనయుడు శరత్ అరెస్టు...

# పేటలో భగ్గుమన్న తెదేపా శ్రేణులు



పత్తిపాటి శరత్

చిలకలూరిపేట,ఫిబ్రవరి29,ప్రభాతవార్త: మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌బాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ టిడిపి శ్రేణులు ప్రత్తిపాటి నివాసం వద్ద ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పెద్దఎత్తున ప్రత్తిపాటి నివాసంనుంచి పార్టీ శ్రేణులు ప్రదర్శనగా



శరత్ అరెస్ట్‌కు నిరసనగా ఆందోళన చేస్తున్న టిడిపి శ్రేణులు



జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి జగన్ గడ్డిబొమ్మను దగ్ధం చేస్తున్న టిడిపి శ్రేణులు

బయలుదేరి జాతీయ రహదారిపై ముఖ్య మంత్రి దిష్టిబొమ్మను దగ్గం చేశారు. ఈ సందర్భంగా వారు ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం,దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ముఖ్య మంత్రి సలహామీదనే అదికారులు శరత్‌పై అక్రమ కేసుపెట్టి అదుపులోకి తీసుకున్నారని అన్నారు. వారు చెప్పే కంపెనీకి శరత్‌బాబుకి కానీ,ప్రత్తిపాటి కుటుంబ సభ్యులకు కానీ సంబంధంలేదని వారెవరూ దానిలో డైరక్టర్లుగా కానీ, షేర్ హోల్డర్స్‌గా లేరని టిడిపి నాయకులు ఈ సందర్భంగా వివరించారు. వెంటనే శరత్‌బాబుపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ అరెస్ట్‌ను మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు,తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావులు ఖండిస్తూ ఈ ప్రభుత్వం అభివృద్ధి చేయడం చేతకాక తప్పుడు కేసులు పెట్టి వేదిస్తుందని అన్నారు. ఎన్నికేసులు పెట్టినా ఎన్నివేదింపులకు గురిచేసినా మా నాయకులు భయపడరని, న్యాయపరంగా అన్ని కేసులు ఎదుర్కొంటామని వారు వివరించారు. రాబోయే ఎన్నికలలో ప్రత్తిపాటిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ఈ సందర్భంగా వివరించారు.



జాతీయ రహదారిపై ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న టిడిపి శ్రేణులు

## దిగజారుడు రాజకీయాలతో అక్రమ కేసులు పెడుతున్న జగన్ : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఫిబ్రవరి29,ప్రభాతవార్త: ఓటమి భయం నిలువెల్లా కమ్మేసిన ముఖ్యమంత్రి జగన్ రోజు రోజుకు మరింత దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. గురువారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ క్షేత్రంలో నేరుగా ఎదుర్కోలేక తనకు అలవాటైన తప్పుడు కేసులతో ప్రత్యర్థులపై వేదింపులకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసు పెట్టిన కంపెనీలో డైరక్టర్‌గా కానీ కనీసం షేర్ హోల్డర్‌గా లేని తన కుమారుడు శరత్‌పై కక్షతో జిఎస్‌టి ఎగవేతల ఉల్లంఘన కేసులు పెట్టడమే అందుకు తార్కాణమని ప్రత్తిపాటి నిప్పులు చెరిగారు. కంపెనీలో లేని, కంపెనీలతో సంబందంలేని వ్యక్తికి, జిఎస్టీ ఎగవేతలకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. గతంలోనూ ఇలాగనే బురదచల్లాలని చూశారని అన్నారు.



వివరాలు మెయిన్‌లో

## వివిఐటిలో ఎథికల్ హ్యాకింగ్ పై వర్క్‌షాప్



పెదకాకాని,ఫిబ్రవరి29ప్రభాతవార్త: వివిఐటి కళాశాలలోని ఐఈఈఈ విద్యార్థి విభాగం అధ్వర్యంలో రెండురోజులపాటు ఎథికల్యాకింగ్ పై వర్క్‌షాప్ నిర్వహించారు.ఈకార్యక్రమంలో విద్యార్థులకు వివిధరకాల హ్యాకింగ్ టూల్స్పై సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్ షేక్.ప్రేమ్ నజీర్ చే అవగాహన కల్పించారు. ఈసందర్భంగా నజీర్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు ఎథికల్ హ్యాకింగ్,ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ గురించి తెలుసుకోవడంలో సహాయపడుతుందని అన్నారు. హానికరంజరకకుండా భద్రతను పరిరక్షించడానికి ఈఎథికల్ హ్యాకింగ్ విధానాన్ని అవలంభిస్తారని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్.వై.మల్లిఖార్జునరెడ్డి,కె.గిరిబాబు,సిఐడి విభాగాధిపతి ఎమ్.ఆర్.ఎన్.ఠాగూర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తులసి సీడ్స్‌తో ఎంఓయు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : వర్సిటీలోని ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడిస్ విభాగం 3అవగాహన ఒప్పందాలను చేసుకొంది.గురువారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ సమక్షంలో ఎం.ఓ.యు లు జరిగాయి.తులసీ సీడ్స్ తరుపున మేనేజింగ్ డైరెక్టర్ తులసీ యోగేష్ చంద్ర ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.మరో ఒప్పందంలో



చైతన్య ప్యాకేజస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తులసీ రామచంద్ర ప్రభు, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కరుణలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.మూడవ ఎంఓయు మద్ది లక్ష్మయ్య గ్రూప్‌ఆఫ్ కంపెనీస్ తో జరిగింది.కంపెనీ అధినేత మద్ది వేంకటేశ్వరరావు ఏఎన్‌యు రిజిస్ట్రార్ ఆచార్య కరుణలు ఎంఓయు పత్రాలను మార్చుకున్నారు.ఒకేరోజు ఒకే విభాగం మూడు సంస్థలతో ఈ ఎంఓయులు చేసుకోవడంచాలా గొప్ప విషయమని ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ అన్నారు.గడిచిన కొద్ది రోజుల్లో దాదాపు6సంస్థలతో ఐబిఎస్ విభాగం విద్యార్థులకు ఉపాది అవకాశాలు కల్పించే దృష్టితో వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలకు కుదుర్చుకోవడంసంతోషించ దగ్గ విషయమని విభాగాధిపతి ఆచార్య వి.చంద్రశేఖర్‌రావును అభినందించారు.ఈ సందర్భంలో వర్సిటీ మాజీ పాలకమండలి సభ్యులు మహాత్మాగాంధీ కళాశాల వ్యవస్థాపకుల ఆచార్య డి.ఎ.ఆర్.సుబ్రహ్మణ్యం,రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి,కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్‌విభాగం డీన్ ఆచార్య నాగరాజు, పాల్గొన్నారు.

## రోబోటిక్స్ పై కార్యశాల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : వర్సిటీలోని డాక్టర్ వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మార్చి 30,31తేదీల్లో రోబోటిక్స్‌పై కార్యశాల నిర్వహిస్తున్నట్లు ఇంజనీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ ఈ.శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ మేరకు గురువారం ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా



శ్రీనివాసరెడ్డి మాటా _డుతూ రోబోటిక్స్ తయారీపై విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు.వర్సిటీలో రోబోటిక్స్ క్లబ్ ఏర్పాటుచేసి దాని ద్వారా విద్యార్థులకు రోబోటిక్స్ పై శిక్షణ ఇస్తామన్నారు. త్వరలో రోబోటిక్స్ పరుగుపందెం నిర్వహిస్తామని తెలిపారు. ఐఈఈఈ రోబోటిక్స్ సొసైటీ నిర్వాహకులతో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య అధ్యాపకులు పాల్గొన్నారు

## 'సైన్స్‌తోనే సమాజ సమాజ మనుగడ'

గుంటూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త: సైన్స్‌తోనే సమాజ మనుగడ సాధ్యమవుతుందని బాలకుటీర్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎన్ మంగాదేవి అన్నారు.. శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్, చేతన చౌడవరంలో సైన్స్‌దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. బాలకుటీర్ సిఏఓ



దుర్గారఘురామ్, ప్రిన్సిపాల్స్ ఎండి నస్రీన్,మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, డీన్ లక్ష్మీప్రసన్న, ఉపాధాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు వడ్డెర్లు దూరం'

గుంటూరు విద్య, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : వడ్డెర రాజకీయ చైతన్య సభ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అరండల్‌పేటలోని ఓ హోటల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రముఖ వడ్డెర నాయకులు పాల్గొన్నారు.ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీలు వడ్డెర్ల రాజకీయ ప్రాధాన్యతపై వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవుళ్ళ మురళీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో దాదాపుగా 30లక్షల జనాభా కలిగి రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక



ఓటర్లు కలిగిన అనంతపురం ఉమ్మడి జిల్లా పుట్టపర్తి హిందూపురం పార్లమెంట్‌స్థానం మరియు గుంటూరు ఉమ్మడి జిల్లాలోని నరసరావుపేట పార్లమెంట్ స్థానం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నెల్లూరు జిల్లా కావలి స్థానాలను వడ్డెలకు కేటాయించాలని తెలుగుదేశం పార్టీని కోరారు.ఆ దిశగా తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారని,వడ్డెర్లకు తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత కల్పించే దిశగా అడుగులు వేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.బత్తుల వెంకటేష్,వడ్డెర పోరాట హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవుళ్ళ వెంకట్,డిఎస్పీ వేణుగోపాల్,మల్లెల జయరామ్,దేవుళ్ళ మల్లికార్జునరావు,చల్లా పులా _రావు,పల్లపు జయ చంద్రమోహన్,ఆలేరు వడ్డె నాగేంద్ర,వేముల రాంబాబు,వేముల శివ,బత్తుల దుర్గారావు,బత్తుల బసవకుమార్,ప్రముఖ వడ్డెర సంఘం నాయకులు ఇళ్ళ బ్రహ్మయ్య,కాకినాడ వర్మ,తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర గొప్పది : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : సమాజ అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర గొప్పదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే గోపిరెడ్డిని పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం



మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆయనను నూతన కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన చిన్ని శ్రీనివాసరావును అభినందించారు. వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలోనూ, నియోజకవర్గంలోనూ ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆర్యవైశ్యులకు రాజకీయ రంగంలోనూ తగిన ప్రోత్సాహకాన్ని అందించారన్నారు. మంత్రివర్గంలోనూ వారికి అవకాశం కల్పించారని గుర్తు చేశారు. అదే విధంగా నరసరావుపేటలో పూడా ఛైర్మన్‌గా మిట్టపల్లి రమేష్‌కు అవకాశం కల్పించామని గుర్తు చేశారు. అదే విధంగా మహంకాళి అమ్మవారి ఆలయ ఛైర్మన్‌గా విఎస్‌పి సాంబశివరావు, మార్కెట్‌యార్డు పదవులలోనూ, కోటప్పకొండ అభివృద్ధి కమిటీలోనూ ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రభుత్వశాఖల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## 'ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఉద్యమించాలి'

గుంటూరు విద్య, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : దళిత జాతి మొత్తానికి చెందాల్సిన ఎస్సీ రిజర్వేషన్‌లు ఒక్క మాదిగలకే 12శాతం కావాలనే ఎస్సీ వర్గీకరణ నినాదం స్వార్థం,కుట్రపూరితమని,ఉద్యమం చేపట్టిన ఎమ్మార్పిఎస్‌కు వ్యతిరేకంగా గట్టిగా గళం వినిపించాలని మాల,మాల ఉపకులాల ప్రజలకు మాలమహానాడు ఇండియన్ నేషనల్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వి.ఎల్.రాజు పిలుపునిచ్చారు.తెలంగాణలో మాలల కన్నా..మాదిగ కుల జనాభా ఎక్కువ శాతం ఉన్నారనే అసత్య ప్రచారాని తెలంగాణలోని మాల ఉపకులాల ప్రజలు తిప్పికొట్టాలన్నారు .దేశంలోనూ.. తెలంగాణ..ఏపిలోనూ దళితజాతిని అణచివేయాలని కుట్రతో ఎమ్మార్పిఎస్ ను మనువాద పాలకపార్టీలు కాషాయ మాఫియా పెంచి పోషించాయని ఆరోపణలు చేశారు.ఎస్సీ కులాలను వర్గీకరణ పేరుతో సామాజికంగా విభజన చేసి శాశ్వతంగా శత్రువులుగా మార్చడానికి నరేంద్ర మోడీ,రేవంత్‌రెడ్డి సర్కారులు పూనుకున్నాయని విమర్శలు చేశారు.వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణా కాంగ్రెస్ పార్టీలోని అద్దంకి దయాకర్ వంటి మాల ద్రోహుల చేత ప్రకటనలు ఇప్పిస్తున్నారని ఇలాంటి జాతి దొంగలపట్ల మాల జాతి అప్రమత్తంగా ఉండాలన్నారు.కాంగ్రెస్,బిజేపి,బిఆర్ఎస్,వైసీపీ,టిడిపిలోని మాల ప్రజాప్రతిధులు,పార్టీ నేతలంతా వర్గీకరణ వ్యతిరేకంగా బలమైన గళం వినిపించాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణ కు అనుకూలంగా తీర్పు రాబట్టడానికి మోడీ సర్కార్ ప్రయత్నం తీవ్రతరం చేశారన్నారు.

## పఠాన్ చినసత్తార్‌ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి రూ10వేల ఆర్థికసాయం



చిలకలూరిపేట,ఫిబ్రవరి29, ప్రభాతవార్త: పట్టణంలో పలు దినపత్రికలను ప్రజలకు చేరవేస్తూ సేవలు అందిస్తున్న చిన్నం వెంకట్రావు కుమారుడు సాయి ధర్మగణేష్ ఇంజనీరింగ్‌చదువు నిమిత్తం గురువారం పఠాన్ చినసత్తార్‌ఖాన్ ట్రస్ట్ తరుపున రూ10వేలు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్ పఠాన్ యూసఫ్‌ఖాన్ విద్యార్థి సాయి ధర్మగణేష్‌కు అందచేశారు.ఈ కార్యక్రమంలో యూసఫ్‌ఖాన్ మిత్రబృందం ఆరాధ్యుల రామకృష్ణ, గట్టా రమేష్‌లు పాల్గొన్నారు.

## నారాయణమూర్తికి ప్రత్తిపాటి వెంకటకుమారి పరామర్శ



చిలకలూరిపేట,ఫిబ్రవరి29,ప్రభాతవార్త: ప్రముఖ కళాసంస్థ కళాసదస్సు అధ్యక్షులు, చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ భర్త కందిమళ్ల నారాయణమూర్తి ఇటీవల అనారోగ్యానికి గురిఅయ్యారు.విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి సతీమణి ప్రత్తిపాటి వెంకటకుమారి గురువారం వారి నివాసానికి వెళ్లి నారాయణమూర్తిని పరామర్శించారు.

## ప్రజల ఆకాంక్షలు, అవసరాలను తీర్చగల సత్తా జనసేన, టిడిపికే ఉంది: బాలాజీ



చిలకలూరిపేట,ఫిబ్రవరి29,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, అవసరాలను తీర్చగలసత్తా జనసేన,టిడిపికే ఉందని ప్రతి ఒక్కరూ దీనినే విశ్వసిస్తున్నారని, జనసేన సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. గురువారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో తాడేపల్లి గూడెంలో నిర్వహించిన జెండా మహసభ విజయవంతం కావటమే ఇందుకు నిదర్శనం అని బాలాజీ తెలిపారు. ఈ సభ చరిత్రలో నిలిచిపోతుందని, వైసిపి ప్రభుత్వంపై ప్రజలలో పెల్లుబికిన ఆగ్రహ జ్వాలలు ఈ సభలో సుస్పష్టంగా కనిపించాయని తెలిపారు. ఈ పొత్తుకు ప్రజల ఆశీర్వాదాలు మెండుగా ఉన్నాయన్న విషయం సభ విజయవంతం కావడంతో తేలిపోయిందని అన్నారు. 24 సీట్లతో ఏకీభవించండి లేదా వైసిపికి వెళ్లిపోండి అనే పేరుతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విడుదల చేసినట్లు ఒక లేఖను అధికార పార్టీ నాయకులు సోషల్ మీడియాలో సర్కులేట్ చేస్తున్నారని, ఇది ఫేక్ అని, వైసిపి వారి కుట్ర అని ఆయన పేర్కొన్నారు.

## ఏయంజి ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష

చిలకలూరిపేట,ఫిబ్రవరి29,ప్రభాతవార్త: జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏయంజి ఇండియా డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి పర్యవేక్షణలో 3జిల్లాల పరిధిలో టాలెంట్ టెస్ట్‌ను గురువారం నిర్వహించారు. ఈ టెస్ట్‌లో పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాలలోని వివిధ పాఠశాలలకు చెందిన 960మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను 3 విభాలుగా నిర్వహించారు. 8,9



తరగుతుల విద్యార్థులను సీనియర్స్‌గాను, 6,7 తరగతుల విద్యార్థులను జూనియర్స్‌గాను, 4,5 తరగతుల విద్యార్థులను సబ్‌జూనియర్స్‌గా విభజించి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా చిలకలూరిపేట మండల విద్యాశాఖాధికారి కె లక్ష్మి, పండరీపురం రోటరిక్లబ్ అధ్యక్షుడు అంకమ్మ చౌదరి, సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ప్రభాకరరెడ్డి, చిలకలూరిపేట రోటరిక్లబ్ మాజీ అధ్యక్షులు తోటకూర వేంకటనారాయణ పాల్గొని బహుమతులు అందచేశారు. ఈ బహుమతి ప్రధానోత్సవ సభలో ఏయంజి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎ కృపాదానం విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూజెండ్ల మండలంలో వైకాపాకు గట్టిదెబ్బ!


### జడ్పీటిసి రామయ్య రాజీనామా: జీవీని కలిసిన వైనం



నూజెండ్ల,ఫిబ్రవరి29,ప్రభాతవార్త: మండలంలో అధికార పార్టీకి పెద్ద షాక్ తగిలింది. వైకాపాకు చెందిన మండల జెడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్య దంపతులు వైకాపాకు రాజీనామా చేశారు. త్వరలో తెదేపాలో చేరనున్నట్లు సమాచారం. గురువారం ఈ మేరకు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. వైకాపాలో సరైన గౌరవం దక్కలేదన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యవహరిస్తున్న ఒంటెద్దు పోకడలు నచ్చక రాజీనామా చేసినట్లు తెలియజేశారు. త్వరలో టిడిపిలో చేరనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జీ.వీ ఆంజనేయులు ఆయన సతీమణి లీలావతిలు జెడ్పిటిసి దంపతులకు సాదర స్వాగతం పలికారు. రాష్ట్రంలో అభివృద్ధి చెందాలంటే తెదేపా అధికారంలోకి రావాలని చెప్పారు.

వైకాపాకు నేతలు దూరం: వైకాపాకు చెందిన ముఖ్య నేతలు పార్టీకి రాజీనామాలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో వైకాపాకు అండగా ఉన్న నూజెండ్ల మండల నాయకులు ఈ సారి దూరంగానే ఉండేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు ప్రధాన కారణంగా ఎమ్మెల్యే బొల్లా ఒంటెద్దు పోకడలని చెబుతున్నారు. మొదటి నుంచి పార్టీలో కొనసాగుతున్న నాయకులకు సరైన ప్రాధాన్యత ఇవ్వకుండా చులకనగా చూస్తున్నారని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

### కుప్పం ద్రావిడ యూనివర్శిటి స్టాండింగ్ కౌన్సిల్ పదవికి రాజీనామా.



వినుకొండ,ఫిబ్రవరి29,ప్రభాతవార్త: కుప్పం ద్రావిడ యూనివర్శిటి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా 2023 నియమితులైన మండలంలోని పెదకంచర్ల గ్రామానికి చెందిన న్యాయవాది ముత్తినేని కోటేశ్వరరావు తన పదవికి రాజీనామా చేశారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఇటీవల వైకాపాకు రాజీనామా చేయడంతో అందుకు సంఘీభావంగా తన కౌన్సిల్ సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అడ్వకేట్ జనరల్‌కు రాజీనామా పత్రం అందజేయడం జరిగిందని చెప్పారు. ముత్తినేని కోటేశ్వరరావు గతంలో ఏపీ టిడ్కో స్టాండింగ్ కౌన్సిల్, జిల్లా, మండల పరిషత్, గ్రామ పంచాయితీలకు కౌన్సిల్‌గా కూడా విధులు నిర్వహించారు.

## దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన



వినుకొండ,ఫిబ్రవరి29,ప్రభాతవార్త: శావల్యాపురం మండలం కారుమంచి గ్రామంలో శ్రీ సీతారామస్వామి దేవాలయం పుఃనప్రతిష్ట కార్యక్రమం గురువారం జరిగింది. వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే మండలంలోని శివాపురం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో స్వామివారిని దర్శించు కున్నారు.

## బాల్యవివాహాల నియంత్రణపై అవగాహన ర్యాలీ

నూజెండ్ల,ఫిబ్రవరి29,ప్రభాతవార్త: బాల్య వివాహాలు చేయడంతోపాటు ప్రోత్సహించడం కూడా నేరమని ఎంపిపి జయరామిరెడ్డి అన్నారు. ఈ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సిడిపివో అనురాధ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వివాహానికి బాలికకు 18, బాలురకు 21 ఏళ్ళు వయసు ్ నిండి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడివో వీరభద్రాచారి, సూపర్‌వైజర్లు విన్యాసమ్మ, నాగరాజు కుమారి, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

యడ్లపాడు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండవీడు గిరిదుర్గం పై పునర్నిరా ్మణం చేసిన ప్రాచీన అలయమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవం దేవాదాయ శాఖ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టా





మహోత్సవాలకు ముఖ్యఅతిధిగా రాష్ట్ర వైద్య అరోగ్య శాఖా మాత్యులు విడదల రజని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు అశీర్వచనం అందజేసారు. అనంతరం కొండపై అభివృద్ధికి సంబంధించిన శిలాఫలకాన్ని అవిష్కరించారు. దేవాలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ఏర్పాటు, గరుడ అల్వార్ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అటవీశాఖ అధికారి ఎన్ రామచంద్రరావు, దేవాదాయ శాఖ డిప్యూటి కమీషనర్ మహేశ్వరరెడ్డి, పురావస్తు శాఖ ఏడి కే నరసింహ నాయుడు, దేవాదాయ శాఖ డీఈఓ తుమ్మ సత్యనారాయణ, ఈవో చెన్నుపాటి శివయ్య, గ్రామ సర్పంచ్ ఎంవి సుబ్బారావు, జాకీర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్తిపాటి శరత్ అరెస్ట్ అక్రమం : టిడిపి

నరసరావుపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : పత్తిపాటి శరత్ అరెస్ట్ అక్రమమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్ష్యసాధింపులో భాగంగానే ప్రభుత్వం ఇందుకు పాల్పడిందన్నారు. ఏ కంపెనీలోనూ డైరెక్టర్‌గా, షేర్ హోల్డర్‌గా లేనటువంటి శరత్‌ను జిఎస్‌టితో ముడిపెట్టడం శోచనీయమన్నారు. పోలీసులు తీసుకెళ్ళారో...ప్రైవేట్ వ్యక్తులు తీసుకెళ్ళారో అర్ధం కాకుండా రహస్యంగా ఎందుకు అరెస్ట్ చేశారన్నారు. చిలకలూరిపేటలో ప్రత్తిపాటి పుల్లారావు విజయం ఖాయమని నిర్ణయించుకున్నాక అధికారపార్టీ ఇటువంటి కుట్రలు చేస్తుందన్నారు. పత్తిపాటికి చిలకలూరిపేటలో నియోజకవర్గంలో ప్రజలలో ఆదరణ పెరుగుతుందన్నారు. కుట్ర రాజకీయాలను ఎదుర్కొంటామని, శరత్‌ను తక్షణమే విడుదల చేయాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు.

## సిఎంపై పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలు దారుణం : ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని అత్యంత నీచంగా జనసేన పార్టీ నాయకుడు పవన్‌కళ్యాణ్ తనకు నాల్గవ పెళ్ళాంగా రావాలని మాట్లాడటాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని 23వ వార్డులో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి పార్టీ సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఇళ్ళ స్థలాలు, పెన్షన్లు, వివిధ పథకాలు వస్తున్నాయా రావడం లేదా అని ఆరా తీశారు. ఎవరికైనా పథకాలు ఆలస్యమైతే స్థానిక సచివాలయాన్ని, వార్డు వాలంటీర్లును, నేరుగా తమ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ కనీస మానవత్వం, రాజకీయ విలువలు లేని పవన్‌కళ్యాణ్ ఇష్టానుసారంగా బూతులు మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొట్టడం దుర్మార్గమన్నారు. చంద్రబాబునాయుడు ప్యాకేజీకి అమ్ముడుపోయి 24 సీట్లు తీసుకొని తమ సొంత సామాజికవర్గమైన కాపులను పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని మోసం చేసిన వ్యక్తి పవన్‌కళ్యాణ్ అన్నారు. పార్టీ కోసం, ఆయన కోసం ఆస్తులు అమ్ముకున్న జనసేన నాయకులు బలవన్మరణానికి పాల్పడతామంటూ శోకసంద్రంలో ఉన్నవారిని పట్టించుకోకుండా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలంటూ మీటింగ్‌లు పెట్టి ఊగిపోవడం ఆయనకే సాధ్యమైందన్నారు. ఏ నాడో ప్రజలు మర్చిపోయి వదిలివేసిన టిడిపిని భుజాన వేసుకొని మోస్తున్న పవన్‌కళ్యాణ్‌కు, చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు రసూల్, పార్టీ నాయకులు పూనూరి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

నరసరావుపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : మండలంలోని అల్లూరివారిపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం గురువారం ముగిసింది. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎ.సరళాదేవి ఆధ్వర్యంలో ఓటు గురించి అవగాహన కల్పించారు. ఏడు రోజులుగా వివిధ అంశాలపై గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించామని వారు తెలిపారు. ధర్మాన్ని కాపాడేందుకు ఓటు ఒక మార్గమన్నారు. తప్పకుండా అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ప్రలోభాలకు లొంగిపోకుండా నిజాయితీగా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ పెద్దలు పనాల్గొన్నారు.

## కలిసికట్టుగా ఉంటూ అభివృద్ధికి కృషి చేయాలి: వెంకట్రామిరెడ్డి

మాచర్ల, ఫిబ్రవరి 29 ప్రభాతవార్తః పాలకులు, అధికారులు కలిసికట్టుగా ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో వెల్దుర్తి ఎంపీపీగా గురువారం అలుగుమల్లి సంజీవరెడ్డి



బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైసీపీ హయాంలోనే రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. అనంతరం ఎంపీపీ సంజీవరెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

### రాయవరం సర్పంచ్‌గా కుమారి రామ్మోహనరావు బాధ్యతల స్వీకారం



మాచర్ల, ఫిబ్రవరి 29 ప్రభాతవార్తః మండలంలోని రాయవరం సర్పంచ్‌గా నాగెండ్ల కుమారి రామ్మోహనరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ని దుశ్శాలువలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## ఇష్టంతో చదివితే అద్భుతాలు సాధించవచ్చు : కలెక్టర్



నరసరావుపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : విద్యార్థులు ఇష్టంతో చదివితే అద్భుతాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. గురువారం స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో రిబర్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంటర్ ప్రైనూర్‌షిప్ స్కిల్స్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ లక్ష్యసాధనలో సబ్జెక్ట్‌పై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ప్రస్తుతం ఉన్న నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందుబాటులో ఉన్నటువంటి వివిధ అంశాలను పరిగణలోకి తీసుకొని ముందుకు వెళ్ళాలన్నారు. ఐఏఎస్ సాధించాలనే లక్ష్యాన్ని ఇష్టంతో చదవడం వలనే తాను కలెక్టర్ కాగలిగానని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు, సమస్యలు ఉన్నా లక్ష్యసాధనలో వెనకడుగు వేయలేదని తెలిపారు. 8వ తరగతి చదువుతున్న సమయంలో పాఠశాలకు వచ్చిన కలెక్టర్‌ను ప్రభావితం అయినట్లు కలెక్టర్ శివశంకర్ తెలిపారు. ఎవరైనా ఏదైనా తలచుకుంటే దానిని సాధించడం కొద్దిగా ఆలస్యమైనా సాధ్యమవుతుందన్నారు. గ్రూప్-2 అధికారిగా ఉంటూ సివిల్ పరీక్షలకు సన్నద్ధం అయినట్లు తెలిపారు. సివిల్స్ తొలి ప్రయత్నంలో మెకానికల్ ఇంజనీరింగ్ ఆప్షన్‌తో రాశానని తెలిపారు. మూడవ ప్రయత్నంలో సివిల్స్‌లో ఉత్తీర్ణత సాధించానని ఐఏఎస్ అవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ వివిధ అంశాలను తెలిపి పలు సూచనలను చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ హరి, అధ్యక్షులు జయరాజ్, ప్రిన్సిపాల్ శ్రీనివాసకుమార్‌లు పాల్గొన్నారు.

## ఆర్డీవోను కలిసిన రెడ్‌క్రాస్ ప్రతినిధులు



నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : రెడ్‌క్రాస్ పల్నాడు జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు బత్తుల మురళీ తదితరులు గురువారం ఆర్డీవో పి.సరోజినిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కార్యాలయంలో ఆర్డీవోకు పూలమాలలు, శాలువా, బొకేలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా సంస్థ పల్నాడు జిల్లాలో నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను తెలియజేశారు. ముఖ్యంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న బ్లడ్ బ్యాంక్ గురించి ఆర్డీవోకు వివరాలు తెలియజేశారు. అదే విధంగా కార్యాలయ ఆవరణలో ఉన్న రెడ్‌క్రాస్ భవన హద్దులను సర్వేయర్‌తో కొలతలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరోజిని మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను అభినందించారు.

### ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో సైన్స్ ప్రదర్శన



నరసరావుపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో గురువారం వైజ్ఞానిక ప్రదర్శనను పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ దివి శేషసాయి అధ్యక్షత వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏవీ రామలింగారెడ్డి, పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. పాఠశాలలో సైన్స్ దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగిందని ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ తెలిపారు. పాఠశాల వైస్ ఛైర్మన్ పల్లబోతుల మురళీబాబు మాట్లాడుతూ సైన్స్ మోడల్ ప్రాజెక్ట్‌లను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. ఎస్.కె.జిలానీమాలిక్, వై.చంద్రబాబు, విశ్వనాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### మైనార్టీ ఉద్యోగులకు సత్కారం



నరసరావుపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : ముస్లిం మైనార్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక సమావేశ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ షాదీఖానాలో ప్రభుత్వశాఖలలో పని చేస్తున్న ముస్లిం పెద్దలకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. అదే విధంగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నవారితో పాటు పదవీవిరమణ చేసినవారికి సైతం సత్కారం ఏర్పాటు చేసి వారిని గౌరవించుకోవడం అభినందనీయమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి, ప్రభుత్వానికి మైనార్టీలు కొండంత అండ అని తెలిపారు. మైనార్టీలకు దివంగత సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు. మైనార్టీలపై వై.ఎస్.తో పాటు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఎంతో అనుబంధం ఉందన్నారు. వారి కుటుంబం మైనార్టీలతో కలిసి నడుస్తుందన్నారు. పేద మైనార్టీల జీవితాలలో రిజర్వేషన్ల ద్వారా వెలుగులు నింపిన ఘనత వై.ఎస్.కుటుంబానికే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో మైనార్టీల పక్షపాతి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలోనూ మైనార్టీలకు పెద్దపీత వేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేలుగా, ఎం.పి.లుగా, మంత్రివర్గంలోనూ ముస్లింలకు సిఎం జగన్ అవకాశాలను కల్పించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్‌యాదవ్‌లను ఘనంగా సత్కరించారు.

### మహంకాళి అమ్మవారి దేవాలయ పునర్నిర్మాణ పనులకు రూ.3 లక్షలు విలువైన రాతి స్తంభం బహూకరణ

నరసరావుపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయ పునర్ నిర్మాణ పనులకు రూ.3 లక్షల విలువ చేసే రాతి స్తంభాన్ని విరాళంగా దాతలు అందజేశారు. వివరాలను ఆలయ కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి, ఛైర్మన్ కొత్త సాంబశివరావులు గురువారం తెలియజేశారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారులు జిల్లా ప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు రూ.3 లక్షల విలువ కలిగిన రాతి స్తంభాన్ని విరాళంగా సమర్పించారని తెలిపారు. దాతలను ఛైర్మన్ కొత్త సాంబశివరావు, కాకుమాను బదరీనారాయణ, ఆత్మకూరి రాజేంద్రప్రసాద్, కాళీ కృష్ణ తదితరులు ఈ సందర్భంగా సత్కరించారు. అమ్మవారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ పునర్ నిర్మాణ పనులకు విరాళాలు అందజేసే భక్తులకు, దాతలకు 80 జి సెక్షన్ కింద పన్ను మినహాయింపు లభిస్తుందని ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి తెలియజేశారు.

## ఈశ్వర్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

నరసరావుపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. రిబర్టీ ఫౌండేషన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివరాలను కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్ చెకప్, కళ్ళ పరీక్షలు, రక్తదాన కార్యక్రమాలను కళాశాలలో ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. తమ విద్యార్థులు సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడు ముందుంటారని తెలియజేశారు. డాక్టర్ హరి, జయరాజ్, డాక్టర్ ప్రిన్స్, కళ్యాణ్ తదితరులు మాట్లాడుతూ కంటి వైద్య పరీక్షలు, బ్లడ్ డొనేషన్ క్యాంప్ విజయవంతమైనట్లు తెలిపారు. విద్యార్థులకు రక్తగ్రూప్‌ను గుర్తించడం ద్వారా అత్యవసర సమయాలలో రక్తం అవసరమైన వారికి ప్రాణదానం చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు, గంగాధర్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు ఉద్యోగ విరమణ వీడ్కోలు



నరసరావుపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆత్మీయ వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు జి.మీరావలి, పి.వెంకటేశ్వర్లు, శ్రీహరి తదితరులను సత్కరించారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విమరణ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వస్తుందన్నారు. ప్రజలకు సేవలు అందిస్తూ ఉద్యోగ విరమణ పొందడం కొంత బాధగా ఉంటుందన్నారు. పోలీస్‌శాఖలో ఉన్నత సేవలు అందించిన అధికారులు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రాఘవేంద్ర, రామచంద్రరాజు, డిఎస్పీ జి.ఎం.గాంధీ, సి.ఐ. ప్రభాకర్, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

### జనసేన, టిడిపి బహిరంగ సభ విజయవంతం: నాగోతు

నకరికల్లు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : తెలుగుదేశం, జనసేన పార్టీలు బుధవారం నిర్వహించిన బహిరంగ సభ సూపర్ హిట్ అయ్యిందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. గురువారం తన కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. తాడేపల్లి గూడెం సభతో వైకాపా ప్రభుత్వానికి ఓటమి భయం పెరిగిందన్నారు. ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు తోడుగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కలిసి రావడం సంతోషమన్నారు.

# పిన్నెల్లి సోదరులకు అబద్ధాలు పరిపాటి

**-నిసిగ్గుగా 307 కేసులు**
**-నేతలు, కార్యకర్తలు సంయమనం పాటించాలి**
**-నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి**



మాచర్ల, ఫిబ్రవరి 29 ప్రభాతవార్తః పిన్నెల్లి సోదరులకు అబద్ధాలు మాట్లాడడం పరిపాటిగా మారిందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం జెండాచెట్టు వద్ద జరిగిన ఘర్షణకు సంబంధించి ఎమ్మెల్యే పీఆర్కే ఓ పథకం ప్రకారం టీడీపీ నేతలపై కేసులు పెట్టిస్తున్నారన్నారు. ఘర్షణకు ఎటువంటి సంబంధం లేని మా పార్టీ నేతలు కేశవరెడ్డి, గురవారెడ్డి, మురళీపై అక్రమంగా కేసులు బనాయించారన్నారు. వైసీపీ నేతలు వలసలు పెరిగిపోయాయని, వలసల నివారణకు గొడవల్లో ఇరికిస్తున్నారని చెప్పారు. తమ పార్టీ నేతలపై నిసిగ్గుగా 307 కేసులు పెడుతున్నారన్నారు. ఘర్షణ సమయంలో కర్రలు, కత్తులు రాడ్లతో వచ్చిందెవరు అని ప్రశ్నించారు. తమ పార్టీ నేతల చేతుల్లో కర్రలు, కత్తులు ఉన్నాయేమో నిరూపించాలన్నారు. బురద జల్లడం, దాడులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. టీడీపీ నేతలు ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. అధికార పార్టీ నేతలు పోలీస్‌శాఖ కళ్లకు గంతలు కడుతున్నారని మండిపడ్డారు. పోలీసులు నిజాలు తెలుసుకొని వ్యవహరించాలన్నారు. 20 యేళ్ల క్రితం జరిగిన హత్యలు గురించి మాట్లాడుతున్నారని, ఇరువురు ముస్లింలను హత్య చేసింది మీరు కాదా అంటూ ఎమ్మెల్యే పీఆర్కేను ఉద్దేశించి అన్నారు. వైసీపీ నేతలు అహింసా మూర్తులా అంటూ ఎద్దేవా చేశారు. అన్నిటిని చూస్తూ మౌనంగా ఊరుకోమని హెచ్చరించారు. జెండాచెట్టు ఘర్షణలో బాధ్యులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఒక వాలంటీరు, కౌన్సిలర్ భర్త దాడులకు దిగారన్నారు. పోలీసులు నిజాయితీతో వ్యవహరించాలన్నారు. టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు సంయమనం పాటించాలన్నారు. రానున్న రోజులు చాలా కీలకమన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి పార్టీని గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో పెద్ద సైకోగా జగన్ ఉంటే ఇక్కడ పీఆర్కే పిల్ల సైకోలా మారాడన్నారు. ఈయన అరాచకాలను చూస్తుంటే జగన్‌కే కాస్త బెటర్‌గా అనిపిస్తోందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. జనసేన నేతలు బూసా రామాంజినేయులు, పులి హరి, తోటకూర శ్రీనివాసరావు, గుండెబోయిన సాంబశివరావు, గంధం మల్లయ్య, కేసానుపల్లి కృష్ణబాబు, వెంకటరమణ, మదీనా, లాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోండి : ఎమ్మెల్యే కాసు

గురజాల, ఫిబ్రవరి 29 ప్రభాతవార్తః వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అధికారులకు సూచించారు.





గురువారం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌తో కలిసి బుగ్గవాగు రిజర్వాయర్‌ను సందర్శించారు. అనంతరం దూబచెరువను సందర్శించి ఆహ్లాదకరమైన వాతావరణానికి సంతోషించారు. వాకింగ్ ట్రాక్, జిమ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ బడేజాని, కొమ్మినేని వెంకటేశ్వరరావు, బుజ్జి, మన్నెం ప్రసాద్, కౌన్సిలర్ కుక్కమూడి అనిల్, బండి రవి, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు తదితరులు పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే కాసు సమక్షంలో పలువురు మహిళలు వైసీపీలో చేరారు.

### ఆరోగ్యకేంద్ర భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పిఆర్కే

దుర్గి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : ముటుకూరులో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల భవనాలను మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. కోటి67లక్షల రూపాయలతో నిర్మించిన భవనాలను ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన రామకృష్ణారెడ్డికి పార్టీ



శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యారంగానికి పెద్దపీట వేసి పేదలకు అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉంచిందన్నారు. నూతన భవనాలతో పాటు పిహెచ్‌సిలో సిబ్బంది కొరత లేకుండా చర్యలు చేపడుతుందన్నారు. జగనన్న ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అనేక సంక్షేమపథకాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, గ్రామ సర్పంచ్ లింగా నాసరయ్య, వైసిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, ఎగటీల బుచ్చిబాబు, కటకం గోపాల్, చల్లా శ్రీనివాసరావు, గంగవరపు వెంకటరెడ్డి, సుబ్రమణ్యం, వెంకటరెడ్డి, పలువురు వైసిపి నాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### వరికపూడిసెల నిర్మాణానికి నిధులు కేటాయించాలి



దుర్గి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : వరికపూడిసెల నిర్మాణానికి నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని వరికపూడిసెల జలసాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం దుర్గిలో జలసాధన సమితి సమావేశం జరిగింది. మాచర్ల, వినుకొండ, గురజాల, యర్రగొండా పాలెం నియోజకవర్గాలకు త్రాగు, సాగునీటిని అందించే వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఏ పార్టీ అధికారం చేపట్టినా వరికపూడిసెల ప్రాజెక్టును ప్రారంభిస్తామని లిఖితపూర్వకమైన స్పష్టమైన హామిని ఇచ్చిన పార్టీకే పూర్తి మద్ధతు ఉంటుందన్నారు. స్పష్టమైన హామి ఇవ్వకపోతే తమ సమితి తరపున పోటీ చేస్తామన్నారు. అనేకసార్లు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించలేదని, వెంటనే నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. సమావేశంలో పల్నాటిశ్రీను, బత్తుల వీరయ్య, పులిమెల రూబేను, షేక్.మస్తాన్‌వలి, కోటానాయక్, శివయ్య, హనుమంతునాయక్, జానయ్య, వనిగండ్ల నాసరయ్య, ప్రసాద్, రాంజినాయక్, మూర్తి, అమరేశ్వరరావు, అమ్మోరయ్య తదితరులు పాల్గొన్నారు.

### బ్రహ్మారెడ్డికి ఘనస్వాగతం



దుర్గి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : దుర్గికి చెందిన మేకల రామారావు గృహంలో జరిగిన జన్మదిన వేడుకల్లో మాచర్ల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. బ్రహ్మారెడ్డి రాకతో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులతో కలసి కార్యక్రమానికి హాజరైన బ్రహ్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు. కారంపూడి నుంచి వస్తున్న బ్రహ్మారెడ్డిని ధర్మవరం అడ్డరోడ్డు నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు.

### సచివాలయాల వ్యవస్థ ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలు: పిఆర్కే

కారంపూడి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: గ్రామాలలో ప్రజలకు సచివాలయాల ద్వారానే మెరుగైన సేవలు అందుతున్నాయని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నరమాలపాడు గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని



ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యమ్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు, సచివాలయాల ద్వారానే అందించడం జరుగుతుందని తెలిపారు. సచివాలయాల్లో అర్హత కలిగిన సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వారి ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండ్లకుంట వెంకటేశ్వరరెడ్డి, బుర్రి రామగురవయ్య, రామడుగు సైదారావు, సీతారామయ్య, యాకసిరి తిరుపతిరావు, కిరణ్, సత్యనారాయణ, ఎంపీటీసీ చేపూరి భవాని, ఎంపీపీ సావిత్రి అల్లయ్య, జడ్పీటీసీ షేక్ షఫి, మండల పార్టీ కన్వీనరు కొంగర సుబ్రహ్మణ్యం, కొమ్ము చంద్రశేఖర్, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి బొల్నేడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం





కారంపూడి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబల కల్యాణ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. కల్యాణ మహోత్సవంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి కల్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. తెదేపా కార్యకర్తలు దేవస్థాన అర్చకులు ఘనస్వాగతం పలికారు. దేవాలయంలో పూజలు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కల్యాణ మహోత్సవంలో పలువురు దంపతులు పాల్గొన్నారు.

## తాడేపల్లి గూడెం సభతో తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది: కన్నా

సత్తెనపల్లి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : తాడేపల్లి గూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక పార్టీ



కార్యాలయంలో గురువారం కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమన్నారు. టిడిపి, జనసేన పార్టీలు చేతులు కలిపింది రాష్ట్ర భవిష్యత్తు కోసమని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి అన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలన్నారు. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారని, తూర్పు గోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైకాపా ఎమ్మెల్సీ అనంత్‌బాబు హత్య చేసి ఆ మృతదేహాన్ని వారి ఇంటికి డోర్ డెలివరీ చేశారన్నారు. టిడిపి అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదలకు రూ.5లకే అన్నం పెడితే జగన్‌మోహన్‌రెడ్డి వాటిని మూసి వేయించారని విమర్శించారు. కరోనా సమయంలో ఫేస్ మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడు సుధాకర్‌ను మానసికంగా వికలాంగుడిగా ముద్ర వేసి చంపారన్నారు. అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమవిహారం వైకాపా వేధింపులు తాళలేక పారిపోయాడన్నారు. పులివెందులలో జగన్‌రెడ్డికి ఓటమి తప్పదని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.

### గోగులపాడులో కన్నా పర్యటన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : మండలంలోని గోగులపాడు గ్రామంలో టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కన్నా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహాశక్తి పేరుతో తల్లికి వందనం పథకం ద్వారా రూ.15 వేలు బిడ్డలను చదివించేందుకు ఇస్తామన్నారు. వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు సూర్య రామకోటిరెడ్డి, మాజీ సర్పంచ్ వేదుల పురపు పూర్ణచంద్రరావు, జమ్మలమూడి కిష్టయ్య, తన్నీరు శ్రీనివాసరావు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వివాహ వేడుకకు హాజరైన కన్నా



సత్తెనపల్లి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : పట్టణంలోని వెంకటేశ్వర గ్రాండ్ నందు గురువారం మారెళ్ళ వారి వివాహ మహోత్సవానికి టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### భక్తాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



సత్తెనపల్లి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : పట్టణంలోని అరకాలీల బజారులో వేంచేసియున్న భక్తాంజనేయస్వామి ఆలయ 24వ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అదే విధంగా హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకస్వామి విజయ నరసింహాచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## టిడిపిలోకి పలు కుటుంబాలు చేరిక



సత్తెనపల్లి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : సత్తెనపల్లి మండలంలోని భీమవరం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పది కుటుంబాలు తెలుగుదేశంపార్టీలో చేరాయి. నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. పార్టీ చేరినవారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. జొన్నలగడ్డ గురవయ్య, బొజ్జా కాంతారావు, బండారు నాగరాజు, గురవయ్య, వెంకట్రావు, ప్రభుదాసు, మార్క్, ఏలియా, జయరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### సత్యనారాయణస్వామికి పూజలు



సత్తెనపల్లి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : పట్టణంలోని రఘురాంనగర్ నందు గల బండారుపల్లి నరసింహారావు నూతన గృహప్రవేశ వేడుకల్లో టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. సత్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కన్నా వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### పల్స్‌పోలియో 100 శాతం లక్ష్యాలను సాధించాలి



కొల్లిపర, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: పల్స్ పోలియో చుక్కలు 100 శాతం వేసి లక్ష్యాలను సాధించాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మీసుధ మాట్లాడుతూ మండల పరిధిలోని అర్హులైన 0-5 సంవత్సరముల పిల్లలకు (2832) పోలియో చుక్కలు వేయుటకు 26 పోలియో బూత్‌లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మార్చి నెల 3 వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సమావేశంలో తహశీల్దార్ ఎన్.శ్రీనివాసులు, ఎంపీడీఓ ఆర్.దేవసేనకుమారి, ఎంఇఓ సాల్మన్‌రాజు, వైద్యసిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొని పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### మార్చి 1 నుండి 3 వ తేదీ వరకు జరిగే నిరాహారదీక్షలను జయప్రదం చేయాలి



కొల్లిపర, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: దుగ్గిరాల మండలంలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో పసుపు కాలిపోయి నష్టం జరిగిన బాధిత పసుపు రైతుల ఆధ్వర్యంలో దుగ్గిరాల తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే రిలే నిరాహార దీక్షల కార్యక్రమంలో పసుపు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ములకా శివసాంబిరెడ్డి కోరారు. గురువారం వల్లభాపురం పేరంటాలమ్మ గడి వద్ద శివసాంబిరెడ్డి రైతులతో మాట్లాడుతూ మార్చి 1 నుండి 3 వ తేదీ వరకు జరిగే రిలే నిరాహారదీక్షలను శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు ప్రారంభిస్తారన్నారు. డిల్లీ రైతుల పోరాట స్ఫూర్తితో పసుపు రైతులు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో రావాలని కోరారు. లంకిరెడ్డి నాగేశ్వరరెడ్డి ,తాడిబోయిన సురేష్‌బాబు, కూసం శ్రీనివాసరెడ్డి, వంగా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కొల్లిపర ఎంపీడీఓగా దేవసేనకుమారి



కొల్లిపర, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: కొల్లిపర మండలం ఎంపీడీఓగా ఆర్.దేవసేనకుమారి గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలంలో పనిచేస్తున్న దేవసేనకుమారి కొల్లిపర బదిలీపై వచ్చారు. రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలంలో మెదటి బదిలీ చేసినందున ఎన్నికల కమీషన్ అభ్యర్థన మేరకు మరలా తిరిగి బాపట్ల పార్లమెంట్ పరిధిలో కాకుండా గుంటూరు పార్లమెంట్ పరిధిలో తెనాలి నియోజకవర్గం కొల్లిపర మండలం బదిలీ చేసారు. ప్రస్తుతం కొల్లిపరలో విధులు నిర్వహిస్తున్న విష్ణుప్రసాద్‌ను వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండలం బదిలీ చేసినట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసారు.

### అజెండాలోని 27 అంశాలు ఏకగ్రీవంగా ఆమోదం



రేపల్లె, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : పురపాలక సంఘం అభివృద్ధికి 47.40లక్షలతో ఎజెండాలోని వివిధ పనులకు కేటాయించటం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగా అన్నారు. గురువారం స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ హాలులో అత్యవసర సమావేశం చైర్‌పర్సన్ కట్టామంగా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎజెండాలోని 27 అంశాలను పొందుపరచటం జరిగిందన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో పది సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయటానికి రూ.5లక్షలను కేటాయించటం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల సందర్భంగా పట్టణంలోని వివిధ పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు ర్యాంప్‌లను ఏర్పాటు చేసేందుకు రూ.5లక్షలను కేటాయించటం జరిగిందన్నారు. ఎజెండాలోని 27 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. నూతనంగా మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలుచేపట్టిన బి.ఆర్.శేషాద్రిని కౌన్సిల్ సభ్యులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ప్రశాంత్‌కుమార్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

### అరాచక పాలనపై టిడిపి-జనసేన యుద్ధం

రేపల్లె, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : వైసిపి అరాచక పాలనను తరిమికొట్టేందుకు టిడిపి-జనసేన పార్టీలు యుద్ధం ప్రకటించాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని15,16 వార్డులలో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి సూపర్‌సిక్స్ కరప్రతాలను అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో వైసిపి దొంగలపై టిడిపి-జనసేన సైనికులు పోరు సాగించారని తెలిపారు. టిడిపి నాయకులు జిపి రామారావు, తాతా ఏడుకొండలు, జనసేన పార్టీ అధ్యక్షులు రాచంశెట్టిమహేష్, టిడిపి నాయకులు వెనిగండ్లసుబ్రమణ్యం, గొట్టిపాటి మహేష్, దేవగిరి రవి, నరసింహరావు పాల్గొన్నారు.

### చౌడయ్యపాలెం ఎస్ఐగా రాజ్యలక్ష్మి బాధ్యతల స్వీకారం



రేపల్లె, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : రేపల్లె నియోజకవర్గంలోని రేపల్లె రూరల్ మండలం చౌడయ్యపాలెం పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్సై గారపాటి రాజ్యలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వైయస్ఆర్‌సిపి ఇన్‌చార్జి డాక్టర్ ఈవూరి గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

### సైన్స్ దినోత్సవ వేడుకలు



రేపల్లె, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : విద్యార్థులలోని వైజ్ఞానిక శక్తిని వెలికితీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఎంతగానో ఉపయోగపడతాయని భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా బాష్యం పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులచే 110 రకాల భౌతికశాస్త్ర, జీవశాస్త్ర ప్రయోగాల నమోనాలను ప్రదర్శించారు జోనల్ అధికారి హృదయరాజు , లక్ష్మీ ప్రసన్న, సైన్స్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### వైకాపా నాయకులు టిడిపిలో చేరిక



పొన్నూరు, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: పట్టణ పరిధి, నిడబ్రోలు గ్రామానికి చెందిన పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి నరేంద్రకుమార్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిడుబ్రోలుకు చెందిన పైడిమాల మహేష్, చేబ్రోలు రవిచంద్, యాతాటి రమేష్, బంగి జీవరత్నం, బట్టు చార్లెస్, కత్తిబాబు, బొర్రా కిరణ్‌కుమార్, బొల్లెద్దు ప్రసాద్‌ల కుటుంబాలు పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాగర్లమూడి సుధీర్, పఠాన్ అహ్మద్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, గోగినేని సుభాష్, చేబ్రోలు కిషోర్, ఏసుపాదం, తిరుపతి రమేష్, మధుమాల సుభాష్ తదితరులున్నారు.

### ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి లక్ష్మీకుమారి

పొన్నూరు, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించిన అన్ని వసతులు, సౌకార్యలపై పరిశీలన చేస్తున్నట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి అనంత లక్ష్మీకుమారి చెప్పారు. స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయం(తహశీల్దార్)లో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించేందుకు అవసరమైన వసతులను పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం మునిసిపల్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని పరిశీలించారు. సబ్ ట్రెజరీ కార్యాలయంలో స్ట్రాంగ్ రూముకు అనుకూలంగా ఉంటుందా..?లేదా? అనే విషయాలను పరిశీలించారు.

### దాతల సహకారంతోనే దేవాలయాల అభివృద్ధి



పొన్నూరు, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: దాతలు సహకారంతోనే దేవాలయాల అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవాలయంలో దాతల సహకారంతో నూతనంగా రూ.18లక్షల అంచనాలతో నిర్మించిన కార్యాలయ భవనాన్ని, కళ్యాణకట్టను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, ఆయన సతీమణి లక్ష్మి సరస్వతి ప్రారంభించారు. అర్చకస్వాములు ముందుగా వివిధ రకాల పూజలు, విశేషార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేశానన్నారు. మళ్ళీ మన ప్రభుత్వం వస్తుంది కనుక పూర్తి చేస్తామన్నారు. దాతలు సహకారం, ప్రభుత్వ సహకారంతో సాక్షి శ్రీ భావనారాయణస్వామి, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కొఠారు వెంకటరమణ, మునిపల్లె సొసైటీ ఛైర్మన్ కోట శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, ఆకుల రామమోహన్, వట్టిప్రోలు రంగారావు, నాగసూరి ప్రతాప్, రావిపాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పొన్నూరు, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణ సింగ్‌కు ఎపిటిఎఫ్ తరపున వినతిపత్రాన్ని అందజేశారు. ఏపి ప్రభుత్వము ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర అనాసక్తి కనబరుస్తుందన్నారు. వీరికి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో మంజూరు చేయడం లేదన్నారు. సయ్యద్ చాంద్‌బాషా, ఎస్.విజయబాబు, జి.శివరామకృష్ణా, కెవి జోగేశ్వరరావు, ఎన్‌వి రత్నం, కె.ఆదినారాయణ, వర్ధన్, కె.విజయ్‌కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దేటమ్మ అమ్మవారికి నరేంద్రకుమార్ ప్రత్యేక పూజలు



పొన్నూరు, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: మండల పరధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో కొలువై ఉన్న పెద్దేటమ్మ తల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్,జ్యోతిర్మయి దంపతులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. నరేంద్రకుమార్ తొలి కార్యక్రమాన్ని పొన్నూరుకు ఈశాన్యంగా ఉన్న మామిళ్ళపల్లి గ్రామం నుంచే ప్రారంభిస్తారు. ఈ రోజు అత్యంత మహిమ గలిగిన రోజు కావడంతో పెద్దేటమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నారికేళములు సమర్పించి ఎన్నికల శంఖారావాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పర్యటించి బాబు షూరిటి-భవిష్యత్ గ్యారెంటి సూపర్ ఆరు పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగారు. గతంలో చేసిన తప్పు మళ్ళీ చేయవద్దంటూ ప్రజలను కోరారు. చిలంకూరి వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజి సాహెబ్, అహ్మద్‌ఖాన్, మొవ్వా వెంకటకృష్ణ, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఆలయ భూములు స్వాహా చేస్తున్నారు'



కారంపూడి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: అధికారాన్ని అడ్డు పెట్టుకొని దేవస్థాన భూములను స్వాహా చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్లకు విచ్చేసిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గానికి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రామకృష్ణారెడ్డి తాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఇప్పుడే గ్రామాల్లో బోర్లు అడుగంటిపోతున్నాయని తెలిపారు. సాగునీరు, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వీధివీధినా మాత్రం మద్యం షాపులు వెలిశాయని అన్నారు. మద్యం మీద పెట్టిన దృష్టి తాగునీటిపై ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. పవిత్రమైన నిదానంపాటి అమ్మవారి దేవాలయం వద్ద మంచినీరు కొనవలసిన దుస్థితి ఏర్పడిందని, మద్యం సీసాలు మాత్రం వెలకట్టి అమ్మకాలు జరుపుతున్నా అధికార పార్టీ నేతలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. మాచర్లలో చెన్నకేశవ స్వామి భూములు స్వాహా చేశారని, ఏ భూములను కూడా వదిలిపెట్టడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు మంచి పాలన అందిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు. రాక్షస పాలన నుంచి ప్రజలు విముక్తి చెందే సమయం దగ్గరలోనే ఉందని తెలిపారు. ఈ సమావేశంలో తెదేపా నేతలు కుర్రి శివారెడ్డి, కొంగర లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, కర్ణ అమరసైదారావు, పంగులూరి పుల్లయ్య, బొల్నేడి హరికృష్ణ, చప్పిడి రాము, పంగులూరి అంజయ్య, తండా మస్తాన్‌జాని, కటికల బాలకృష్ణ, రామావతు నాలుగునాయక్, బోల్నాడి శ్రీనివాసరావు, మాదల సత్యనారాయణ, జనసేన పార్టీ నాయకులు కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

01-3pg7exHMNWJQE.qxd:01-3pg7exHMNWJQE.qxd 01/01/01 9:23 AM Page 1



# ప్రత్తిపాటి కుమారుడు శరత్‌బాబు అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసన

## జాతీయ రహదారిపై ఆందోళన, సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు, గడ్డిబొమ్మ దహనం



శరత్ అరెస్టును నిరసిస్తూ జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి జగన్ గడ్డిబొమ్మను దగ్ధం చేస్తున్న టిడిపి శ్రేణులు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి29,ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌బాబును అక్రమంగా అరెస్టు చేశారంటూ టిడిపి శ్రేణులు ప్రత్తిపాటి నివాసం వద్ద ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పెద్దఎత్తున ప్రత్తిపాటి నివాసంనుంచి పార్టీ శ్రేణులు ప్రదర్శనగా బయలుదేరి జాతీయ రహదారిపై ముఖ్య మంత్రి దిష్టిబొమ్మను దగ్గం చేశారు. ఈ సందర్భంగా వారు ఇదేమిరాజ్యం, ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం,దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి సలహామీదనే అదికారులు శరత్‌పై అక్రమ కేసుపెట్టి అదుపులోకి తీసుకున్నారని అన్నారు. వారు చెప్పే కంపెనీకి శరత్‌బాబుకి కానీ,ప్రత్తిపాటి కుటుంబసభ్యులకు కానీ సంబందంలేదని వారెవరూ దానిలో డైరక్టర్లుగా కానీ, షేర్ హోల్డర్స్‌గా లేరని టిడిపి నాయకులు ఈ సందర్భంగా వివరించారు. వెంటనే శరత్‌బాబుపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ అరెస్ట్‌ను మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు,తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావులు ఖండిస్తూ ఈ ప్రభుత్వం అభివృద్ది చేయడం చేతకాక తప్పుడు కేసులు పెట్టి వేదిస్తుందని అన్నారు. ఎన్నికేసులు పెట్టినా ఎన్నివేదింపులకు గురిచేసినా మా నాయకులు భయపడరని, న్యాయపరంగా అన్ని కేసులు ఎదుర్కొంటామని వారు వివరించారు. రాబోయే ఎన్నికలలో ప్రత్తిపాటిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ఈ సందర్భంగా వివరించారు.



## పత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

**విజయవాడ,ఫిబ్రవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను గురువారం విజయవాడలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.జీఎస్టీ ఎగవేతకు పాల్పడ్డారన్న ఆరోపణలపై మాచవరం పోలీసు స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైంది.శరత్‌కు చెందిన అవెక్సా కంపెనీపై 2020లో ఐటీ దాడులు జరిగాయి.ఈ సందర్భంలో జీఎస్టీ విభాగం ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి మనిలాండరింగ్ ఆరోపణలు చేసింది,జీఎస్టీ విభాగం ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు నమోదు చేసారు.దీనిపై మాచవరం పోలీసులు విచారణనంతరం పత్తిపాటి శరత్‌ను అదుపులోకి తీసుకున్నారు..శరత్ హైదారాబాద్‌లోని బంజారా హిల్స్‌లో నివాసం ఉంటున్నారు.చిలకలూరి పేట టీడీపీ అభ్యర్థిగా ఉన్న పత్తిపాటి పుల్లారావు ఎన్నికల సమయంలో ఇబ్బంది పెట్టేందుకే ఇలాంటి చర్యలను ప్రభుత్వం చేపడుతున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.అధికార పార్టీ నేతలు పోలీసులతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు.పత్తిపాటి శరత్‌ను వెంటనే విడుదల చేయాలని టీడీపీ నేతలు డిమాండ్ ఇది అక్రమకేసు,రాజకీయ కుట్ర విజయవాడ పోలీసులు పన్ను ఎగవేత పేరిట అక్రమకేసులో తన కుమారుడు శరత్‌ను అరెస్ట్ చేయడం రాజకీయ కుట్రని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఆరోపించారు.తనకు కుమారుడికి ఏ కంపెనీలేదన్నారు.ఏ కంపెనీలేని తన కుమారుడిపై జీఎస్టీ ఎగవేత,మనిలాండరింగ్ ఆరోపణలు చేసారన్నారు.ఏ కంపెనీతోను తన కుమారుడికి లావాదేవిలు లేని తన కుమారుడికి జీఎస్టీ ఎగవేతతో సంబంధం ఏంటని పత్తిపాటి ప్రశ్నించారు.తక్షణం ఈ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేసారు.దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు.

# పవన్‌కి నాలుగో భార్య నాదెండ్ల

## - చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కి మొగుడు సిఎం జగన్

**మంత్రి అంబటి రాంబాబు**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** పవన్‌కి నాలుగో పెళ్ళాం నాదెండ్ల మనోహర్ అని , చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కి మొగుడు సీఎం జగన్ అని చంద్ర బాబు గెలవటమే కష్టం ఇక పవన్ కళ్యాణ్ ఎలా గెలుస్తాడని అగ్నికి వాయువు తోడైతే నాశనమేనని చంద్రబాబు చచ్చు సామెతలు చెప్పారంటూ మంత్రి అంబటి రాంబాబు చంద్రబాబు నాయుడు పవన్‌లపై ఘాటుగా వ్యాఖ్యానించారు. రాజమహేంద్రవరం సెల్టన్ టవర్‌లో జరిగిన మీడియా సమావేశంలో అంబటి రాంబాబు మాట్లాడుతూ నిన్న తాడేపల్లిగూడెంలో జరిగిన జనసేన టిడిపి కార్యక్రమం అట్టర్ ఫ్లాప్ అయ్యిందని ఎద్దేవా చేశారు. తాడేపల్లిలో జరిగిన సభ జెండాల సభ తప్పితే రాజకీయ సభ కాదని, పవన్‌కళ్యాణ్ రాజకీయాలకు పనికిరాని అసమర్దుడని తెలిపారు. జగన్మోహనరెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు లేని వాడు పవన్ అని తెలిపారు. నీ యొక్క నాలుగో పెళ్ళాం ఎవరో కాదు నాదెండ్ల మనోహర్. జగన్ మీ అందరికీ మొగుడని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుకి తెలుగుదేశం పార్టీకి పవర్ స్టార్లు కావాలి గాని మా వైఎస్సార్‌సిపి పార్టీ నాయకులకు ఏకైక స్టార్ జగనే. రహస్యంగా నీ జనసైనికులను అడుగు ఎవరు గొప్ప అని, వారి నుంచి వచ్చే సమాధానం జగన్.

చంద్రబాబు స్కిల్ స్కాం కేసులో జైలుకి వెళ్తే విలపించేశాడు మరి ముద్రగడను వేధించినప్పుడు పవన్‌కు బాధ వేయలేదా అని ప్రశ్నించారు. వంగవీటిని దారుణంగా హత్య చేసినప్పుడు నీకు బాధ కలగలేదా అని పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నించారు. మీరు ఎన్ని కుతంత్రాలు పన్నినా 2024లో వైఎస్సార్‌సిపి పార్టీ 175/175 సీట్లు గెలిచి మళ్ళీ జగన్‌ను సీఎం చేస్తారని హితభోధ చేశారు.

# వైఎస్సార్సీ నుండి టిడిపిలో చేరిన 50 కుటుంబాలు



అధికార వైఎస్ఆర్‌సిపి నుండి షేర్‌మహ్మద్‌పేట, చిల్లకల్లు గ్రామాలకు చెందిన కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులను టిడిపిలోకి స్వాగతిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు.

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** ఎన్నికల నగారా మోగే సమయం దగ్గరపడుతుండగా ప్రధాన రాజకీయపార్టీల వ్యూహ, ప్రతివ్యూహాలు క్రమక్రమంగా గ్రామ, గ్రామాన వేళ్ళూను కుంటున్నాయి. ఈక్రమంలో గురువారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలోకి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు చేరారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట అసెంబ్లీ ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధికార వైఎస్ఆర్‌సిపి నుండి జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన 50 కుటుంబాల కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులను టిడిపిలోకి స్వాగతించారు. వారికి పార్టీ కండువాలు కప్పి అభినందించారు. కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావుతోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. చంద్రబాబు, లోకేష్ నాయకత్వాన్ని నమ్ముతూ తిరిగి తెలుగుదేశం అధికారంలోకి రావాలని, జగ్గయ్యపేట నుండి రాజగోపాల్ భారీ మెజార్టీతో గెలవాలని తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తామని వారు వాగ్దానం చేశారు.

## నేడు ఎన్ఎస్‌పి కుడి కాల్వ ద్వారా ఏపీకీ మూడు టీఎంసీల నీటి విడుదల

**విజయవాడ,ఫిబ్రవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు మూడు టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కెఆర్ఎంబీ) అనుమతినిచ్చింది. సాగర్ కుడి కాల్వ హెడ్ రెగ్యూలేటర్ ద్వారా శుక్రవారం ఉదయం 11గంటలకు నీరు విడుదల చేయాలని నిర్ణయించింది. కెఆర్ఎంబీ అధికారుల సమక్షంలో నీటి విడుదల జరుగుతుందని ఇందుకు సంబంధించిన ఉత్తర్వులో బోర్డు పేర్కొంది. కుడి కాల్వ ఆయకట్టుకు ఇప్పుడు నీటి అవశ్యకత అధికంగా ఉన్న నేపథ్యంలో కెఆర్ఎంబీ నిర్ణయం ప్రయోజనకరంగా మారనున్నది

# జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలో వైద్యసేవలు, నాణ్యతా ప్రమాణాలు, పరిశుభ్రతల తనిఖీ



ప్రభుత్వవైద్యశాలను సందర్శించి, వివరాలు నమోదుచేసుకున్న కాయకల్ప్ అసెస్మెంట్ ప్రతినిధులు.

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలను కాయకల్ప్ అసెస్మెంట్ అధికారుల బృందం గురువారం ఆకస్మికంగా తనిఖీచేశారు. కాయకల్ప్ అసెస్మెంట్ రాష్ట్ర కన్సల్టెంట్ ఉఎన్‌డిపి ఎస్‌పిఓ డాక్టర్ జోషా అభిషేక్, విహెచ్‌ఎస్ఎన్‌సి కన్సల్టెంట్ సురేష్, జిల్లా క్వాలిటీ కంట్రోల్ నిపుణురాలు షీబా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆళ్ళ హరీష్ వారికి ఆసుపత్రిలో కొనసాగుతున్న సేవలు, అన్ని విభాగాల నిర్వహణ తీరుతెను న్నలు, జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి వివరించారు. వైద్యసేవలతోపాటు ఆసుపత్రిలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణం, నాణ్యతా ప్రమాణాల పాటింపు, రికార్డులను పరిశీలించిన అధికారుల బృందం సంతృప్తివ్యక్తంచేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో 2023-24 వరకు ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

**విజయవాడ,ఫిబ్రవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 2023-24 వరకు ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీని మాఫీ చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలో ఒకే విడత కింద వడ్డీ మాఫీ చేస్తున్నట్లు ఆదేశాలు ఇచ్చింది.2024 మార్చి 31లోపు పన్ను ఒకేసారి లేదా వాయిదాల్లో చెల్లిస్తేనే వడ్డీ మాఫీ వర్తిస్తుందని పేర్కొంది.

గతంలో వడ్డీ చెల్లించి ఉంటే పన్నుల్లో సర్దుబాటు చేస్తామని స్పష్టం చేసింది. కొవిడ్ వేళ ఇబ్బందులపై క్రెడాయి వంటి అసోషియేషన్లు విజ్ఞప్తుల మూరకు వడ్డీ మాఫీ చేస్తున్నట్లు పురపాలక ప్రత్యేక కార్యదర్శి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

దీని వలన ఆస్తిదారులకు మంచి ప్రయోజనం ఉంటుందని పురపాలక పట్టణాభివృద్ది శాఖ చెబుతుంది.

## శ్రీరేణుకాదేవి అమ్మవారికి పంచామృతాల అభిషేకం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** ప్రాణమున్న వారికి, పశుపక్షాదులు సైతం తలమీదుగా నీరు ప్రవహించేప్పుడు కన్నులు మూసుకోవటం సహజం. అయితే దేవాలయంలో గర్భాలయంలో గల అమ్మవారికి అభిషేకం జరుగుతున్నప్పుడు అమ్మవారు నేత్రాలు తెరుస్తూ, మూస్తూ దర్శనమిస్తున్న సంఘటన ఒకటి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో భక్తులను తన్మయంతో మంత్రముగ్దుల్ని చేస్తోంది. జగ్గయ్యపేట చెరువు బజారులో వేంచేసివున్న శ్రీరేణుకాదేవి అమ్మవారి ఆలయంలో 16 రోజుల క్రితం అత్యంత వైభవంగా జీవధ్వజ ప్రతిష్టను నిర్వహించారు. ప్రతిష్ట జరిగి పదహారు రోజులు పూర్తయిన సందర్భంగా వేదపండితులు, సా ్థనిక శ్రీకనకదుర్గమ్మవారి దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీస్వర్ణఅయ్యప్ప దీక్షితుల ఆధ్వర్యంలో గురువారం అమ్మవారిని పలు విధాలుగా అభిషేకాది అర్చనలు నిర్వహించారు.



# రూ.29కోట్లతో శివం టు శివం రోడ్డు

## రూ.4.5కోట్లతో ఆనకట్ట ఆధునీకరణ

### భూమి పూజలు జరిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో నభూతో అన్నట్లు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ నేపధ్యంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంలు ముఖ్యఅతిధులుగా హాజరై భూమి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు.వ్యాఖ్యాతగా గుమ్మడి బాలకృష్ణయ్య వ్యవహారించగా మరో ముఖ్యఅతిధిగా ఆర్‌టిసి వైస్ చైర్మెన్ మిద్దెల హరి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తాము చైర్మెన్‌గా బాధ్యతలు నిర్వహించిన రెండేళ్ళలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ముఖ్యంగా పురాతన ఆలయాలకు కొత్త రూపు రేఖలు దిద్దామన్నారు. అనుబంధ ఆలయాలను శోభాయమానంగా తీర్చి దిద్దామన్నారు. ఎందరో దాతలో ఆలయానికి వితరణలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకుఅ వకాశం కల్పించామని వివరించారు. యువ నాయకుడు శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి చొరవతో సుమారు రూ.200కోట్ల అభివృద్ధి పనులను నిర్వహించామన్నారు.

**అభివృద్ధి పనులకు భూమి పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టబోయే అభివృద్ధి పనులకు గురువారం శాస్త్రోక్తంగా, సాంప్రదాయబద్ధంగా వేదపండితుల వేద మంత్రాలను పఠిస్తుండగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి,ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం హాజరై నిర్వహించారు. ఎంతో కాలంగా ఓ కుటుంబం పరిపాలించినా సాధించలేని శివం టు శివం రోడ్డును రూ.29కోట్లతో చేపట్టారు. అలాగే స్వర్ణముఖి ఆనకట్ట ఎడమవైపు సుందరీకరణ ౦రెండవ దశ పనులను రూ.4.5కోట్లతో చేపట్టారు. ఇక కనకదుర్గమ్మ ఆలయ విస్తరణ అభివృద్ధి పనులను రూ.3.2కోట్లతో చేపట్టారు.ఈ పనులకు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

**అభివృద్ధియే అజెండాగా పరిపాలన:** శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకుమాట చెప్పి మడమ తిప్పటం తనకు అలవాటు లేదని శాసనసభ్యుడు వివరించారు. దేవాలయం,పట్టణం, నియోజకవర్గ అభివృద్ధియే అజెండాగా పనులు చేపడుతున్నామన్నారు. గతంలో పరిపాలించిన వారు పట్టించుకోని గిరిప్రదక్షణ రోడ్డును చేపట్టి పూర్తి చేసామన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ప్రజలు నచ్చే,మెచ్చే రీతిలో నిర్వహించామన్నారు.ఇక ప్రజలకు ఎల్ల వేళల్లో అందుబాటులో ఉంటూ పరిపాలన సాగించామన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉన్నామన్నారు. కరోనా కష్ట కాలంలో తాము ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రజల సంక్షేమానికి పాటుపడ్డామన్నారు.శ్మశానికి సంబంధించి పట్టణ వాసులు కోర్టులను కూడా ఆశ్రయించారన్నారు.కానీ తాను చొరవ చూపి నిర్మించామన్నారు. ఇక నిరుపేదలకు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పాతిక వేల ఇళ్ళను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించినఘనత ఈ నియోజకవర్గానికే దక్కిందన్నారు. ఇలా ఒకటా రెండా అని ఎంఎల్ఏ వివరించారు.పట్టణాభివృద్ధి దేవస్థానం అభివృద్ధి ఒకదానితో ఒకటి ముడిపడి ఉందన్నారు.ఈ సమావేశంలో బుజ్జిరెడ్డి,వడ్లతాంగాళ్ బాలాజి ప్రసాద్‌రెడ్డి బోర్డు సభ్యులు,ప్రత్యేకాహ్వానితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభకు ముందు రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి అక్బర్‌బాషా అందించిన శివతత్వం ప్రసంగం అందరిని ఆకట్టుకుంది.

# బాబు సభను విజయవంతం చేయండి

## ఏర్పాట్లను పరిశీలించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా టిడిపి నాయకులు

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త** మార్చి2వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సభను విజయవంతం చేసే దిశగా తెలుగుదేశం క్యాడర్ భారీ సన్నాహాలు చేస్తున్నారు. నెల్లూరు రూరల్ కనపర్తిపాడు వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి జిల్లా టీడీపీ నాయకులు సభ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి నారాయణ, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జిల్లా ముఖ్య నేతలు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామాకి కారణం ఆత్మగౌరవం లేని చోట ఎవరు ఉండలేరని అందుకనే ఆయన పార్టీకి రాజీనామా చేశారని చెప్పారు. వేమిరెడ్డి లాంటి మంచి వ్యక్తి సమాజానికి అవసరం, అలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండాలి. ప్రజలకి మంచి జరగాలంటే మంచి నాయకులు అవసరం కాబట్టి ఆయన్ని మా పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. మార్చి2వ తేదీ ఆంధ్ర రాష్ట్రంలోనే ఒక కొత్త వరవడి రానుంది అన్నారు. నెల్లూరు జిల్లా మొత్తం పదికి పది స్థానాలు టీడీపీ కైవసం చేసుకోనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, ఆ పార్టీలో విమడకే వేమిరెడ్డి లాంటి సౌమ్యుడు పార్టీకి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ఆయనతో పాటు జిల్లాలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మండల నాయకులు,

కార్పొరేటర్లు, కౌన్సిలర్లు చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకోనున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు, తాళ్లపాక అనురాధ, విజయ భాస్కర్‌రెడ్డి, దొడ్డపనేని రాజానాయుడు, పొత్తూరు శైలజ, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఖాదర్ భాషా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 'ప్రత్తిపాటి' కుమారుడి అక్రమ అరెస్టు ముమ్మాటికీ ప్రభుత్వ కక్షసాధింపు చర్యే: చంద్రబాబు

**అమరావతి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల వేళ జగన్ కక్షసాధింపు రాజకీయాలు మరింత తీవ్రమయ్యాయని, ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంతో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని టిడిపి నాయకులను వేధిస్తున్నారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌అక్రమ అరెస్టు అని అన్నారు.. శరత్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ద్వారా అక్రమ కేసులు పెట్టి టిడిపి నేతలను టార్గెట్ చేస్తున్నారని అన్నారు. ఎపిఎస్‌డిఆర్ఐ ఎందుకు ఏర్పడింది, దాని అసలు లక్ష్యాలేమిటి? మూడేళ్లుగా వాళ్లు పెట్టిన కేసులెన్ని? ఎవరిపై కేసులు పెట్టారు? అనే వివరాలు ప్రభుత్వం బయటపెట్టగలదా? అని నిలదీశారు. టిడిపి నేతలను వేధజంచటానికి సిఐడిని తన జేబు సంస్థఆ మార్చుకున్నట్టే, ఇపుడు ఎపిఎస్‌డిఆర్ఐ బెదిరింపులు, వేధింపులు తట్టుకోలేక వివిధ వర్గాల వ్యాపారులు కోర్టుకు వెళ్లింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

# వేదోక్తంగా దేవతామూర్తులకు పూజాదికాలు

## - రసమనోజ్ఞంగా కొనసాగుతున్న మహాశతావధానం



ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణకు జ్ఞాపిక అందజస్తున్న బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 29, ప్రభాత'వార్త' :** 2016 కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలగించిన 7 ఆలయాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సతీసమేతంగా పాల్గొని పున:ప్రారంభించారు. సీతమ్మవారి పాదాల వద్ద దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయం, సీతమ్మవారి పాదాలు, కృష్ణలంకలోని శ్రీ సీతారామలక్ష్మణ సమేత శ్రీ దాసాంజనేయ స్వామి వార్ల దేవస్థానం, తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రక్కన శ్రీ వీరబాబు దేవస్థానం, విజయవాడ గోసంరక్షణ సంఘంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, రథం సెంటర్ వద్ద బొడ్డుబొమ్మ, ఇంద్రకీలాద్రి తొలిమెట్టు వద్ద శ్రీ ఆంజనేయస్వామి, వినాయకస్వామివార్ల దేవాలయంలను ప్రారంభించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**- రసమనోజ్ఞంగా మహాశతావధానం :** 126 మంది పృశ్చకులతో ఏకకాలంలో వారడిగిన ప్రశ్నల పరంపరకు ఆశువుగా ఒకరి తర్వాత ఒకరికి సమాధానాలిస్తూ సాగుతున్న మహాశతావధానం గురువారం రసమనోజ్ఞంగా కొనసాగింది. మహాకవి అవధాన సరస్వతి పీఠాధీశుడు, బృహత్ ద్విసహస్రావధాని డా మాడుగుల నాగఫణి శర్మ పృశ్చకులందరికి ఇస్తున్న సమాధానాల పరంపర వీక్షకుల మన్ననలందుకుంది. గురువారం నాలుగోరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవదాయ శాఖ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన నిర్వహణలో విజయవాడ శ్రీ తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో డా మాడుగుల నాగఫణి శర్మ నేతృత్వంలో శ్రీ దుర్గాసాం దర్య్యల హరి మహాశతావధానం వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా మొత్తం 30 దత్తపదులు, 30 సమస్యలు, 30 వర్ణనలు, ఆశువులు, అప్రస్తుత ప్రసంగాలను డా మాడుగుల నాగఫణి శర్మ తనదైన విద్వత్తుతో అలవోకగా పూరిస్తూంటే ఆహుతులు కరతాళధ్వనులతో హర్షామోదాలు వెల్లడించారు. ఉదయం 9 గంటలకు దేవస్థానం వారి నాదస్వర విద్వాంసులతో కచేరితో వేదపాఠశాల విద్యార్థుల మంత్రోచ్ఛారణలతో ప్రారంభమై సారస్వత సమారాధనగా కొనసాగింది.

**- మహాశతావధానంలో పాల్గొన్న వివిపిలు:** ఈ మహాశతావధాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘునందనరావు, ఏపి ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఏపి గవర్నర్ జాయింట్ సెక్రటరి సూర్యప్రకాష్ తదితర ప్రముఖులు పాల్గొని ఆసాంతం కార్యక్రమాన్ని ఆస్వాదించారు. కార్యక్రమానంతరం శ్రీ అమ్మవారి కుంకుమ, ప్రసాదం అందజేశారు.

**- దుర్గమ్మ సేవలో చిలకలూరిపేట స్వామిజి :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మను గురువారం చిలకలూరిపేటకి చెందిన ఆదిపరాశక్తి అమ్మవారి దేవస్థానంకు చెందిన శ్రీశ్రీశ్రీ నిత్య విద్యానంద భారతీ స్వామి వారు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. తదుపరి స్వామిజి అనుగ్రహభాషణం చేశారు.

# ఒక్క నిమిషం ఆలస్యం.. ఆదిలాబాద్‌లో విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త నెట్‌వర్క్:** తెలంగాణ విద్యాశాఖ ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో ఒక్క నిమిషం ఆలస్యం నిబంధనను అమలుచేస్తూ ఉండటం ఒక విద్యార్థి ఆత్మహత్యకు దారితీసింది. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని మాంగుర్ల గ్రామానికి చెందిన టేకం శివకుమార్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తున్నాడు. బుధవారం టీఎస్ఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రానికి రెండు నిమిషాలు అలస్యంగా చేరుకున్నాడు. పరీక్ష హాలులోకి ప్రవేశించేందుకు సమయం ముగియడంతో గేట్లు మూసివేశారు. దీనితో పరీక్ష రాయలేకపోయానన్న మనోవేదనకు గురయ్యా డు. సాత్నాల ప్రాజెక్ట్ డ్యామ్ నుంచి నీటిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శివకుమార్ తన తండ్రికి సూసైడ్ లేఖ రాసినట్లు సమాచారం. నిమిషం నిబంధన కారణంగా పరీక్ష రాయలేక పోయానని, ఈ బాధ భరించలేక పోతున్నానని లేఖలో పేర్కొన్నాడు. నన్ను క్షమించండి నాన్న అంటూ తండ్రికి రాసిన లేఖలో పేర్కొన్నాడు. కాగా ఈ ఘటనపై ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మైనం భాస్కర్ మాట్లాడుతూ ఒక్క నిమిషం నిబంధన పేరుతో విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. శివకుమార్‌ది ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్యగా భావిస్తున్నట్లు చెప్పాడు. వెంటనే ఈ నిబంధనను ఎత్తివేసి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,



### ఇంటర్ సెకండియర్ పరీక్షలో ఒక మాల్‌ప్రాక్టీస్ కేసు

**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గురువారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలో కేవలం ఖమ్మంలో మాత్రమే ఒక మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయింది. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం జరిగిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షకు 97.13 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జరిగిన పరీక్షకు ఇంటర్ బోర్డు నుంచి జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు అధికారులు తెలిపారు. ఖమ్మంలో ఒకటి మాల్‌న ప్రాక్టీస్ కేసు నమోదైనట్టు అధికారులు తెలిపారు.

1-3pg5.qxd:1-3pg5.qxd 01/01/01 7:14 AM Page 1



# 'సందేశ్‌కాళీ' నిందితుడు షాజహాన్ షేక్ అరెస్టు



**పాట్నా, ఫిబ్రవరి 29:** సందేశ్ కాళీ.. పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సందర్భన్ అడవుల్లో ఉంది ప్రాంతం. అంతకు ముందు పెద్దగా ఎవరికీ పరిచయం లేని ఈ పేరు. గత కొన్ని రోజులుగా వార్తల్లో మార్మోగు తోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ నేత షాజహాన్ షేక్, అతడి అనుచరులు తమపై అకృత్యాలకు పాల్పడుతున్నారంటూ ఇక్కడి మహిళలు రోడ్డెక్కారు. దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన ఈకేసులో ఎట్టకేలకు ఈ నేతను పోలీసులు అరెస్టు చేశారు.
45 ఏళ్ల షాజహాన్ సందేశ్‌కాళీలో బలమైన నేత. ప్రస్తుతం ఈ ప్రాంత టిఎంసి విభాగ అధ్యక్షుడిగా ఉన్న ఆయన.. స్థానకంగా ఎంపీ, ఎమ్మెల్యే కంటే బాగా పాపులర్. 1999లో కూలీగా, కూరగాయల విక్రేతగా చిన్నచిన్న పనులు చేసుకుంటుడేవారు. ఆయన మామ మొస్లేమ్ షేక్ సిపిఎం నుంచి పంచాయత్ ప్రధాన్‌గా పని చేశారు. ఆయన అండతో 2003లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన షాజహాన్.. ఉత్తర 24 పరగణాల జిల్లాలో కీలక నేతగా ఎదిగారు. 2009 తర్వాత నుంచి రాష్ట్రంలో సిపిఎం వరుసగా ఓటమి పాలవు తున్నా ఈ ప్రాంతంలో మాత్రం షాజహాన్, ఆయన మామ పలుకుబడి మాత్రం తగ్గలేదు. ప్రభుత్వ పదవుల్లో కొనసాగుతూనే అనేక దందాలు, వ్యాపారాలు చేసేవారు. తన సిండికెట్లలో స్థానిక యువతకు ఉద్యోగా లిచ్చి వారిని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలప్పుడు స్థానికులకు ఆర్థికంగా సాయం చేసి పాపులారిటీ దక్కించుకున్నారు. 2013లో టిఎంసి పార్టీలో చేరిన షాజహాన్.. మాజీ మంత్రి జ్యోతిప్రియో మాలిక్‌కు దగ్గర య్యారు. పార్టీలో మంత్రులు, ఎమ్మెల్యేల కంటే ఈయనే బలమైన నేత అని కార్యకర్తలు చెబుతుంటారు.
రేషన్ కుంభకోణంలో మాలిక్ అరెస్టైన విషయం తెలిసిందే. ఇదే కేసులో ఇటీవల ఇడి అధికారులు షాజహాన్ ఇంటికి తనిఖీలకు వెళ్లగా వారిపై తన అనుచరులతో దాడి చేయించాడు. ఆ తర్వాత నుంచి కన్పించకుండా పోయారు. సందేశ్‌ఖాళీ దశబ్దాలపాటు బలమైన నేతగా ఎదిగిన షాజహాన్ అక్కడి ప్రజలు శాసించడం మొదలు పెట్టారు. స్థానికుల నుంచి భూములను లాక్కోవడం, ఇష్టాని పక్షంలో మహిళలపై లైంగిక దాడులకు పాల్పడటం వంటి ఆరోపణలు వచ్చాయి. రాజకీయంగా అతడి పలుకుబడి చూసి ఆయనపై ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. అయితే, ఇటీవల ఇడి దాడుల అనంతరం కొంతమంది మహిళలు షాజహాన్‌ను అరెస్టు చేయాలంటూ ఆందోళనలు చేపట్టారు. దీంతో ఈ దారుణాలు వెలుగులోకి వచ్చాయి.
ఇది కాస్తా దుమారం రేపడంతో కలకత్తా హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలో ఆయను పోలీసుల ఆయనను అరెస్టు చేశారు. రైతుల నుంచి బలవంతంగా భూములు స్వాధీనం చేసుకొని చేపల చెరువులు ఏర్పాటు చేయడం, మహిళలపై లైంగిక దాడులకు పాల్పడినట్లు ఆయనపై పలు అభియోగాలున్నాయి. దీంతో పాటు మరిన్ని కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నారు. ఇన్ని ఆరోపణలు వచ్చినా తృణమూల్ నాకత్వం పెద్దగా స్పందించలేదు. చివరకు హైకోర్టు గవర్నర్ ఆదేశాలతో అరెస్టు చేశారు.



## 'నేను మరీ యవ్వనంగా కనిపిస్తున్నానట!'

### వైద్య పరీక్షల తర్వాత బైడెన్ చమత్కారం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 29:** వయసురీత్యా వచ్చే ఆరోగ్య సమస్యలు అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు ఆటంకంగా మారాయి. అధ్యక్ష ఎన్నికల వేళ, తన ప్రత్యర్థి రిపబ్లికన్ పార్టీకి ప్రచారాస్త్రాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన యేడాదికొకసారి నిర్వహించే వైద్యపరీక్షలు చేయించుకున్నారు. తాను మరీ యవ్వనంగా కనిపిస్తున్నానని వైద్యులు ఆశ్చర్యపోయారంటూ ఈ సందర్భంగా చమత్కరించారు. వైద్యులు కూడా ఆయన ఫిట్‌గా ఉన్నట్లు వెల్లడించారు. 'ప్రెసిడెంట్ బైడెన్ ఆరోగ్యంగా, చురుగ్గా ఉన్నారు. అధ్యక్ష బాధ్యతలు విజయవంతంగా నిర్వహించడానికి కావాల్సిన దృఢత్వాన్ని కలిగి ఉన్నారు. కొత్తగా ఎలాంటి సమస్యలు బయట పడలేదు' అని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం వైట్‌హౌస్‌కు చేరుకున్న బైడెన్ మీడియాతో మాట్లాడారు. 'గత యేడాది మాదిరిగానే ఎలాంటి తేడాలేదు. నేను మరీ యవ్వనంగా కనిపిస్తున్నానని వారు అనుకుంటున్నారు' అని సరదాగా వ్యాఖ్యలు చేశారు. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల అమెరికా అధ్యక్షుడు బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఓ కీలక నివేదిక ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం విదితమే. 81 యేళ్ల వయసున్న బైడెన్‌కు జ్ఞాపకశక్తి చాలా 'మసక'గా ఉందని పేర్కొంది. జీవితంలోని కీలక సంఘటనలను కూడా ఆయన గుర్తుకు తెచ్చుకోలేకపోయారని తెలిపింది. కుమారుడు బ్యూ బైడెన్ ఎప్పుడు చనిపోయారనే విషయమూ జ్ఞప్తికి లేదని పేర్కొంది. ఉపాధ్యక్షుడిగా పనిచేసిన కాలం కూడా గుర్తులేదని తెలిపింది. ఈ నివేదికను బైడెన్ తీవ్రంగా ఖండించారు. దీనికి ముందు కూడా ఆయన జ్ఞాపకశక్తిని లైవ్‌లో చూసి అమెరికన్లు అవాక్కయిన సందర్భాలున్నాయి. ఇవన్నీ అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తోన్న వేళ, డెమోక్రాటిక్ పార్టీకి ఇబ్బందిగా మారాయి.

## సివిల్, క్రిమినల్ కేసుల్లో స్టే ఆర్డర్ ఆటోమేటిక్‌గా రద్దు కాదు: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29:** సివిల్, క్రిమినల్ కేసుల్లో దిగువ కోర్టు హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ ఉత్తర్వులు ఆరు నెలల తర్వాత ఆటో మేటిక్‌గా రద్దు కావని సుప్రీం కోర్టు తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి, డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. దిగువ కోర్టు స్టే ఆర్డర్‌లను ప్రత్యేకంగా పొడిగించకపోతే అవి రద్దు అవుతాయన్న 2018 నాటి సుప్రీం కోర్టు తీర్పుతో తాము ఏకీభవించడం లేదని రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది.కాగా, కేసుల పరిష్కారానికి కాలక్రమాన్ని నిర్ణయించడం రాజ్యాంగ ధర్మాసనం సుప్రీం కోర్టు, హైకోర్టులు మానుకోవాలని రాజ్యంగ ధర్మాసనం సూచించింది. కేవలం అసాధారణ పరిస్థితులలో మాత్రమే అలా చేయవచ్చని పేర్కొంది. ఈ మేరకు వేర్వేరుగా రెండు ఏకకాల తీర్పులను గురువారం ప్రకటించింది. సివిల్, క్రిమినల్ కేసుల్లో స్టే ఆర్డర్ ఆటోమేటిక్‌గా రద్దు కాదని న్యాయమూర్తి ఏఎస్ఓకా తెలిపారు. అలాగే మార్గదర్శకాలకు సంబంధించి విడిగా, ఏకకాలిక తీర్పును న్యాయమూర్తి పంకజ్ మిథాల్ వెల్లడించారు.

## ఉజ్జయినిలో శివరాత్రి మహోత్సవాలు ప్రారంభం



**భోపాల్, ఫిబ్రవరి 29:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలోని మహాకాళేశ్వరుని ఆలయంలో గురువారం నుంచి శివ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాకాళేశ్వర స్వామిని అందంగా అలంకరించారు. శ్రీ కోటేశ్వర మహాదేవుని పూజలతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి కోటేశ్వర మహాదేవునికి శివపంచాయతన పూజ, అభిషేకం జరిగింది. హారతి అనంతరం మహాకాళేశ్వరుని పూజ, అభిషేకం జరిగింది. 11 మంది బ్రాహ్మణులు, ఈ పూజలను నిర్వహిస్తున్నారు. వీరు ఈ శివరాత్రి మహోత్సవాలలో ఆలయంలో విశేష పూజలు నిర్వహించనున్నారు. శివరాత్రి మహోత్సవాల సందర్భంగా మహాకాళేశ్వర ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భద్రత, పార్కింగ్, ప్రసాద వితరణ తదితర సదుపాయాల ఏర్పాటుకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. మార్చి 8న జరిగే శివరాత్రి వేడుకల వరకూ ప్రతీరోజూ మహాశివుణ్ణి ప్రత్యేకంగా అలంకరించనున్నామని ఆలయ కమిటీ తెలిపింది. ఈ శివ నవరాత్రుల్లో ఇక్కడ పూజలు నిర్వహించే పండితులు ఉపవాసం పాటించనున్నారు.

## మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### -14 మంది దుర్మరణం!

**భోపాల్, ఫిబ్రవరి 29:** మధ్యప్రదేశ్‌లోని దిండోరిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఈ దుర్ఘటనలో 14 మంది మృతి చెందారు. 21 మంది గాయపడినట్లు సమాచారం. షాపురా పోలీస్ స్టేషన్ -బిచియా పోలీస్ పోస్ట్ ఏరియా పరిధిలోని బద్జార్ ఘాట్‌లో ఒక పికప్ వాహనం అదుపు తప్పి బోల్తా పడడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడినవారంతా షాపురా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారమందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు. బాధితులంతా డియోరి గ్రామానికి చెందిన వారని చెబుతున్నారు. ఈ ఘటనపై ఎంపీ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# కెనడాలో పాక్ ఎయిర్ హోస్టెస్ మిస్సింగ్!



**టొరంటో, ఫిబ్రవరి 29:** పాక్‌లో పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయి. ఆర్థిక సంక్షోభం, రాజకీయ అనిశ్చితి ఇలా అనేక కష్టాల్లో ఇరుక్కుంది. పాక్‌లోని అన్ని ప్రభుత్వ సంస్థలు ఆర్థిక కష్టాల్లో ఉన్నాయి. అందులో పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. పాక్ విమానాల్లో ఎయిర్‌హోస్టెస్‌లుగా, విమాన సిబ్బందిగా కెనడాకు వెళ్లిన వారు, మళ్లీ స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ఇష్టపడడం లేదు. కెనడాకు వెళ్లి మాయమవుతున్నారు. కెనడాలోనే సెటిల్ అయ్యేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. రీసెంట్‌గా ఇస్లామాబాద్ నుంచి కెనడాలోని టొరంటో వెళ్లిన ఫ్లైట్‌లో క్రూగా ఉన్న మరియం రజా కెనడాలో మిస్ అయ్యారు. కరాచీకి తిరిగి వచ్చే ఫ్లైట్‌లో డ్యూటీకి రిపోర్టు చేయలేదు. అయితే మరియం కోసం వెతికిన అధికారులకు ఆమె మైండ్ బ్లాకింగ్ ఆన్సర్ ఇచ్చింది. పిఐఎ యూనిఫాంతో పాటు థ్యాంక్యూ పిఐఎ అనే నోట్‌ని ఆమె హోటల్ రూంలో వదిలిపెట్టింది. దీంతో అధికారులు షాక్ అయ్యారు. మరోవైపు సగటున ఐదుగురు పాక్ ఫ్లైట్ సిబ్బంది కెనడాకు వెళ్లి అక్కడే ఉండేం దుకు సిద్ధమవుతున్నారు. జనవరిలో పిఐఎ ఫ్లైట్ అటెండెంట్ ఫైజా ముఖ్తార్ కూడా అదృశ్యమయ్యారు. పిఐఎ క్రూ సిబ్బంది 2018 నుంచి కెనడాలో ఆశ్రయం కోరుతున్నారు. 2023లో ఏడుగురు పిఐఎ సిబ్బంది కెనడాలో మిస్ అయ్యారు. 2023 డిసెంబర్‌లో లాహోర్ నుంచి టొరంటో వెళ్లిన విమానంలో క్రూగా అయాజ్ ఖురేషీ, ఖలీద్ అఫ్రిది, ఫిదా హుస్సేన్ షాలు ఉన్నారు. వాళ్లు తిరిగి పాక్ రాలేదు. దీంతో క్రూడా లేకుండానే ఫ్లైట్ ఇస్లామాబాద్ రావాల్సి వచ్చింది. కెనడా ఉదారవాద విధానాలు పాక్‌పై ప్రభావాన్ని చూపిస్తున్నాయని అంటోంది పిఐఎ. తక్కువ జీతాల వల్లనే కెనడాకు వలస వెళుతున్నట్లు తెలుస్తోంది.

# మూడేళ్ల పిల్లాడిని బాయ్‌ఫ్రెండ్‌కి అప్పచెప్పిన తల్లి

## వారం రోజులుగా బాబు మిస్సింగ్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 29:** నిండా మూడేళ్లు కూడా లేని పిల్లాడి పట్ల ఓ తల్లి కర్కశంగా ప్రవర్తించింది. క్రమశిక్షణ నేర్పేందుకని తన బాయ్‌ఫ్రెండ్ ఇంటికి పంపింది. ఆయనేమో పిల్లాడికి తిండి పెట్టకుండా, ఆడుకోనివ్వకుండా కట్టడి చేశాడు. తన బెడ్ పక్కన నిలుచుని ప్రేయర్ చదవమని ఆర్డర్ వేసి నిద్రలోకి జారుకున్నాడు. కాసేపటికి లేచి చేస్తే పిల్లాడు కనిపించలేదు. ఇంట్లో వీధిలో వెతికినా కనిపించలేదు. ఈ నెల 20న అమెరికాలోని విస్కాన్సిన్ రాష్ట్రం టు రివర్స్ టౌన్‌లో చోటుచేసుకుందీ ఘటన. కనిపించకుండా పోయి వారం రోజులు గడవడంతో పోలీసులు టౌన్ మొత్తం జల్లెడ పడుతున్నారు. వందలాది మంది వాలంటీర్లతో సహా అన్ని చోట్ల గాలిస్తున్నారు. టౌన్ వాసులుకూడా పోలీసులకు మద్దతుగా నిలుస్తున్నారు. పిల్లాడి కోసం వెతుకుతున్న పోలీసులకు, వాలంటీర్లకు ఆహారం, నీళ్ల అందిస్తూ తమవంతు సాయం చేస్తున్నారు. టు రివర్స్ టౌన్‌కు చెందిన మహిళ కత్రినా బౌర్ తన మూడేళ్ల కొడుకు ఎలిజా వ్యూతో కలిసి ఓ అపార్ట్‌మెంట్‌లో అద్దెకుంటోంది. ఇటీవల బాబు బాగా అల్లరిచేస్తున్నాడని, కాస్త దారిలో పెట్టాలని చెప్పి ఈ నెల 12న తన బాయ్‌ఫ్రెండ్ జెస్సీ వాంగ్ ఇంటికి పంపించింది. అక్కడ ఎలీజాకు సరిగా తిండిపెట్టకుండా ఆడుకోనివ్వకుండా వాంగ్ కట్టడిచేశాడు. ప్రేయర్ చదవాలని, తనకు తానుగా ఆహారం తీసుకోవాలని చెప్పేవాడు. ఏ చిన్న పొరపాటుచేసినా గంటల తరబడి నిలబెట్టేవాడు. ఈ నెల 20న ఎలిజాను తన బెడ్ పక్కన నిలబెట్టి ప్రేయర్ చదవని చెప్పి వాంగ్ నిద్రలోకి జారుకున్నాడు. మూడు గంటల తర్వాత చూస్తే ఎలీజా కనిపించలేదు. ఎలీజా తల్లికి, పోలీసులకు సమాచారం అందించాడు. అయితే బాబు తల్లి ఆమె బాయ్‌ఫ్రెండ్ నిర్లక్ష్యం కారణంగానే బాబు కనిపించకుండా పోయాడని పోలీసులు కేసు పెట్టారు. తల్లిని అరెస్ట్ చేశారు.



ఎలీజా కోసం పోలీసులు పెద్ద ఎత్తున గాలింపు చర్యలుచేపట్టారు. ఊరు ఊరంతా జల్లెడ పడుతున్నారు. వాలంటీర్ల సాయంతో అన్నిచోట్ల వెతుకుతున్నారు. బాబు ఆచూకీ చెప్పినా, కీలక సమాచారం అందించినా 15 వేల డాలర్ల బహుమానం ఇస్తామని ప్రకటించారు.ఎలీజా కోసం వెతుకుతున్న పోలీసులకు టు రివర్స్ టౌన్ వాసులు మద్దతుగా నిలుస్తున్నారు.

# దేశంలో పెరిగిన చిరుతపులల సంఖ్య

## జంతు ప్రేమికులకు గుడ్‌న్యూస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29:** జంతు ప్రేమికులకు పర్యావరణ మంత్రిత్వ శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. చిరుత పులులకు సంబంధించిన గణాంకాలను గురువారం విడుదల చేసింది. గతంలో పోల్చితే 1.08 శాతం చిరుత పులుల సంఖ్య పెరిగినట్లు గణాంకాల సారాంశం. 2018-2022 మధ్య కాలానికి సంబంధించిన ఈ సర్వే నివేదికను కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ విడుదల చేశారు. నివేదికలోని వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 3,907 చిరుతపులులు ఉన్నాయి. 2018లో అక్కడ 3,421 మాత్రమే చిరుతలు ఉండేవి. మధ్యప్రదేశ్ తర్వాత అత్యధికంగా మహారాష్ట్రలో 1,985, కర్ణాటక (1,879), తమిళనాడు (1,070) చిరుతలు ఉన్నాయి.
మొత్తంగా భారత్‌లో 2022 నాటికి 13,874 చిరుతలు సంచరించినట్లు తేలింది. కేంద్ర అధికారుల బృందం నాలుగు ప్రధాన పులుల సంరక్షణల ప్రాంతాలను కవర్‌చేస్తూ దాదాపు 18 రాష్ట్రాల చిరుతల సంఖ్యను లెక్కించారు.అడవులు లేని ప్రాంతాలు, తీరప్రాంతాలు, ఎడారులు, ఎక్కువ ఎత్తులో ఉన్న హిమాలయాల వంటి ప్రాంతాలను ఈ సర్వేలో పరిగణనలోకి తీసుకోలేదు. 2018లో చిరుతల సంఖ్య 12,852గా ఉండగా, 5 యేళ్లలో 1,022 పెరిగింది. టైగర్ రిజర్వ్‌ లేదా అత్యధిక చిరుతల సంఖ్య ఉన్న ప్రాంతాల జాబితాలో నాగార్జునసాగర్, పన్నా, సాత్పురాలు ఉన్నాయి.
మధ్య భారత రాష్ట్రాలు, తూర్పు కనుమల్లో వాటి సంఖ్య 1.5 శాతం వృద్ధి చెందింది. శివాలిక్ కొండలు, గంగా మైదానాల్లో 3.4 శాతం తగ్గుదల నమోదైంది. ప్రకృతి విధ్వంసం, చిరుతలను వేటాడటం, వన్యప్రాణుల ఘర్షణ.. చిరుతల మృతి ప్రధానకారణాలని నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టిసిఎ) చెప్పింది. కేంద్ర బృందం వాటి సంఖ్యను కనుక్కునేందుకు 6,41,449 కి.మీ.ల మేర పాదాల సర్వే నిర్వహించింది. 32,803 ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలు అమర్చారు. మొత్తంగా 4కోట్ల 70లక్షల 81వేల 881 ఫొటోలు తీశారు. 85,488 ఫొటోల్లో 13,874 చిరుతలను గుర్తించారు.

# పద్మభూషణ్ పతకం విక్రయానికి యత్నం!



## ఐదుగురు అరెస్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29:** దేశంలోనే మూడవ అత్యున్నత పౌర గౌరవ పురస్కార పతకం పద్మభూషణ్ చోరీకి గురైన ఉదంతం ఢిల్లీలో వెలుగు చూసింది. సాకేత్ ప్రాంతంలో నివసిస్తున్న మాజీ వైస్ ఛాన్సలర్ ఇంట్లో పద్మభూషణ్ పతకం చోరీకి గురైంది. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమిటంటే ఈ చోరీ విషయం మెడల్ అందుకున్న వ్యక్తికి కూడా తెలియలేదు. ఈ కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కల్కాజీ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న మాజీ వైస్ ఛాన్సలర్ ఇంట్లో పద్మభూషణ్ పతకాన్ని అతని సహాయకుడు దొంగిలించాడు. ఈ పద్మభూషణ్ పతకాన్ని ఒక దుకాణంలో విక్రయించేందుకు ముగ్గురు వ్యక్తులు ప్రయత్నిస్తుండగా ఈ చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ మెడల్‌పై పద్మభూషణ్ అని రాసిఉన్నందున, ఈ పతకాన్ని కొనుగోలు చేసేందుకు స్వర్ణకారుడు దిలీప్ నిరాకరించాడు. దీంతో ఆ ముగ్గురూ మరో స్వర్ణకారుని సంప్రదించారు. ఆగ్నేయ జిల్లా పోలీసు డిప్యూటీ కమిషనర్ రాజేష్ దేవ్ ఈ ఉదంతం గురించి మాట్లాడుతూ హరిసింగ్, రింకీ వేద్ ప్రకాష్ అనే ముగ్గురు స్నేహితులు పద్మభూషణ్ పతకాన్ని విక్రయించేందుకు కల్కాజీ పోలీస్ స్టేషన్ పరిధిలో నగల దుకాణం నడుపుతున్న దిలీప్‌ను సంప్రదించారని తెలిపారు. అయితే దిలీప్ ఈ విషయాన్ని కల్కాజీ పోలీసులకు తెలియచేశారు. పోలీస్ బృందం అక్కడికి చేరుకునేలోపే నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. కేసు తీవ్రతను గుర్తించిన పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమై ఆ ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. నిందితులంతా మదన్‌పూర్ ఖాదర్‌కు చెందినవారని దిలీప్ తెలిపారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని మదన్‌పూర్ ఖాదర్ నివాసి శ్రవణ్ కుమార్ (33), హరిసింగ్ (45), రింకీ దేవి (40), వేద్ ప్రకాష్ (39), ప్రశాంత్ బిస్వాస్ (49)గా గుర్తించారు. నిందితుడు శ్రవణ్ కుమార్ పద్మభూషణ్ అవార్డు గ్రహీత జిసి ఛటర్జీ ఇంట్లో మెడికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు.

# ఇస్రో రాకెట్‌పై చైనా జెండా..

## డిఎంకె పరిధులు దాటేసిందంటూ మోడీ ఫైర్

**చెన్నై, ఫిబ్రవరి 29:** తమిళనాడులోని కులశేఖర పట్టణంలో ఇస్రో ఏర్పాటు చేసిన సెకండ్ లాంచ్ ప్యాడ్‌కు సంబంధించి దినపత్రికల్లో ఇచ్చిన ప్రకటక రాజకీయ చిచ్చు రేపింది. ఆ యాడ్‌లో ఓవైపు ప్రధాని మోడీ, మరోవైపు ముఖ్యమంత్రి స్టాలిన్ మధ్యలో ఇస్రో రాకెట్ ఉంది. అయితే ఆ రాకెట్‌పై చైనా జెండా ఉండడం వివాదానికి కారణమైంది. తమిళనాడు పశుసంరక్షణ శాఖ మంత్రి అనితా రాధాకృష్ణ వ్యక్తిగతంగా ఇచ్చిన ఓ ప్రకటనలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను డిఎంకె ప్రభుత్వం ఎలా పూర్తి చేస్తున్నదీ చెప్పుకొచ్చారు. ఇక మన రాకెట్‌పై చైనా జెండా ఉండడాన్ని గుర్తించిన బిజెపి, డిఎంకె ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడింది. దీనిపై తూత్తుకుడి ఎంపీ కణిమొళి తన పార్టీని సమర్థించారు. అందులో పార్టీ తప్పు ఏమీలేదని, అది ఆర్ట్ వర్క్ డిజైనర్ పొరపాటని, కాబట్టి దానికంత ప్రాధాన్యం అక్కర్లేదని కొట్టిపడేశారు. ప్రధాని నరేంద్రమోడీ మాత్రం తీవ్రంగా స్పందించారు. డిఎంకె ప్రభుత్వం పని చేయకున్నా తప్పుడు క్రెడిట్‌ను మాత్రం తీసుకుంటుందని ఎద్దేవా చేశారు. తమ పథకాలపై వారి స్టిక్కర్లను అంటించుకున్నారని విమర్శించారు. ఇప్పుడు ఏకంగా పరిధులు దాటేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇస్రో లాంచ్ ప్యాడ్ క్రెడిట్ తీసుకునేందుకు ఏకంగా చైనా స్టిక్కర్ అంటించారని మండిపడ్డారు. అంతరిక్ష రంగంలో భారత ప్రగతిని అంగీకరిం చేందుకు వారికి మనసు ఒప్పదని, భారత అంతరిక్ష విజయాలను ప్రపంచానికి అందించాలని వారు కోరుకోరని పేర్కొన్నారు. వారు మన శాస్త్రవేత్తలు, అంతరిక్ష రంగాన్ని దారుణంగా అవమానించారని ప్రధాని ఆగ్రహం వ్యక్తంచేశారు. చేసిన తప్పులకు డిఎంకెను శిక్షించాల్సిందేనని పేర్కొన్నారు.

# రక్తనాళం దొరక్క నిలిచిపోయిన మరణశిక్ష

**వాషింగ్టన్, ఫిబ్రవరి 29:** రక్తనాళం దొరక్కపోవడంతో మరణశిక్ష నిలిచిపోయిన ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. ప్రాణాంతక ఇంజెక్షన్ ఇచ్చేందుకు వైద్య బృందం అనేక సార్లు ప్రయత్నించారట. అయినప్పటికీ ఖైదీ రక్తనాళం కనుక్కోవడంలో విఫలమయ్యారు. దీంతో చేసేదేమీ లేక మరణశిక్షను నిలిపివేశారు. అమెరికాకు చెందిన థామస్ యూజీన్ క్రీచ్ (73) ఓ సీరియల్ కిల్లర్. మూడు రాష్ట్రాల్లో ఐదు హత్యలకు పాల్పడ్డాడు. అనేక కేసుల్లో అనుమానితుడిగా ఉన్నాడు. దాదాపు అర్ధశతాబ్దిగా జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. 1981లో తోటి ఖైదీపై దాడి చేయడంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈకేసులోనే థామస్‌కు మరణశిక్ష పడింది. అమెరికాలో సుదీర్ఘకాలంగా మరణశిక్ష ఎదుర్కొంటున్న దోషుల్లో ఒకరైన థామస్‌కు ఇటీవల శిక్ష పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇడాహోలోని మరణశిక్ష ఛాంబర్‌లోకి తీసుకెళ్లారు. ప్రాణాంతక ఇంజెక్షన్ ఇచ్చి అమలు చేయాల్సి ఉంది. ఇందుకోసం ముగ్గురు వైద్య సిబ్బంది అతడి చేతులు, కాళ్లు, భుజాలతోపాటు ఇతర ప్రాంతాల్లో రక్తనాళం కోసంవెతికారు. ఇలా గంట పాటు దాదాపు ఎనిమిది సార్లు వెతికినప్పటికీ సరైన రక్తనాళం లభించలేదు. దీంతో చేసేదేమీ లేక మరణశిక్ష అమలును విరమించుకున్నారు. థామస్ 'డెత్ వారెంట్' గడువు ముగిసిపోతుండడంతో ప్రత్యామ్నాయ మార్గాల కోసం ప్రయత్నిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇదే సమయంలో మానవీయ, రాజ్యాంగబద్ధమైన విధానంలో మరణశిక్షను అమలు చేయడంలో అధికారులువిఫలమయ్యారని పేర్కొంటూ దోషి తరపున్యాయవాది స్థానిక కోర్టును ఆశ్రయించాడు. విచారించిన న్యాయస్థానం, ఈ 'డెత్ వారెంట్' ముగిసేలోపు మరోసారి మరణ శిక్ష అమలుకు ప్రయత్నించవద్దంటూ ఆదేశించింది. దీంతో శిక్ష అమలు చేయాలంటే అధికారులు మరోవారెంట్‌ను పొందాల్సి ఉంటుంది.

# వేళకు వరుడు రాలేదని.. బావతో ఉత్తుత్తి పెళ్లి

**లక్నో, ఫిబ్రవరి 29:** ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో సామూహిక వివాహ వేడుకకు వరుడు వేళకు రాలేదంటూ వధువు తన బావను పెళ్లి చేసుకుంది. సిఎం సామూహిక వివాహ పథకం కింద కొత్త జంటలకు యుపి ప్రభుత్వం రూ.51 వేలు చొప్పున ఇస్తోంది. ఈ ప్రయోజనాలు పొందేందుకు అలా చేసినట్లు సమాచారం. ఝాన్సీలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా జరిగిన సిఎం సామూహిక వివాహ కార్యక్రమంలో 132 జంటలకు పెళ్లిళ్లు జరిగాయి. ఇందులో పాల్గొనేందుకు సుదూర ప్రాంతాల నుంచి వధూవరులు వచ్చారు. ఝాన్సీ సమీప బామౌర్‌కు చెందిన ఖుషీ వివాహం మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పుర్‌కు చెందిన వృష్ భానుతో నిశ్చయమైంది. వీరిద్దరి పేరుతో 36 నెంబరు రిజిస్ట్రేషన్ నమోదైంది. పెళ్లిపీటలపై ఖుసీ పక్కన వరుడిగా మరో వ్యక్తి కనిపించాడు. ఆరా తీయగా పెళ్లికుమారుడు వేళకు రాలేదని, పెద్దల సలహాతో తాను కూర్చున్నట్లు నకిలీ వరుడు చెప్పాడు. అతడికి ఇదివరకే పెళ్లి అయిందని, ఖుషీకి వరుసకు బావ అవుతాడని తెలిసింది. ఈవ్యవహారంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్రకూడా ఉందనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై జిల్లా సాంఘికసంక్షేమ అధికారిణి లలితా యాదవ్ సమగ్ర విచారణకు ఆదేశించారు.

# ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

**సిమ్లా, ఫిబ్రవరి 29:** హిమాచల్ ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడింది. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పథానియా వారిని ఎమ్మెల్యే సభ్యత్వాల నుంచి తొలగించారు. కాంగ్రెస్‌తరపున గెలిచి పార్టీ ఫిరాయింపులకు పాల్పడినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. బిజెపికి అనుకూలంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఈఎమ్మెల్యేలు తిరుగుబాటు బావుటా ఎగురవేయడంతో స్పీకర్ ఈ చర్య తీసుకున్నారు. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో మొత్తం 15 రాజ్యసభ స్థానాలకు మంగళవారం రాజ్యసభ ఎన్నికల ఓటింగ్ జరిగిన విషయం విదితమే. హిమాచల్‌లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడడంతో ఆ పార్టీ అభ్యర్థికి బిజెపి అభ్యర్థికి సరిసమానంగా ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేయగా బిజెపి అభ్యర్థిని విజయం వరించింది. ఈ క్రమంలోనే మంత్రి విక్రమాదిత్య సింగ్ రాజీనామా చేయడం హస్తం పార్టీకి తలపోటుగా మారింది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు బిజెపి ప్రతినిధివర్గం గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాను కలిసినట్లు తెలిసింది. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఆందోళనకు దిగిన 15 మంది బిజెపి ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. ఫిరాయింపులనిరోధక చట్టంకింద క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై తాజాగా అనర్హత వేటు విధించారు.

01-3pg6exHMNWJQE.qxd:01-3pg6exHMNWJQE.qxd 01/01/01 8:46 AM Page 1



# పవర్ షేరింగ్‌లో రెండేళ్లు సిఎం పదవి కోరిఉంటే బాగుండేది



## - పవన్ కళ్యాణ్‌కు ముద్రగడ లేఖ

**కిర్లంపూడి గ్రండేపల్లి , ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పవర్ షేరింగ్ కోసం 80 అసెంబ్లీ సీట్లు, రెండు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కోరి ఉంటే బాగుండేదని ఆ సాహసం చేయకపోవడం చాలా బాధాకరమని కాపు ఉద్యమనేత, మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పవన్ కళ్యాణ్‌కు పంపిన లేఖలో పేర్కొన్నారు. కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ స్వగృహంలో గురువారం పవన్ కళ్యాణ్‌కు పంపిన లేఖను పత్రిక విలేఖరులకు విడుదల చేశారు. ఈ లేఖలో 2019 ఎన్నికల ముందు కవాతు సందర్భంగా కిర్లంపూడి వస్తానని కబురు పంపించారు. అయోధ్య వెళ్లి వచ్చిన తర్వాత కిర్లంపూడి వస్తానని మరోకసారి కబురు పంపారు. ఎటువంటి కోరికలు లేకుండా మీతో కలుస్తానని చెప్పడం జరిగింది. అన్ని వర్గాలకు న్యాయం జరగడం కోసం పార్టీని ముందుకు తీసుకు వెళ్లడానికి నా వంతు కృషి చేయాలని ఎటువంటి ఫలితం ఆశించని సేవతో మీతో చేయించాలని అనుకున్నాను. మన ఇద్దరి కలయిక జరగాలని యావత్ జాతి చాలా బలంగా కోరుకుంది. వారి అందరి కోరిక మేరకు నా గతం, నా బాధలు, అవమానాలు , ఆశయాలు, కోరికలు అన్నీ మరిచి మీతో ప్రయాణం చేయడానికి సిద్ధపడ్డాను. రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ ఒరవడి తీసుకురావాలని చాలా బలంగా ప్రయత్నం చేద్దామని ఆశించాను. మీరు అదే ఆలోచనలో ఉన్నారని నమ్మాను కానీ దురదృష్టవశాత్తు నాకు మీరు అవకాశం ఇవ్వలేదని ముద్రగడ లేఖలో పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పుడు మొత్తం టిడిపి క్యాడర్ బయటకు రావడానికి భయపడి ఇంచుమించుగా ఇళ్లకే పరిమితం అయిపోయారని అటువంటి కష్టకాలంలో తమరు జైలుకు వెళ్లి వారికి భరోసా ఇవ్వడం అన్నది సామాన్యమైన విషయం కాదని చరిత్ర తిరగరాసినట్లు అయ్యిందన్నారు. వారి పరపతి విపరీతంగా పెరగానికి ఎవరు ఎన్ని చెప్పినా మీరే కారకులని బల్లగుద్ది చెప్పగలనని ప్రజలు ఇంచుమించుగా అందరూ మిమ్మలను ఉన్నత స్థానంలో చూడాలని తహతహ లాడారని, 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో డబ్బు కోరడం గాని, పదవుల కోసం పెద్ద నాయకుల గుమ్మాలు వద్ద పడి కాపులు కాయడం గాని చేయలేదని,

భగవంతుడిని ఆ పరిస్థితి రాకుండా చేయమని తరచూ కోరుకుంటున్నానని ముద్రగడ పేర్కొన్నారు. కానీ మీలాగా గ్రామర్ ఉన్న వాడిని కాకపోవడం ప్రజలలో పరపతి లేని వాడిని అవ్వడం వల్ల మీ దృష్టిలో నేను లాస్ట్ గ్రేడ్ వ్యక్తిగా తప్పు పట్టిన ఇనుము లాంటి వాడిగా గుర్తింపబడడం వల్ల మీరు వస్తానని చెప్పించి రాలేకపోయారు. మీ నిర్ణయాలు మీ చేతులలో ఉండవు. ఎన్నోచోట్ల పర్మిషన్లు తీసుకోవాలి. మీ పార్టీ పోటీ చేసే 24 మంది కోసం నా అవసరం రాదు, రాకూడదని భగవంతుని ప్రార్థిస్తున్నాను అంటూ ముద్రగడ పవన్ కళ్యాణ్‌కు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

# ఎన్నికల్లో బందోబస్తుకు 465కంపెనీల సిఏపిఎఫ్ బలగాలు అవసరం : సిఎస్

**విజయవాడ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లకోసం 465 కంపెనీల సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ బలగాలు అవసరమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్‌రెడ్డి కేంద్రహోంశాఖ కార్యదర్శికి తెలిపారు. గురువారం ఢిల్లీ నుండి కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా వివిధ రాష్ట్రాల సిఎస్‌లు, డిజిపిల, సిఈఓ, హోంశాఖ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జవహర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు 465 కంపెనీల సిఏపిఎఫ్ బలగాలు, 58 కకంపెనీల స్పెషల్ ఆర్మ్‌డ్ ఫోర్స్ బలగాలు అవసరం ఉందన్నారు. ఎస్ఏపికి సంబందించి 32 బలగాలు మాత్రమే ఉన్నయని మరో 26 కంపెనీల ఎస్ఏపి బలగాలను రాష్ట్రానికి పం పించాలని భల్లాకు విజ్ఞప్తి చేసారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా, హోంశాఖ కార్యదర్శి హరీష్‌కుమార్‌గుప్తా, అదనపు డిజిపి అతుల్‌సింగ్, స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో డైరెక్టర్ యం. రవిప్రకాష్, డిఐజి సెంథిల్ కుమార్, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నారు. డిజిపి కెవి. రాజేంద్రనాథ్‌రెడ్డి వర్చువల్‌గా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుపతిలోనూ భక్తులకు నిత్యాన్నదానం

### - గోవిందరాజస్వామి ఆలయం సమీపంలో ప్రారంభం



**తిరుమల,ఫిబ్రవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న భక్తులు తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయాన్ని దర్శించు కుంటున్నారని, ఈ భక్తులకు అన్నప్రసాదం అందించేలా చూస్తున్నామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయం సమీపంలో ఉన్న పాతమ్యూజియంలో నిత్యాన్నదాన కార్య క్రమాన్ని గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా వారిద్దరూ అన్నప్రసాదాలు వడ్డించి తమ భక్తిని చాటుకున్నారు. గోవిందరాజస్వామి ఆలయం వద్ద ప్రతిరోజూ ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు రెండువేల మంది భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని రానున్న రోజుల్లో మరింత విస్తరిస్తామని తెలిపారు. టిటిడి అందిస్తున్న అన్నప్రసాదాల రుచి,నాణ్యత గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. అన్నప్రసాదాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. తిరుమలలో ప్రతిరోజూ ఈ నిత్యాన్నదాన పథకం ద్వారా లక్షమంది భక్తులు భోజనం చేస్తున్నారన్నారు.

తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడూ అన్నదానంలో భోజనం చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. తిరుచానూరులోనూ నిత్యాన్నదానం కార్యక్రమం నడుస్తోందన్నారు. ఈకార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, ఎప్ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వర రావు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు శాంతి, రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.



# హరిసర్వోత్తమరావు జీవితం నేటితరానికి ఆదర్శం

## - ఆచార్య కుసుమకుమారి

**తిరుపతి,ఫిబ్రవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** గాడిచర్ల హరిసర్వోత్తమరావు జీవితం నేటి తరానికి ఆదర్శమని అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ఆచార్య కుసుమకుమారి చెప్పారు .తిరుపతిలోని శ్వేతలో ఉన్న శ్రీవేంకటేశ్వర గ్రంధాలయం, పరిశోధనాకేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఉదయం సర్వోత్తమరావు 64వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య కుసుమ కుమారి మాట్లాడుతూ గ్రంధాలయ ఉద్యమాన్ని, వయోజన విద్య గొప్పతనాన్ని గురించి తెలియజేసిన గొప్పవ్యక్తి సర్వోత్తమరావు అన్నారు. ఈ కార్యక్రమానికి శ్వేత సంచాలకులు భూమన్, రాజమండ్రికి చెందిన గౌతమీ గ్రంధాలయ కర్త సన్నిదానం నరసింహశర్మ, ఎస్వీయూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు రామచంద్రారెడ్డి, ఎస్వీకేంద్ర గ్రంధాలయం కేంద్రం అధికారి డాక్టర్ పుల్లారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను విద్యార్థులకు మరింతగా అలవర్చాలి

## మాండలికాలను గుర్తించి అభివృద్ధి చేయాలి

## నన్నయ్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ సుధాకర్

**ప్రభాతవార్త : పోడూరు(పెనుమంట్ర).** తెలుగు భాషను మార్కుల కోసం కాకుండా విద్యార్థులకు, పిల్లలకు మరింతగా అలవర్చాలని నన్నయ్య యూనివర్సిటి రిజిష్ట్రర్ గోడి సుధాకర్ అన్నారు. రెండవ అంతర్జాతీయ తెలుగు భాషా సదస్సు రెండవ రోజు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముగింపు సభకు ఆచార్య రంకిరెడ్డి రామ మోహన్ రావు స్వాగతం పలుకగా ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు అధ్యక్షత వహించారు. రిజిస్ట్రారు మాట్లాడుతూ మనసుభాషను మించిన మాతృ భాష వుండదన్నారు. యుజిసి కూడా ప్రాంతాల వారిగా మాతృభాషను బట్టి వైద్య, ఇంజినీరింగ్ రంగాలలో సైతం బోధన అలవర్చేలా చర్యలు చేపట్టిందన్నారు. కొంతమంది



గురువారం పెనుగొండలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా సదస్సులో ప్రసంగిస్తున్న వార్త సహసంపాదకులు ఎ.వి.వి.ప్రసాద్

విద్యార్థులు మార్కుల స్కోరింగ్‌కోసం సంస్కృతం ఎంచుకుంటున్నారని నూటికి నూరు శాతం మార్కులు వచ్చినా అవి ఉపయోగపడవన్నారు. ప్రతి ఒక్కరు విభిన్న భాషలు నేర్చుకొనేందుకు కృషిచేయాలన్నారు. వార్త దినపత్రిక అసోసియేట్ ఎడిటర్ ఎ.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ భాషకు పత్రికలు ప్రయోగశాలలు అన్నారు. భాష నిత్యనూతనం అని పత్రికలు కొత్తకొత్త పదాలను సృష్టిస్తూ భాషను పరిపుష్ఠం చేస్తున్నాయన్నారు. మారుతున్న కాలంలో భాషలో అనేక మార్పులు వస్తున్నాయని ఆ మార్పులను పత్రికలు ప్రతిబింబిస్తుంటాయన్నారు. సంపాదకులు కొత్త కొత్త పదాలను, పదబంధాలను సృష్టించారన్నారు. ఉదాహరణకు అనామతు పద్దు, వాయిదా తీర్మానం, ఎగువ సభ, దిగువ సభ, అవిశ్వాస తీర్మానం వంటి పదాలు ఇప్పుడు తరచుగా వాడుతున్నారని ఈ పదాలన్నీ పత్రికలు సృష్టించినవేనన్నారు. భాష సజీవమేనని దానికి ఎటువంటి ముప్పులేదన్నారు. అకాడమీలు ,యూనివర్సీటీలు, ప్రొఫెసర్లు చేయలేని పనిని పత్రికలు, జర్నలిస్టులు చేస్తూ భాషను సజీవంగా ఉంచుతున్నారన్నారు. విద్యార్థులు పత్రికలు తప్పనిసరిగా చదవాలని కోరారు. ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ మాతృభాష కళ్లు అయితే ఇతర భాషలు కళ్ళజోడువంటివి అన్నారు.వైవిధ్యాన్ని కాపాడుకోవాలంటే మాతృభాషను అధ్యయనం చేయాలని పరిమి రామనాధశర్మ అన్నారు. డాక్టర్ మూర్తి రేవెళ్ళ, కళాశాల కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు, ఉద్దగిరి లవకుమార్, డేనియల్ నేజర్స్, కె.వి.సుబ్బారావు, వరప్రసాద్ తెలుగు సంపద సలహాదారు డాక్టర్ మూర్తి రేవెళ్ళ తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా సత్కారాలు చేసారు.

# మేడే నుంచి కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సమ్మె

## - మార్చి 19న సమ్మె నోటీసులు

## - స్తంభించనున్న రైల్వే రవాణా వ్యవస్థ

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త** ప్రస్తుతం కేంద్ర ప్రభుత ం అమలు చేస్తున్న నూతన పెన్షన్ పథకాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలనే ఏకైక డిమాండ్‌తో కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న కార్మిక సంఘాలు మే డే స్ఫూర్తితో మే ఒకటి నుంచి నిరవదిక సమ్మెకు దిగుతున్నామన్నారు. ఈ మేరకు కేంద్ర జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (జెఎఫ్ఆర్ ఓపిఎస్) జాతీయ కన్వీనర్ శివగోపాల్ మిశ్రా, కో-కన్వీనర్ డాక్టర్. మర్రి రామయ్య, అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య జాతీయ కోశాధికారి శంకర్ రావులు తెలిపారు. ఈ మేరకు బుధవారం (28-2-2024)న, న్యూ ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఓపిఎస్ పునరుద్దరణ కోసం జెఎఫ్ఆర్ఓపిఎస్, ప్రస్తుతం అమలులో ఉన్న కొత్త పింఛను విధానాన్ని రదు దచేయడంతోపాటు, పాత పెన్షన్ విధానాన్ని తక్షణం పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ నిరవదిక సమ్మె చేసేందుకు తీర్మానించారు. ఈ అంశంపై రెండు దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వ సిబ్బంది అనేక పర్యాయాలు పోరాటాలు, ఉద్యమాలు, నిరసనలు చేస్తున్నా, కేంద్ర ్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్యవైఖరికి నిరసనగా కార్మిక చట్టాల నిబంధనల మేరకు మ ఉందుగా, సమ్మె బ్యాలెట్ నిర్వహజంచి మెజార్టీ కార్మికుల అభిప్రాయం (నిర్ణయం) మేరకు విధిలేని పరిస్థితుల్లో సమ్మె చేయక తప్పడం లేదని వారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ముందుగా యాజమాన్యాలకు మార్చి 19న సమ్మె నోటీసు ఇస్తున్నామని, అనంతరం మే 1 నుంచి సమ్మెచేయాలని నిర్ణయించా మన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని రైల్వే, పోస్టల్, డిఫెన్స్, వివిధ కేంద్ర సర్వీసులకు చెందిన ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్నారు.

# కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



**తిరుమల,ఫిబ్రవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో తిరుపతిలో ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు గురువారం సాయంత్రం అంకురార్పణ జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారు మూషికవాహనంపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగారు. నేటి నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలు కానున్నాయి. మార్చి 8వతేదీ శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం వేడుకలు అంగరంగ వైభవంగా జరగనుంది. కపిలేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల పాటు మార్చి 10వతేదీ వరకు ఉదయం,రాత్రి వాహనసేవలు ,భజన కార్యక్రమాలు జరుగుతాయి. వార్షిక బ్రహ్మోత్స వాల్లో మార్చి 1వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంసవాహనం, 2వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, 3న ఉదయం భూతవాహనం, రాత్రి సింహ వాహనం, 4న ఉదయం మకర వాహనం, రాత్రి శేషవాహనం, 5న ఉదయం తిరుచ్చి ఉత్సవం,రాత్రి అధికార నందివాహనం, 6వతేదీ ఉదయం వ్యాఘ్రవాహనం, రాత్రి జగ వాహనం, మార్చి 7వతేదీ ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి అశ్వవాహనం, 8న ఉదయం రథోత్సవం(భోగితేరు),రాత్రి నందివాహనం, 9వతేదీ ఉదయం పురుషామృగవాహనం, సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం, రాత్రి తిరుచ్చివాహనం, 10వతేదీ ఉదయం త్రిశూల స్నానం, సాయంత్రం ధ్వజావరోహణం, రాత్రి రావణాసుర వాహనం తో ముగుస్తాయి. అంకురార్పణ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, సూపరింటెండంట్ భూపతి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# శ్రీభావనారుషిస్వామి ఆలయంలో లోకేష్ పూజలు



**అమరావతి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త** ప్రతినిధి: టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శినారా లోకేష్ గురువారం అమరావతి, మంగళగిరి ప్రాంతాల్లోని పలు ప్రముఖ ఆలయాలను సందర్శించారు. ఈసందర్భంగా స్వామివార్లకు పూజలు చేశారు.. మంగళగిరిలోని శ్రీశ్రీశ్రీ భద్రావతి సమేత శ్రీ భావనారుషిస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనానరు. ఆలయ నిర్వాహకులు లోకేష్‌కు స్వాగతం పలికారు.. ఈసందర్భంగా అర్చకులు లోకేష్‌కు తీర్థప్రసాదాలు అదించారు. అంతకుముందు తాడేపల్లి పట్టణంలోని ఎడ్ల ఆంజనేయస్వామిని దర్శించుకుని లోకేష్ పూజలు చేశారు.

# భారత్‌టెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ ఫెవిలియన్‌కు విదేశీయుల ఆదరణ

**విజయవాడ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** న్యూడిల్లీలో నాలుగు రోజులపాటు జరిగిన భారత్‌టెక్స్-24లో ఆంధ్రప్రదేశ్ ఫెవిలియన్‌కు విదేశీకొనుగోలుదారుల నుండి ఆదరణ లభించింది. మన రాష్ట్రఫెవిలియన్‌లో ఏర్పాటు చేసిన వస్త్రప్రదర్శనను పరిశీలించిన విదేశీయులు మన సాంప్రదాయ వస్త్రాలను విశేషంగా కొనుగోలు చేసారు. ఆప్కో, చేనేత, లేపాక్షి హస్తకళలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. లేపాక్షి నుండి ల్యాంప్‌షేడ్స్ సందర్శకుల ఆసక్తికి కేంద్రబిందువుగా మారింది. ఈప్రదర్శనలో నర్సాపూర్‌లేస్‌తో కూడిన కొత్తరకం చేనేత చీరను విడుదల చేయగా, దీనికి విపరీతమైన డిమాండ్ లభించింది. ఊహించినదానికన్నా విక్రయాలు అధికంగా జరగటంతో అధికారులు ఆనందం వ్యక్తం చేసారు. ఈప్రదర్శన ఫలితంగా ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్ పవర్‌హౌస్‌గా మరింత స్థిరపడిందనటంలో సందేహంలేదు.



జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇంతియాజ్

# పవన్ కల్యాణ్‌కు చేతనైతే సిఎం జగన్‌పై చేసిన ఆరోపణలు నిరూపించాలి : మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,ఫిబ్రవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు చేతనైతే సీఎం జగన్‌పై చేసిన ఆరోపణల నిరూపించాలని మాజీ మంత్రి,వైకాంగ్రెస్‌పార్టీ స్పోక్స్ మ్యాన్ పేర్ని వెంకట్రామయ్య(నాని) సవాల్ విసిరారు.సీఎం జగన్ గురించి టన్నుల సమాచారం ఏళ్ళ తరబడి నుంచి తన దగ్గర ఉందంటున్న పవన్ ఎందుకు బయట పెట్టలేకపోతున్నారు.అసలు ఏం జరిగిందని అలా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని నాని ప్రశ్నించారు.గురువారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ తాడేపల్లిగూడెం జెండా సభలో పవన్ చేసిన ప్రసంగంపై విరుచుకుని పడ్డారు.పవన్ తనను వామనుడితో పోల్చు కుంటున్నారని,సీఎం జగన్ అదఃపాతాళానికి తొక్కుకు తాననంటున్నారని,చివరి భస్మారుడి మాదిరిగా తన నెత్తిన తానే చేయపెట్టుకుని పత్తాలేకుండా పోతారన్నారు.ఇతి హసాల్లోని రెండు ప్రధాన పాత్రలతో పవన్‌ను నాని పోల్చారు.వివేకాను హత్య చేసిన ముద్దాయి టీడీపీ జెండాను మోస్తున్నాడు,, హు కిల్డ్ ఎన్టీఆర్ దానికి చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు.చంద్రబ ఆబు పల్లకీ మోయడమే పవన్ పని,కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదడం ఎంత కష్టమో,పవన్‌ను నమ్ముకుని రాజకీయం చేయడం కుడా అంతేనన్నారు.ప్రశ్నిస్తానన్న పవన్ కల్యాణ్ చంద్రబాబును ఎప్పుడు ప్రశ్నించారు.మీరు ఎన్ని సీట్లు అయినా తీసుకోండి,కానీ,దానిపై సమాధానం చెప్పుకోవాల్సింది నీ అభిమానులకు, కార్యకర్తలకు అన్నారు.వాళ్ళని ప్రశ్నించ వద్దు,సలహాలు,సూచనలు ఇవ్వొద్దు బయటకు పొమ్మంటున్నారు.అది మీ పార్టీ వ్యవహారం,మీరు తక్కువ సీట్లు తీసుకుంటే వైకాంగ్రెస్ పార్టీకి ఎందుకు సమాధానం చెప్పాలనుకుంటున్నారు.ప్రజల క్షేమం,రాష్ట్ర క్షేమం అంటే పవన్‌కుగాని,ఆయన దత్తతండ్రికిగాని పట్టదు.పవన్ సినిమా డైలాగులు బట్టీ కొట్టారు.ఆయనకు తన సామాజాకి వర్గానికి మేలు చేసే,.ఆత్మగౌరవం పెంచే ఒక్క మాట కుడా చెప్పలేదన్నారు.. ముఖ్యమంత్రి జగన్ దగ్గర బేరాలు ఉండవన్నారు.పవన్ చేతనైంది చేసుకోవచ్చు.నువ్వు 24 కాకపోతే, నాలుగో, రెండో ఎన్ని సీట్లు తీసుకుంటే మాకెందుకు బాధ,దీని వలన వైకాంగ్రెస్‌కు ఎటువంటి ఇబ్బంది తేదన్నారు.

# జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎండి ఇంతియాజ్

**విజయవాడ,ఫిబ్రవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీలో విశ్రాంత ఐఎఎస్ అధికారి ఏఎండి ఇంతియాజ్ గురువారం చేరారు.నిన్ననే ఆయన తన ప్రభుత్వ పదవికి స్వచ్ఛంద విరమణ చేసినట్లు,అందుకు ప్రభుత్వ అనుమతి లభించినట్లు ప్రకటించారు.ఈ రోజు సీఎం క్యాంపు కార్యాలయొంలో ముఖ్యమంత్రి .గన్ ఆయనకు కండువా కప్పి తమ పార్టీలోకి రావాలని సాదరంగా ఆహ్వానించారు.వైకాంగ్రెస్ నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైకాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, కర్నూలు మేయర్ బివై రామయ్య.,మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు,ఇంతియాజ్ పార్టీలో చేరిన కొద్దిసేపటికి ఆయన కర్నూలు నుంచి పోటీ చేస్తున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది సీనియర్ ఐఎఎస్ అధికారైన ఇంతియాజ్ ఇటీవలే స్వచ్ఛంద పదవి విరమణ చేసారు.గతంలో ఆయన సెర్ప్ సీఈవోగా,మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.సీఎం జగన్మోహనరెడ్డి ఆశయాలతో కర్నూలు నుంచి అసెంబ్లీకి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీడియాతో మాట్లాడుతూ ఇంతియాజ్ తెలిపారు.వ్యక్తిగత సమస్యలు ఏమున్నా అందరిఇ కలుపుకుని వెళ్తానన్నారు.అసమానతలు లేని సమాజం నిర్మించాలని అడుగులు వేస్తున్న సీఎం జగన్, వైకాంగ్రెస్‌పార్టీ అమలు చేస్తున్న నవరత్నాలు ప్రజలకు మేలు చేసాయన్నారు.కర్నూలు జిల్లాలో తమ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తోందన్నారు.మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంతియాజ్ కలిసి పనిచేస్తానన్నారు.ఆయనను గెలిపిస్తామన్నారు.

# టిడిపిలోనే ఉంటా - టిడిపి మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్

**విజయవాడ,ఫిబ్రవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసారు.విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి కేశినేని శివనాధ్(చిన్ని) జలీల్‌ఖాన్‌ను వెంట పెట్టుకుని లోకేష్ వద్దకు తీసుకుని వెళ్ళారు.లోకేష్ ఎదుట ఆయన తన మనోభావాలను వెల్లడించారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుస్తుందని లోకేష్ జలీల్‌ఖాన్‌కు తెలిపారు.ఆయనకు ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని విధాలుగా ఖలీల్‌కు ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారు.కేశినేని చిన్నితో పాటు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అభ్యర్దులందరికి గెలుపుకు కృషి చేయాలని కోరారు.జలీల్‌ఖాన్ పార్టీకి చేసిన కృషిని మరచిపోలేమని, ఆయన సేవలకు మంచి గుర్తింపు ఇస్తోందన్నారు. అనంతరం మీడియాతో జలీల్‌ఖాన్ మాటా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింల మద్దతు కూడగడతానని పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు.తన రాజకీయ భవిష్యత్తుకు లోకేష్ హమీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ- జనసేన కూటమి అభ్యర్థిగా ఎవ్వరిని నిలబెట్టినా సంపూర్ణ మద్దతును ఇస్తానన్నారు. రాష్ట్రమంతటా తిరిగి కూటమి విజయానికి కృషి చేస్తానన్నారు.

# జై భీమ్ భారత్ పార్టీ పులివెందుల అభ్యర్థిగా వివేకా హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి



జై బీమ్‌భారత్ పార్టీలో చేరిన దస్తగిరి

**విజయవాడ. ఫిబ్రవరి29 ,ప్రభాతవార్త ప్రతినిధి:** వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని పులివెందుల జై భీమ్ భారత్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. దస్తగిరి గురువారం హైకోర్టు న్యాయవాది జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జడ శ్రావణ్‌కుమార్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు.ఆయనను పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమ పార్టీగా ప్రకటిస్తున్నామని జడ శ్రావణ్ తెలిపారు.సీఎం జగన్ బాబాయి హత్యకేసులో దస్తగిరి నిందితుడుగా ఉన్నారు.అయితే ఆయన అప్రూవర్‌గా మారారు.తనను అన్ని విధాలుగా నష్టపెట్టిన సీఎం జగన్‌పై వచ్చే ఎన్నికల్లో పులివెందుల నుంచి పోటీ చేస్తానని దస్తగిరి ప్రకటించారు.

ఆయితే ఏ రాజకీయ పార్టీ నుంచి రంగంలో దిగుతారనే ఉహాగానాల నడుమ సంచలన కేసుల న్యాయవాది జడ శ్రవణ్ వ్యవస్థాపకునిగా ఉన్న జై భీమ్ భారత్ పార్టీలో చేరారు.

# దేశం గర్వపడేలా శివయ్య పండగను జరపాలి:కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

## ప్లాస్టిక్ రహిత బ్రహ్మోత్సవాలుగా గుర్తింపురావాలి



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త** పంచభూతలింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. దక్షిణ భారత దేశంలోని ఆంధ్రరాష్ట్రంలో ఉన్న వాయులింగేశ్వరుని బ్రహ్మోత్సవాల పండగను భారత దేశం గర్వపడేలా నిర్వహించి శభాష్ అని పించుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.లక్ష్మీ శ అన్నారు.గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చి 3 నుంచి ప్రారంభం అయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షనుజిల్లా అధికారులతో నిర్వహించారు.ఇప్పటి వరకు ఏప ఏర్పాట్లు చేపట్టారో దేవస్థానం అధికారులు, ఇతర శాఖల అధికారులు వివరించారు. సమావేశానికి ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ఆలయ ఇఓ వియస్ నాగేశ్వరరావు పర్యవేక్షించారు.సమావేశానికి జిల్లా ఎస్పి ఎస్.పి.మల్లిక ఖర్గ్ హాజరయ్యారు. ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అందుకు తాము సహకరిస్తామని వివరించారు. గత రేండేళ్ళుగా స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ఆయన సూచన మేరకు ఏ ఏడాదికా ఏడాది రెట్టింపు ఉత్సాహంతో నిర్వహిస్తున్నామన్నారు.

**సామాన్యభక్తులకు ప్రాధాన్యత కల్పించాలి:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిర్వహించే శివయ్య బ్రహ్మోత్సవాలలో దూర ప్రాంతాల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తులకు సకల సదుపాయాలతో పాటు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.శివరాత్రిలో శివరాత్రి పర్వదినంతో పాటు రథోత్సవం,కళ్యాణోత్సవం,గిరిప్రదక్షిణలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని తెలిసిందన్నారు.ఈ రోజుల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా స్థానికంగా ఉంటే ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలన్నారు. అందరు కలిసి పని చేస్తేనే ఏ ఉత్సవాలైనా విజయవంతం అవుతాయని వివరించారు.ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు తమకు కొత్త అని ఇక్కడ బాల్యవివాహాలు బారీ ఎత్తున జరుగుతాయనే అంశం ఉందన్నారు.

# అనంత్ అంబానీ పెళ్లివేడుకలో పాప్‌స్టార్స్ సందడి!

దిగ్గజ పారిశ్రామికవేత్త ముఖేస్‌అంబానీ వారసుడు, అనంత్ అంబానీ పెళ్లి సందడిలో దేశ, విదేశాల నుంచి టాప్ సెలబ్రిటీలు హాజరవుతున్నారు. జామ్ నగర్‌లో జామ్ జామ్ అంటూ అనంత్ అంబానీ -రాధిక మర్చంట్ వివాహం వైభవంగా సాగుతోంది.. ప్రీ వెడ్డింగ్ కోసం పాప్‌స్టార్ రిహన్నటీం జామ్‌నగర్‌కు చేరుకుంది.. ఆస్కార్ విజేత, పాపులర్ మ్యూజిక్ డైరెక్టర్ ఆడమ్ బ్లాక్ స్టోన్, అమెరికన్ సింగర్ జెబ్రౌన్, ఈ ఈవెంట్‌కోసం వచ్చినవారిలోఉన్నారు. కాగా ఈఏడాది



అతిపెద్ద వివాహ వేడుకల్లో ఒకటిగా అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహం పతాకశీర్షికల్లో నిలుస్తోంది. ప్రీవెడ్డింగ్ వేడుకల్లో పాల్గొంటున్న అతిథులు, పెర్ఫామర్ల పేరుకూడ హెడ్‌లైన్స్ లోనిలుస్తు నాయి.. ప్రీవెడ్డింగ్‌కు కేవలం ఒక రోజుమాత్రమే ఉండటంతో బాలీవుడ్ సెలబ్రిటీలు, గ్లోబల్ స్టార్స్ సహా పలువురు అతిథులు ఇప్పటికే గుజరాత్‌లోని జామ్‌నగర్‌కు రావటం జరుగుతోంది. జామ్‌నగర్ విమానాశ్రయం సహా వెడ్డింగ్ వేదిక నుంచి ఫొటోలు,, వీడియోలు వైరల్‌అవుతున్నాయి. ఇదిలా ఉండగా అంబానీ వివాహ వేడుకలో ఆలియా-రణబీర్ ప్రదర్శన కూడ ఉంటుందని ఒకింత టాక్ విన్పిస్తోంది.

# 'సాగు' వంటి మంచి కాన్సెప్ట్ సినిమాలను పోత్సహించాలి: నిహారిక

వంశీ తుమ్మల, హారిక బల్ల ప్రధాన పాత్రలుగా సాగు అనే ఓ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఇపుడు అందరినీ ఆకట్టుకుంటోంది.. వినయ్ రత్నం తెరకెక్కించారు.. ఈచిత్రాన్ని డాక్టర్ యశస్వి వంగా నిర్మించారు.. సాగు సినిమా కాన్సెప్ట్ నచ్చి మెగా డాటర్ కొణిదెల నిహారిక ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ప్రేమ, వివక్షతో నిండిన సమాజాన్ని ఎదురిస్తుంది.. ఓడిస్తుంది...సాగు హరిబాబు , సుబ్బలక్ష్మిల కథ.. వాళ్లకునన అడ్డులు తొలగించుకుని, వాళ్ల ఆశలు, ఆశయాల కోసం పోరాడి వాళ్లకునన బీడు భూమికి నీళ్ల తెచ్చుకుంటారు.. ప్రేమ ఎలాంటి క్లిష్టమైన సవాలునైనా



ఎదుర్కొంటుంది అన్నదానికి నిదర్శనంగా సాగు ఉంటుందన్నారు. నిహారిక మాట్లాడుతూ, సాగు అనే మూవీ నాకు ఎంతో ప్రత్యేకమైందన్నారు.. ఇలాంటి సినిమాను అందరి ముందు తీసుకు రావటం ఆనందంగాఉందన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు వినయ్ రత్నం, నటుడు వంశీ,హారిక బల్ల తదితరులు మాట్లాడారు.

# ముచ్చటగా మూడో సినిమా



శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రేక్షకులకు మంచి చిత్రాలు అందించి తన అభిరుచి చాటుకున్నారు ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్. సమంత నటించిన యశోదతో పాన్‌ఇండియా సక్సెస్ అందుకున్నారు.. క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ బయోపిక్‌కు సమర్పకులుగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.. ఇపుడు ఫీల్‌గుడ్ చిత్రాల దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటితో కొత్త సినిమా ప్రారంభించటానికి సిద్ధమయ్యారు.. వీరి కలియికలో తొలిసారి జెంటిల్ మన్ హిట్ అందుకుంది.. ఆ తర్వాత సుధీర్‌బాబు,ఆదితీరావు హైదరీ జంటగా సమ్మోహనం వచ్చింది.. ఇపుడు మూడో చిత్రంలో ప్రియదర్శి హీరోగా నటించనున్నారు.. బలగం మూవీతో ఆయ భారీ విజయం అందుకున్న సంగతి తెలిసిందే.. త్వరలో ఈచిత్రం మొదలు కానుంది.. మరిన్ని వివరాలు తెలియజేయనున్నారు.



# ఫ్యాన్స్‌కు అందాల విందు

అందాల భామ మలైకా అరోరా తన అందం, ఫ్యాషన్‌తో ఫ్యాన్స్‌ను ఇట్టే ఆకట్టుకుంటోందనే సంగతి తెలిసిందే. ఇటీవల ఆమె ఫొటో షూట్ చేసింది.. అద్భుతమైన ఎరుపు రంగు గౌనులో కన్పించింది.. ముత్యాలు, స్టైలిష్ స్లీవ్ పొడిగింపులతో నేలను తాకుతూ పొడువైన వస్త్రధారణ ఆమ్మడు మనోహరంగా కన్పించింది.. డైమండ్ రంగులు, చెవిపోగులతో, లైనర్ గ్లామర్‌ను జోడిం చింది.. అంతేకాదు లూజ్‌గా వదిలిన ఆమె హెయిర్ స్టైల్ ఆకట్టుకుంది.. ఈ ఫొటోలను ఫ్యాన్స్ వైరల్ చేస్తూ సంబరపడిపోతున్నారు.

# సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రేక్షకులకు కనుల పండుగ: తెలంగాణ మంత్రి 'జూపల్లి'

సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రేక్షకులకు కనులపండువ కానుందని, తెలంగాణ టూరిజమ్ ఇందులో భాగం కావటం ఆనందంగా ఉందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ సీజన్ 10లో భాగంగా మార్చి 1 నుంచి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్‌లు



జరగనున్నా యి.. ఈ నేపథ్యంలో తెలుగు వారి యర్స్ టీం మీడియాతో మాట్లా్డింది.. మంత్రి మాట్లాడుతూ, క్రీడాభి మానులు, ప్రేక్షకులను ఈ లీగ్ ద్వారా అలరిస్తునన 8 జట్ల సభ్యులకు, నిర్వాహకులకు అభినందనలు అని తెలిపారు.. కార్యక్రమంలో తెలుగు వారియర్స్ టీమ్ సభ్యుడు హీరో సుధీర్‌బాబు, హీరో అశ్విన్‌బాబు, హీరో సుశాంత్, ఆది, తమన్ తదితరులు మాట్లాడారు.

# బిడ్డకు స్వాగతం పలికేందుకు సిద్ధం..

బాలీవుడ్ స్టార్ జోడీ రణబీర్ సింగ్, దీపికా పడుకొనేలు అభిమానులకు శుభ'వార్త' తెలిపారు.. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తియ్యటి వార్త వచ్చేసింది.. ఈ ఏడాది సెప్టెంబర్ లో రణబీర్-దీపిక తమ మొదటి బిడ్డను ప్రపంచంలోకి స్వాగ తించ నున్నట్టు దీపిక ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించింది.. పుట్టబోయే బిడ్డకు అవసరమయ్యే అన్నింటినీ ఇన్‌స్టాలో ఓ డిజైన్ రూపం లో పోస్ట్‌చేశారు. దీంతో ఈ జోడీకి సోషల్ మీడియాలో శుభాకాంక్షల వెల్లువ స్టార్టయ్యింది.. సెలబ్రిటీలు, అభిమా నులు, సినీ ప్రేక్షకులు, స్నేహతులు అందరూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాగా దీపిక టాలీవుడ్‌లో చేసిన 'కల్కి 2898' మూవీతో లాంచ్ అవుతున్న సంగతి తెలిసిందే.. ఇప్పటికే ఆమె షూటింగ్‌లో పాల్గొనటం కూడ జరిగింది.. కల్కి మూవీ మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతేకాకుండా దీపిక బాలీవుడ్‌లో సింగం ఎగైన్ మూవీలో నటిస్తోంది.



# 'ఆపరేషన్ వాలెంటైన్' ప్రేక్షకులు గర్వపడేలా ఉంటుంది

## నిర్మాతలు సిద్ధుముద్దా, నందకుమార్ అబ్బినేని

**మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఎయిర్‌ఫోర్స్ యాక్షనర్ 'ఆపరేషన్ వాలెంటైన్'.. శక్తి ప్రతాప్‌సింగ్ హడా దర్శకత్వం వహించారు.. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషన్ ప్రొడక్షన్స్, సిద్దు ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు.. గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ , నందుకుమార్ అబ్బినేని సహనిరానమతలు.. టీజర్, ట్రైలర్, ప్రమోషన్ కంటెంట్ ప్రేక్షకులను అద్భుతంగా ఆకట్టుకోవటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి... ఈచిత్రం మార్చి 1న తెలుగు హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నిర్మాతలు సిద్ధు ముద్దా, నందకుమార్ అబ్బినేని మీడియాతో మాట్లాడారు..**

**'ఆపరేషన్ వాలెంటైన్' ప్రాజెక్టు ఎలా స్టార్ట్ అయ్యింది?**

దర్శకుడు శక్తిప్రతాప్‌సింగ్ చేసిన షార్ట్‌ఫిల్మ్ మాకు,, వరుణ్‌కు చాలా నచ్చింది.. ఫుల్‌లెంగ్త్ ఫీచర్‌ఫిల్మ్‌లా చేయాలనే ప్రయత్నాల్లో దర్శకుడు ఉన్నాపుడు మేం, వరుణ్ కలిసి కథ విన్నాం. కథ విన్న వెంటనే మాకు చాలా నచ్చింది. వెంటనే సినిమా చేయాలని అనుకున్నాం. సోనీ పిక్చర్స్ నిర్మాణ భాగస్వామిగా రావటంతో తెలుగు, హిందీలో చాలా గ్రాండ్‌గా రూపొందించాం.



**కొత్త దర్శకుడికి ఇలాంటి వార్ సబ్జెక్టుతో అవకాశం ఇవ్వటం రిస్క్ అన్పించలేదా?**

దర్శకుడికి చాలా క్లారిటీ ఉంది.. తన విజన్ క్లియర్‌గా ఉంటుంది.. సినిమాకు ఏం కావాలో తనకి తెలుసు.. అలాగే తనకు విఎఫ్ఎక్స్‌పై పట్టుకుంది.. తను అదే నేపథ్యం నుంచి వచ్చారు.. ఫైటర్ తర్వాత ఇలాంటి భారీ ఎయిర్ సీక్వెన్స్‌తో ఇండియా వచ్చిన సినిమా ఇదే.. సినిమాను చాలా అద్భుతంగా తీశాడు... చాలాగ్రాండ్‌గా వచ్చింది.. గ్వాలియర్ ఎయిర్ బేస్‌లోసినిమాను షూట్ చేశాం.. అందుకే విజువల్స్ అంత నేచురల్‌గా వచ్చాయి.. అవుట్‌పుట్ చాలా బాగా వచ్చింది.

**ఎయిర్‌ఫోర్స్ అధికారులు సినిమా చూసి ఎలా స్పందించారు?**

ఎయిర్‌ఫోర్స్ అధికారులు సినిమా చూసిన తర్వాత చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు.. ఏం చెప్పారో అదే తీశారని ప్రశంసించారు. ఈసినిమా షూటింగ్ సమయంలో కూడ వారు చాలా సపోర్ట్‌చేశారు.. రియల్ ఎయిర్ బేస్‌లో షూట్ చేయటం ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ . సైనికుల త్యాగాలను, ధైర్య సాహసాలను స్మరించుకుంటూ వాళ్ల కథను ప్రేక్షకులకు చూపించాలనే గొప్ప ఉద్ధేశనయంతో ఈసినిమా చేశాం.. ఇలాంటి రియల్ హీరోస్ సినిమాలు మరిన్ని చేయాలనే స్ఫూర్తి కల్గింది.. తప్పకుండా ఈసినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది.

**వరుణ్‌తేజ్ ఈసినిమాతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తున్నారు. ప్రమోషన్స్ ఎలా జరుగు తున్నాయి?**

ఇప్పటికే అక్కడ చాలా బాగా ప్రమోషన్స్ జరిగాయి.. వరుణ్‌గారు అక్కడ చాలా ఇంటర్వ్యూస్‌లో పాల్గొన్నారు. అక్కడ నుంచి చాలా మంచి స్పందన వస్తోంది.. ప్రీమియర్స్ కూడ ప్లాన్ చేశాం.

**సోనీ పిక్చర్స్‌తో కలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**

సోనీవారిది కార్పొరేట్ స్టైల్.. వారి పద్ధతులతోపై అవగాహన ఉంది.. తెలుగు ఫ్లేవర్ మిస్‌కాకుండా మ్యూజిక్ ఇచ్చారు.. పాలు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాయి.. ఇప్పటికే పాటలకు చాలా మంచి స్పందన వచ్చింది., అలాగే నేపథ్య సంగీతం కూడ అద్భుతంగా ఉంటుంది.

**ఇందులో మానుషి చిల్లర్ పాత్ర ఎలా ఉంటుంది?**

మానుషి పాత్ర ఇందులో చాలా కీలకంగా ఉంటుంది.. దేశభక్తి ఒక కోణం అయితే, వరుణ్, మానుషి పాత్రలు మధ్య ఉండే రిలేషన్‌షిప్ కూడ కథలో చాలా కీలకంగా ఉంటుంది.

**ఇప్పటికే వరుణ్‌తేజ్‌తో సినిమాలు తీశారు.. బయట హీరోలతో సినిమా చేయటానికి ప్లాన్ చేస్తున్నారా?**

కచ్చితంగా అందరి హీరోలతో సినిమాలు చేయాలని ఉంది.. నితిన్‌థో ఓసినిమా అనుకున్నాం.. ప్రస్తుతం మాదృష్టి ఆపరేషన్ వాలెంటైన్ విడుదల పైనే ఉంది.. ఈసినిమా కోనసం అహర్నిశలు కష్టపడ్డాం..దీని తర్వాత చిన్న బ్రేక్ తీసుకుని ఆగస్టు నుంచి కొత్త ప్రాజెక్టులపై వర్క్‌చేసానతం.. ఇప్పటి వరకు స్పోర్ట్స్, ఏరియల్ యాక్షన్ జోనర్స్‌లో లార్జర్ సినిమాలు చేశాం.. ఇలా హెవీ సీజీ వర్క్స్, స్టేడియంలు లేకుండా ఒక డిఫరెంట్ లవ్‌స్టోరీ చేయాలనే ఆలోచన ఉంది.. (నవ్వుతూ)

# హీరో శ్రీవిష్ణు కొత్త చిత్రం

హీరో శ్రీవిష్ణు పుట్టిన రోజైన గురువారం ప్రతిష్టాత్మక ప్రొడక్షన్ హౌస్ గీతా ఆర్ట్స్ నుంచి అద్భు తమైన బర్త్‌డే ప్రజెంటేసన్ అందుకున్నారు.. కార్తీక్ రాజు దర్శకత్వం వహించే ఆయన తదుపరి చిత్రం కోసం ప్రొడక్షన్ హైస్‌లో శ్రీవిష్ణుతో కొలాబరేషన్ అనౌన్స్ చేసింది.. గీతా ఆర్ట్స్‌తో కలిసి కళ్యా ఫిల్మ్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది... మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో విద్యా కొప్పినీడి, భానుప్రతాప, రియాజ్ చౌదరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్‌వి 18 గ్రాండ్ రివీల్ వీడియో ద్వారా చేశారు. మంచి ప్రేమ కథతోపాటు ఫన్ రోలర్ కోస్టర్ రైడ్‌గా ఉండబోతోంది.. మరిన్ని వివరాలను తెలియజేయనున్నారు.



# 'వళరి' కోసం ఎదురుచూస్తున్నా: హరీశ్‌శంకర్

శ్రీరామ్, రితికా సింగ్ ప్రధాన పాత్రల్లో నటించిన యూనిక్ హారర్ మూవీ వళరి.. ఎం.మృతిక సంతోషిణి దర్శకత్వం వహించిన ఈచిత్రానికి జె.సత్యసాయిబాబు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. తెలుగు ఓటిటి వేదిక ఈటీవి విన్‌లో మార్చి 6వ తేదీ నుంచి ఈచిత్రం స్ట్రీమింగ్‌కు కానుంది.. ఈ నేపథ్యంలో బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీష్‌శంకర్ ముఖ్యఅతిథిగా ట్రైలర్ ను రిలీజ్ చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందని సినిమా కోసం వెయిట్ చేస్తున్నానని అన్నారు.. శ్రీరామ్ మాట్లాడుతూ, దర్శకు రాలికి చాలా క్లారిటీతో ఈసినిమా ను తీశారన్నారు రితికాసింగ్, దర్శకురాలు ఎం.మృతిక సంతోషిణి తదితరులు మాట్లాడారు.






# ప్రేక్షకులకు సరికొత్త థ్రిల్: శివ కందుకూరి

శివ కందుకూరి హీరోగా రూపొందిన చిత్రం భూతద్దం భాస్కర నారాయణ . స్నేహాల్, శశిధర్ కార్తీక్ నిర్మించి ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించారు.. సస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందుతోంది.. మార్చి1 ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరో శివ కందుకూరి మీడియాతో మాట్లాడారు. మును పెన్నడూ చూడనివిధంగా సినిమా ఉంటుందన్నారు.. దివి గురించి పురాణాల్లో ఒక కథ ఉంది.. దాన్ని ఈకథకు చాలా అద్భుతంగా దర్శకుడు మలిచారన్నారు. విఎఫ్ఎక్స్ ఉండే సినిమా ఇది.. ఈ విషయంలో నిర్మాతలకు ధన్యవాదాలు అని అన్నారు. సీజీ వర్క్ అద్భుతంగా వచ్చింది.. ఇందులో నా పేరు భాస్కర్ నారాయణ. ఆ పాత్రకు భూతద్ధం సైజు కళ్లద్దాలు ఉంటాయి. దీంతో అందరూ భూతద్దం భాస్కర నారాయణ అని పిలుస్తారు. ఇలాంటి సమయంలో రాశీ ఈప్రాజెక్టులోకి వచ్చారు.. తనకు తెలుగు రాకపోయినా చాలా స్పష్టంగా మాట్లాడింది.. కొత్త ప్రాజెక్టుల విషయా నికొస్తే ప్రమోద్ అనే కొత్త దర్శకుడితో ఓ సినిమాచేస్తున్నాను. ఓల్డ్‌సిటీ నేపథ్యంలో ఉంటుంది.. వినోదం, భావోద్వేగాలు కూడా ఉంటాయి. మార్చి 4నుంచి షూట్‌కు వెళ్తున్నాం.. ఇది కాకుండా మరోరెండు సినిమాలు కూడా ఉన్నాయి.



# అద్భుతమైన కంటెంట్‌తో 'తంత్ర'

అనన్య నాగళ్ల, ధనుష్ రఘుముద్రి ప్రధాన పాత్రల్లో నటించిన కొత్త చిత్రం తంత్ర.. టీజర్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చిం ది.. శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహిం చారు. ఫస్ట్ కాపీ మూవీ స్, బిదవే ఫిల్మ్స్ , వైజాగ్ పిల్మ్స్ ఫ్యాక్టరీ బ్యార్లపై నరేష్‌బాబు, పి.రవి చైతన్య నిర్మిస్తు న్నారు. మార్చి 15న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ ట్రైలర్‌ను విడుద లచేశారు.. హీరోయిన్ అనన్య నాగళ్ల, హీరో ధనుష్ రఘుముద్రి, దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి, సంగీత దర్శకుడు ఆర్‌ఆర్ ధృవన్ మాట్లాడారు.



# ప్రముఖ స్టార్ కమెడియన్ కన్నుమూత

ప్రముఖ అమెరికన్ స్టార్‌కమెడియన్ రిచర్డ్ ఫిలిప్ లూయిస్ కన్నుమూశారు. నటుడిగా, రచయితగా మంచి సంపాదించుకున్నా రాయన.. ప్రపంచ వ్యాప్తంగా కూడ పెద్దఎత్తున ఫ్యాన్స్‌ను సొంతం చేసుకున్నారు. కాగా ఆయన మృతికి అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.నటుడిగా ఎన్నో సినిమాల్లో నటిస్తూ మెప్పించిన రిచర్డ్ పలు ఫిక్షన్ సినిమాల్లో కూడ రాణించారు.. తన శైలిలో విభిన్న మైన కామెడీతో ప్రేక్షకులను ఆయన అలరించారు. 1970- 80 కాలంలో స్టాండప్ కమెడియన్‌గా ప్రపంచ వ్యాప్తంగా అంతులేని అభిమానుల ఆదరణను సొంతం చేసుకున్నారు. హాలీవుడ్‌లో ఆయన తన నటనకు ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకు న్నారు. లాస్ ఏంజిల్స్‌లోని తన నివాసంలో ఆయన గుండెపోటుతో మృతి చెందినట్టు భార్య ధృవీకరించారు. సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ఆమె వెల్లడిం చారు. రిచర్డ్ ఇండస్ట్రీకిచేసిన సేవలను స్మరించుకుంటూ అభిమానులు,,హాలీవుడ్ సినీ ప్రముఖులు నివాళులు అర్పించారు. గొప్ప కమెడియన్‌ను కోల్పోయాం ..అంటూ పలువురు సోషల్ మీడియాలో పోస్టులు పెడతున్నారు.



1-3pg10exHMNWJQE.qxd:1-3pg10exHMNWJQE.qxd 01/01/01 7:18 AM Page 1



# పేటీఎంలో సాఫ్ట్‌బ్యాంకు వాటా విక్రయం

**ముంబై, ఫిబ్రవరి 29:** నియంత్రణపరమైన చిక్కులు ఎదుర్కొంటున్న ఫిన్‌టెక్ సంస్థ పేటీఎం నుంచి సాఫ్ట్‌బ్యాంకు మరిన్ని వాటాలను విక్రయించింది. గత నెల రోజుల్లో ఓపెన్ మార్కెట్‌ద్వారా దాదాపు 13.7 మిలియన్ల షేర్లను అమ్మేసింది. దీంతో పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్‌లో ఆ కంపెనీ వాటా 5.01 శాతం నుంచి 2.83 శాతానికి తగ్గినట్లు గురువారం నాటి రెగ్యులేటరీ ఫైలింగ్ ద్వారా తెలుస్తోంది. 2022 సెప్టెంబరు నాటికి పేటీఎంలో సాఫ్ట్‌బ్యాంక్‌కు 17.5శాతం వాటా ఉండేది. అప్పటి నుంచి పలు మార్లు ఓపెన్ మార్కెట్ ద్వారా తమ వాటా లను విక్రయిస్తూ వచ్చింది. చివరిసారిగా జనవరి 24న మరో రెండు శాతం వాటాను కుదించుకున్నట్లు వెల్లడించింది. మొత్తానికి పేటీఎం నుంచి పూర్తిగా నిష్క్రమించే యోచనలో ఉన్నట్లు తెలిసింది. సాఫ్ట్‌బ్యాంకు తమ పెట్టుబడులపై స్వల్ప లాభాలతో పేటీఎం నుంచి బయటకు వచ్చే అవకాశం ఓ దశలో ఉండేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. కానీ పేటీఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌పై ఆర్‌బిఐ ఆంక్షల తర్వాత పరిస్థితులు తారుమారయ్యాయని చెప్పాయి. దాదాపు 100-150 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందని వెల్లడించాయి. మరోవైపు వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్‌వే, చైనా అలీబాబాగ్రూప్ వంటి అంతర్జాతీయ పెట్టుబడి సంస్థలు 2023లోనే పేటీఎం నుంచి వైదొలిగాయి. జనవరి 31న పిపిబిఎల్‌పై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆంక్షలు విధించిన విషయం విదితమే. 2024 మార్చి 15 తర్వాత డిపాజిట్లను స్వీకరిం చొద్దు. వినియోగదారుల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు చేయొద్దు. ఈ ఆంక్షల నేపథ్యంలో కంపెనీ షేరు విలువ పతనమవుతూ వస్తోంది. గురువారం బిఎస్‌ఇలో ఓదశలో 3.5శాతానికి పైగా నష్టపోయి రూ.390 వద్ద ట్రేడయింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు క్రితం నష్టాల నుంచి కోలుకుని గురువారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో ఆద్యంతం ఒడుదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, చివరికి లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ 72,220.57 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన సూచి ఇంట్రాడేలో 72,099 -72,730 మధ్య చలించింది. చివరికి 195.42 పాయింట్లు పెరిగి 72,500.30 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 31.65 పాయింట్లు పెరిగి 21,982.80 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్ ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. టాటామోటార్స్, టిసిఎస్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.





డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.91 రూపాయలుగా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 83.37 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు ధర 2042 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ప్రముఖ క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్‌లో కొనుగోళ్ల మద్దతు కొనసాగుతోంది. 2021 నవంబర్ తర్వాత తొలిసారి గురువారం 62వేల డాలర్ల మార్కును అధిగమించింది. కొత్తగా అమెరికాలో బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ ప్రారంభించడంతో బిట్‌కాయిన్ విలువ అంతకంతకూ బలపడుతోంది. బిట్‌కాయిన్ ఓ దశలో 63,933 వద్ద చేతులు మారింది. ఒక్క నెలలోనే ఈ క్రిప్టో 47శాతం మేర బలపడింది. మొత్తం క్రిప్టో మార్కెట్ విలువ 2.3 లక్షల కోట్ల డాలర్లు కాగా, ఒక్క బిట్‌కాయిన్ విలువే 1.21 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. ఇదే ఒరవడి కొనసాగితే బిట్‌కాయిన్ జీవన కాల గరిష్టమైన 69 వేల డాలర్ల మార్కును త్వరలోనే దాటేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఇకపై నెలకు 11 రోజులు వర్క్‌ఫ్రమ్ హోమ్

**ముంబై, ఫిబ్రవరి 29:** వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి పూర్తిగా స్వస్తి పలుకుతూ ఉద్యోగులను కంపెనీలు బలవంతంగా ఆఫీస్‌లకు పిలిపిస్తున్న ప్రస్తుత తరుణంలో దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ కాస్త ఊరట కలిగిస్తోంది. పూర్తిగా వర్క్ ఫ్రమ్ ఆఫీస్‌కాకుండా హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను అనుసరిస్తోంది. తాజాగా ఉద్యోగులకు నెలకు 11 రోజుల పాటు వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. ఇన్ఫోసిస్ ఉద్యోగుల ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్ ఇన్ఫీమీ కొన్ని ఎంపిక చేసిన ఆఫీసుల్లో నెలలో 11 రోజుల పాటు ఇంటి నుంచి పని కోసం దరఖాస్తు చేసుకోవడానికి అనుమతిస్తుంది. 'మనం ఇప్పుడు హైబ్రిడ్ వర్క్ మోడల్‌లో ఉన్నాం. మీరు నెలకు పేర్కొన్న కొన్ని వర్క్ ఫ్రమ్ హోమ్ రోజులను పొంద వచ్చు. మిగిలిన రోజులలో ఆఫీస్ నుంచి పని చేయవచ్చు. అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ కోసం అభ్యర్థనలు మీ మేనేజర్ ఆమోదానికి లోబడి ఉంటాయి' అని ఇన్ఫీమీ ప్లాట్‌ఫామ్‌లోని సందేశం పేర్కొంది. వారానికి ఐదు రోజులు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆఫీస్ అమలు చేస్తున్న ఇతర కంపెనీలకు భిన్నంగా ఇన్ఫోసిస్ గత సంవత్సరం నవంబరు 20 నుంచి జూనియర్, మధ్య స్థాయి ఉద్యోగులను నెలకు 10 రోజులు మాత్రమే వర్క్ ఫ్రమ్ ఆఫీస్ అమలు చేస్తోంది. ఇప్పుడు తాజాగా కల్పించిన వెసులుబాటుతో వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులకు, ముఖ్యంగా మహిళలకు ఊరట కలుగుతుంది.





# ఇంటెల్ ఇండియా మాజీ చీఫ్ కన్నుమూత

**ముంబై, ఫిబ్రవరి 29:** ప్రముఖ టెక్నాలజీ కంపెనీ ఇంటెల్ ఇండియా మాజీ చీఫ్ అవతార్ సైనీ (68) గురువారం ఉదయం కన్నుమూశారు. నవీ ముంబై టైన్‌షిప్‌లో సైక్లింగ్ చేస్తున్న సమయంలో ఓ క్యాబ్ వచ్చి ఢీకొట్టడంతో తీవ్రంగా గాయ పడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యు లు ధ్రువీకరించారు. క్యాబ్ డ్రైవర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు. కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. సైనీ ఇంటెల్ 386, 486 మైక్రోప్రాసెసర్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. పెంటియం ప్రాసెసర్ డిజైన్ బృందానికి నేతృత్వం వహించారు. ఇంటెల్ దక్షిణాసియా విభాగానికి డైరెక్టర్‌గా వ్యవహరిం చారు. ఆయన సతీ మణి మూడేళ్ల క్రితమే చనిపోయా రు. కుమార్తె, కుమారుడు అమెరికాలో నివాసముంటున్నారు. సైని మృతిపై ఇంటెల్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఆయన ఓ విజయవంతమైన ఆవిష్కర్తగా, అత్యుత్తత నాయకుడిగా, విలువైన మెంటార్‌గా గుర్తుండిపోతారని పేర్కొంది.



# ఎయిరిండియాకు డిజిసిఎ జరిమానా

**న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 29:** ప్రముఖ విమానయాన సంస్థ ఎయి రిండియాకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవి యేషన్ (డిజిసిఎ) భారీ జరి మానా విధించింది. వీల్‌చైర్ కొరత కారణంగా విమానం నుంచి టెర్మినల్ బిల్డింగ్ వరకు నడవడంతో 80యేళ్ల వ్యక్తి మరణించిన ఘటనలో ఎయి రిండియాకు రూ.30లక్షల ఫైన్ విధిస్తూ నిర్ణ యం తీసుకుంది. ఫిబ్రవరి 12న భారత సంతతికి చెందిన వృద్ధ ప్రయాణికులు తన భార్యతో కలిసి ఎయిరిండియా విమానంలో న్యూయార్క్ నుంచి ముంబైకి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అంతేకాకుండా ఈ ఘటనకు సంబంధించి సదరు ఉద్యోగులపై ఎయిర్‌లైన్ తీసుకున్న చర్య గురించి స్పష్టతలేకపోవడం, భవిష్యత్తులోఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకున్న దిద్దుబాటు చర్యలగురించి చెప్పడంలో ఎయిరిండియా విఫలం కావడంతో జరిమానా విధించినట్లు ఓ అధికారి తెలిపారు. వైకల్యం ఉన్న వ్యక్తులకు సంబంధించి ఉన్న నిబంధలను పాటించడంలో ఎయిరిండియా వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ వచ్చిన ఫిర్యాదులు, వార్తలను అనుసరించి డిజిసిఎ నిర్ణయం తీసుకుంది.

# జిపిటి హెల్త్‌కేర్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 29:** జిపిటి హెల్త్‌కేర్ కంపెనీ ఐపిఒ స్టాక్ మార్కెట్ ప్రయాణంలోనూ ఐపిఒ షేర్లు బలమైన ప్రారంభాన్ని నమోదు చేశాయి. జిపిటి హెల్త్‌కేర్ షేర్లు బిఎస్‌ఇలో 16శాతం కంటే ఎక్కువ లాభంతో రూ.216.15 రేటు వద్ద జాబితా చేయపడ్డాయి. ఇదే క్రమంలో ఎన్‌ఎస్‌ఇలో 15.59శాతం ప్రీమియంతో రూ.215 వద్ద లిస్టయ్యాయి. వాస్తవానికి కంపెనీ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరును రూ186 రేటు వద్ద కేటాయించబడ్డాయి. ఈ క్రమంలో ఫిబ్రవరి 22-26 వరకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం అందుబాటులో ఉన్నాయి. అయితే లిస్టింగ్ తర్వాత కొద్దిసేపటికే జిపిటి హెల్త్‌కేర్ షేర్లు పడిపోయాయి. బిఎస్‌ఇలో కంపెనీ షేర్లు 5శాతం క్షీణించి రూ.205కి చేరుకోగా ఎన్ఎస్ఇలో దాదాపు 4శాతం క్షీణతతో రూ.207.20వద్ద ట్రేడవుతున్నాయి. పెట్టుబడిదారుల కోసం కంపెనీ ఒక్కో లాట్ పరిమాణాన్ని 80షేర్లుగా నిర్ణయించింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.525.14 కోట్లను విజయవంతంగా సమీకరించింది. జిపిటి హెల్త్‌కేర్ ఐపిఒ మొత్తం 8.52 సార్లు సభ్యత్వం పొందింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 2.44 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 11.02 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ విభాగం 17.30 రెట్లు వాటాను పొందింది. జిపిటి హెల్త్‌కేర్ 1989లో ప్రారంభించింది. కంపెనీ తూర్పు భారతదేశంలో ఐఎల్ఎస్ హాస్పిటల్స్ బ్రాండ్ పేరుతో మల్టీ స్పెషాలిటీ ఫుల్ సర్వీస్ హాస్పిటల్ చైన్ నిర్వహిస్తోంది.






## వాణిజ్యం

# స్పామ్ కాల్స్ నియంత్రణకు ట్రాయ్ కీలక నిర్ణయం..

**ముంబై, ఫిబ్రవరి 29:** రోజూ పదుల సంఖ్యలో వస్తున్న స్పామ్ కాల్స్ చూసి విసుగురాక మానదు. వీటిని అరికట్టేందుకు టెలికం నియంత్రణ సంస్థ కూడా రంగంలోకి దిగింది. ఫోన్ చేసే వ్యక్తి ఎవరో తెలుసుకునేందుకు వీలుగా ఓ కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మొబైల్స్ ద్వారా వచ్చే ఇబ్బందికరమైన, మోసపూరిత స్పామ్ కాల్స్ పరిష్కారానికి టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. కాల్ వచ్చేటప్పుడు కాలర్ల పేర్లను ప్రదర్శిం చాలని గతంలోనే ప్రతిపాదించింది. కాగా ఇప్పుడు దాన్ని అమలు చేసేందుకు అడుగులు వేస్తోంది. ఇందుకు వీలుగా కాలర్ వివరాలను అందించేందుకు కస్టమర్ అప్లికేషన్ ఫారమ్ (సిఎఎఫ్)ను ప్రామాణికంగా తీసుకోనుంది. కాలింగ్ నేమ్ ప్రెజెంటేషన్ (సిఎన్‌ఎపి) అనే సప్లిమెంటరీ సర్వీస్‌ను భారతీయ టెలికమ్యూ నికేషన్ నెట్‌వర్క్ లో ప్రవేశపెట్టాలని టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) సిఫార్సు చేసింది. ఎవరైనా కాల్ చేసినప్పుడు ఫోన్ స్క్రీన్‌లపై కాలర్ పేరు ప్లాష్ అయ్యేలా చేసేందుకు ఈ సర్వీస్ ఉపయోగపడుతుంది. కస్టమర్ అప్లికేషన్ ఫారమ్‌లో సబ్‌స్క్రైబర్ అందించిన పేరు, గుర్తింపు సమాచారాన్ని ఈ ప్రయోజనం కోసం ఉపయోగించాలని నియంత్రణ సంస్థ భావిస్తోంది. ట్రూకాలర్, భారత్ కాలర్ ఐడి, యాంటీ స్పామ్ వంటి థర్డ్-పార్టీ యాప్‌లు కూడా ఈ తరహా కాలింగ్ పార్టీ పేరు గుర్తింపు సేవలను అందిస్తున్నాయి. ఇవి క్రౌడ్-సోర్స్ డేటా ఆధా రంగా ఉంటాయి కాబట్టి అంత నమ్మదగినవి కాదు. ఇప్పటికే సిఎన్‌ఎపి సేవపై వాటాదారులు, ప్రజలు, ఇండస్ట్రీ ప్లేయర్స్ వ్యాఖ్యలను కోరుతూ ట్రాయ్ ఒక సంప్రదింపు పత్రాన్ని విడుదల చేసింది. వివిధ వర్గాల నుంచి వచ్చిన ఇన్‌పుట్‌ల ఆధా రంగా దాని స్వంత విశ్లేషణతో భారత టెలి కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో కాలింగ్ నేమ్ ప్రెజెంటేషన్ సర్వీస్ పరిచయంపై తన సిఫార్సులను ఖరారు చేసింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రముఖ సంస్థలు కాలింగ్ నేమ్ ప్రెజెం టేషన్ అమలును తప్పనిసరి చేయకూడదని, ఐచ్ఛికంగా ఉంచాలని గతంలో వాదించారు.





# స్వదేశంలో టీమ్ ఇండియా భారీ విజయాలు



## టెస్టు క్రికెట్ చరిత్రలో రికార్డు సృష్టించిన రాజ్‌కోట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** భారత్ జట్టు మూడు ఫార్మాట్‌లలో కొంత కాలంగా భారీ విజయాలతో దూసుకుపోతోంది. ఎలాంటి జట్టునైనా చీల్చిచెండాడుతోంది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీజ్‌ను భరత్ మరో మ్యాచ్ మిగిలుండగానే గెలుచుకుంది. ఈ క్రమంలో టీమ్ ఇండియా స్వదేశంలో చివరి 16 టెస్టు సిరీస్‌లను కైవసం చేసుకుని జైత్రయాత్ర కొనసాగిస్తుంది. అయితే బజ్‌బాల్ వ్యూహాన్ని నమ్ముకొని భారత్ పర్యటనకు వచ్చిన ఇంగ్లాండ్‌పై టీమిండియా పూర్తి ఆధిపత్యం చలాయిస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత సిరీస్‌లో రాజ్‌కోట్ టెస్టులో టీమ్ ఇండియా 434 పరుగుల భారీ తేడాతో నెగ్గి సంచలనం సృష్టించింది. పరుగుల పరంగా టెస్టుల్లో అతిపెద్ద టెస్టులో అతిపెద్ద విజయాన్ని నమోదు చేసి భారత్ రికార్డు కొట్టింది. అయితే గతంలోనూ సొంత గడ్డపై టీమ్ ఇండియా ఇంగ్లాండ్‌ను చిత్తు చిత్తుగా ఓడించిన సందర్భాలు ఉన్నాయి. అందులో కొన్ని భారీ విజయాలను పరిశీలిస్తే..

**గుజరాత్ (2024):** రాజ్‌కోట్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టులో భారత్ 434 పరుగుల తేడాతో గెలిచి రికార్డు సృష్టించింది. టెస్టు క్రికెట్ చరిత్రలోనే పరుగుల పరంగా భారత్ జట్టు ఇదే అత్యంత పెద్ద విజయం కావడం విశేషం. అద్భుతమైన ఆటతీరుతో రోహిత్‌శర్మ సేన ఈ గ్రాండ్ విక్టరీని తమ ఖాతాలో వేసుకుంది.

**మొహాలి (2001):** తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 238 పరుగులకే ఆల్ అవుట్ అయింది. టీమ్ ఇండియా ఆల్ రౌండర్ హర్భజన్‌సింగ్ ఐదు వికెట్ల ప్రదర్శనతో మెరిశాడు. ఆ తర్వాత దీప్‌దాస్‌గుప్తా (100), సచిన్ తెందూల్కర్ (88), రాహుల్ ద్రవిడ్ (86) రాణించడం వల్ల టీమ్ ఇండియా 231 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో అనిల్‌కుంబ్లే బౌలింగ్‌తో మాయాజాలం చేశాడు. ఏకంగా 6 వికెట్లు నేలకూల్చి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఫలితంగా రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 235 పరుగులకే ఆల్‌అవుట్ అయి భారత్‌కు కేవలం 5 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ అతి స్వల్ప లక్ష్యాన్ని ఛేదించిన భారత్ ఘన విజయాన్ని నమోదు చేసింది.

**చెన్నై (2008):** అప్పటి ఇంగ్లాండ్ కెప్టెన్ అతి విశ్వాసంతో రెండో ఇన్నింగ్స్‌ను 311-9 వద్ద డిక్లేర్డ్ చేశాడు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో 75 పరుగుల ఆధిక్యం సాధించిన ఇంగ్లాండ్ 387 రన్స్ టార్గెట్‌ను భారత్ ముందుంచింది. ఈ క్రమంలో టీమ్ ఇండియా ధాటిగా ఆడింది. దిగ్గజ ప్లేయర్ సచిన్ తెందూల్కర్ (103 నాటౌట్) శతకానికి తోడు, వీరేంద్ర సెహ్వాగ్ (83), యువరాజ్ సింగ్ (85 నాటౌట్), గౌతమ్ గంభీర్ (66) సమిష్టిగా రాణించి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు.

**అహ్మదాబాద్ (2012):** ఛైతేశ్వర్ పూజారా (206) డబుల్ సెంచరీకి తోడు వీరేంద్ర సెహ్వాగ్ (117), యువరాజ్‌సింగ్ (74) భారీ ఇన్నింగ్స్‌తో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 521-8 వద్ద డిక్లేర్డ్ చేసింది భారతన స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా అద్భుత బౌలింగ్‌తో తొలి ఇన్నింగ్‌సలో 5 వికెట్లు దక్కించుకున్నాడు. ఫలితంగా ఇంగ్లాండ్ 191 పరుగులకే ఆల్ అవుట్ అయింది. దీంతో భారత్ ప్రత్యర్థిని ఫాలోఆన్‌లోకి నెట్టింది. రెండో ఇన్నిగ్స్‌లో ఇంగ్లాండ్ 406 పరుగులు చేసి, భారత్‌కు 77 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. ఈ స్వల్ప టార్గెట్‌ను టీమ్ ఇండియా 1 వికెట్ కోల్పోయి ఛేదించింది.

**చెన్నై (2016):** తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 477 పరుగులు చేసి ఫుల్ కాన్ఫిడెన్స్‌గా ఉంది. అయితే కరుణ్‌నాయర్ (303) ట్రిపుల్ సెంచరీకి తోడు కెఎల్ రాహుల్ (199), పార్థివ్ పటేల్ (71), రవిచంద్రన్ అశ్విన్ (67), రవీంద్ర జడేజా (51) రాణించడం వల్ల భారత్ టెస్టు చరిత్రలో అత్యధిక స్కోర్ (759/7) నమోదు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో తేలిపోయిన ఇంగ్లాండ్ కేవలం 207 పరుగులకే ఆల్ అవుట్ అయింది. దీంతో భారత్ ఇన్నింగ్స్, 75 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది.

# రాహుల్ ఔట్, బుమ్రా ఇన్

## ధర్మశాల టెస్టుకు జట్టును ప్రకటించిన బిసిసిఐ

**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** ఇంగ్లం డ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మిగిలి ఉన్న ఐదో టెస్టుకు బిసిసిఐ భారత్ జట్టును ప్రకటించింది. మార్చి 7 నుండి ధర్మశాల వేదికగా మొదలు కాబోయే ఈ టెస్టులో ఇంగ్లండ్, ఇండియా మధ్య జరుగనుంది. ఈ టెస్టులో ఆడతాడనుకున్న మిడిలార్డర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ తొడ కండరాల గాయంతో ఇబ్బంది పడుతుండ టంతో బిసిసిఐ అతడిని కూడా పరిగణలోకి తీసుకోలేదు. నాలుగో టెస్టులో విశ్రాంతి తీసుకున్న స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా తిరిగి జట్టులోకి చేరనున్నాడు. ఈ 2 మార్పులతో పాటు, నాలుగో టెస్టువరకూ జట్టుతోనే ఉన్న వాషింగ్టన్ సుందర్‌ను బిసిసిఐ రిలీజ్ చేసిం ది. అతడు రంజీ ట్రోఫీలో భాగంగా మార్చి 2 నుండి ముంబైతో జరుగబోయేసెమీస్ మ్యాచ్ కొరకు తమిళనాడుకు ఆడనున్నాడు. ఈ మూడు మార్పులు తప్ప భారత్ జట్టులో మార్పులేమీ చోటు చేసుకోలేదు. ఇదిఇలా ఉండగా హైదరాబాదన టెస్టులోఆడి ఆ తర్వా త గాయంతో వెనుదిరిగిన కెఎల్ రాహుల్ త్వరలోనే లండన్ వెళ్ల నున్నట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఒక ప్రకటనలో వెల్ల డించింది. కాగా ఐదో టెస్టుకు భారత్ జట్టు ను ప్రకటించగా,అందులో రోహిత్‌శర్మ (కెప్టెన్),జస్ప్రిత్‌బుమ్రా (వైస్‌కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), కెఎస్ భరత్ (వికెట్ కీపర్), దేవదత్ పడి క్కల్, ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేష్ కుమార్, ఆకాశ్‌దీప్ ఉన్నారు.

16th DEATH ANNIVERSARY

"He Whose Mind is Not Shaken By Adversity, Who Does Not Hanker After Pleasures, Who is free from Attachment, fear and Anger, He is The Saga of Steady Wisdom". Bhagvad Gita



D.O.B : 03 - 07 - 1921

D.O.D : 01 - 03 - 2008

SHRI RAM SHARANJI SANGHI

Founder Chairman
Sanghi Group of Industries

IN LOVING MEMORY

His Guiding Spirit has Been and will always be the Source of Inspiration for all of us.

ANJANA ANAND SANGHI
SUDHIR - USHA SANGHI
RAVI - ANITA SANGHI
GIREESH - ALKA SANGHI
SHOBHA - RAMESH JAIN
JAISHREE - SHASHI MITTAL
ALL GRAND CHILDREN & GREAT GRAND CHILDREN
AND ENTIRE FAMILY

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14